ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

అమరావతి
గుంటూరు

శుక్రవారం 5 జనవరి 2018 | 20 | 1, 2★

మంగళగిరి వద్ద పైపులైన్ నిర్మాణ పనులు



● ప్రాజెక్టు మొత్తం విలువ
రూ. 460 కోట్లు

● ప్యాకేజీ 1 : రూ.340 కోట్లు
● అగ్రిమెంటు కుదుర్చుకుంది : రూ.277 కోట్లు

నాలుగేళ్లయినా

నత్తలా..!

10,11

'నగరంలో సమగ్ర తాగునీటి పథకం పనులు నత్తలా సాగుతున్నాయి. ప్రారంభించి నాలుగేళ్లు కావస్తున్నా తీవ్ర జాప్యంతో నగరవాసులకు చుక్కలు చూపిస్తున్నాయి. పూర్తి చేసేందుకు మళ్లీ మళ్లీ గడువు కోరుతున్న నిర్మాణ సంస్థల తీరు ఆందోళన కలిగిస్తోంది. ఎప్పుడు ఈ ప్రాజెక్టు పూర్తవుతుందా.. అని నగరవాసులు ఆశగా ఎదురు చూస్తున్నారు. మరోవైపు పనులు తూతూమంత్రంగా సాగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పథకం ఆలస్యమవుతున్న నేపథ్యంలో ఆంధ్రజ్యోతి గ్రౌండ్ రిపోర్ట్..'

మరో సారీ..

మెగా ఇంజనీరింగ్ వర్క్స్ 2013 జూన్‌లో పనులు దక్కించుకుని 2015 నాటికి పూర్తి చేస్తామని అగ్రిమెంట్ అందజేసింది. ప్యాకేజీ వన్ కింద అగ్రిమెంట్ కుదుర్చుకున్న ఎన్‌సీసీ.. 2014 ఫిబ్రవరిలో పనులు మొదలు పెట్టి 2016 ఫిబ్రవరి నాటికి పనులు పూర్తి చేస్తామని తెలిపింది. పనులు మాత్రం పూర్తి కాలేదు. ఇప్పటికే రెండు సార్లు గడువు కోరిన ఈ సంస్థలు మళ్లీ ఈ ఏడాది మార్చి 31 వరకు గడువు పొడిగించాలని కోరుతున్నాయి.

● సా..గుతున్న తాగునీటి పథకం పనులు
● ఇప్పటికీ రెండు పర్యాయాలు వ్యవధి పొడిగింపు
● ఈ ఏడాది మార్చి వరకు గడువు ఇవ్వాలంటూ విజ్ఞప్తి
● ప్యాకేజీ 1, 2, పనులు పూర్తికి మరో కొన్ని నెలలు..
● ఈ వేసవికైనా అందుబాటులోకి వచ్చేనా?

పూర్తి చేయాల్సిన పైప్‌లైన్ పొడవు	పూర్తి చేసింది..
320 కి.మీ	220 కి.మీ


15

నా సినిమాలో... సందేశం ఉంటుంది

● చిన్నప్పటి నుంచి అదే ధ్యాస
● పోసాని వద్ద పనిచేశా
● తాతయ్య కమ్యూనిస్టు నేత
● ఆంధ్రజ్యోతితో కొరటాల శివ

దేశీయ ఆవులే మేలు


7

● సుభాష్ పాలేకర్



కోడి పైనా బెట్టింగే..

● కట్టడికి పోలీసుల ముందస్తు చర్యలు
● జిల్లాలో సంక్రాంతి సందడికి సిద్ధం
● డెల్టా ప్రాంతంపై పోలీసుల డేగ కన్ను
● పాత నిందితులపై బైండోవర్...
● పట్టుపడితే కఠిన చర్యలు : రూరల్ ఎస్పీ

3 లో..

పరిశుభ్రతకు.. స్వచ్ఛతకు

రూ. కోటి బహుమతి

● నగరంలో స్వచ్ఛ వార్డుల పోటీలు
● ద్వితీయ అరకోటి.. తృతీయ పాతిక లక్షలు
● స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ వీసీ సీఎల్ వెంకట్రావు

16



ప్రజాసంక్షేమమే... ప్రభుత్వ ధ్యేయం

● జన్మభూమి గ్రామసభల్లో మంత్రులు లోకేష్, సునీత

జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం తెనాలి, వేమూరు నియోజకవర్గాల పరిధిలో మంత్రులు నారా లోకేష్, పరిటాల సునీతలు పాల్గొన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వారు తెలిపారు.

8, 20







అగ్రికల్చర్ ఐటీ



వారు ఐటీ నిపుణులు.. లక్షల్లో జీతా లు.. అయినా సంతృప్తి లేదు. ఎక్కడో సుదూ రంగా.. చిన్నప్పటి నుంచి చదువుకున్న ప్రాంతానికి, బంధువులకు దూరంగా ఉంటూ చేస్తున్న ఉద్యోగంలో సంతృప్తి లేదంటున్నారు. నిరం తర ఒత్తిడితో ఉద్యోగంతో అనారోగ్యాల బారిన పడుతు న్నామని ఆవేదన చెందుతు న్నారు. ఈ క్రమంలో ఐటీ అమరావతికి వస్తే అటు ఉద్యో గం.. ఇటు వ్యవసాయం చేసు కుంటూ ఆరోగ్యంగా.. అందరి తో కలిసి ఉంటామని పలు వురు ఐటీ నిపుణులు అభిప్రా యం వ్యక్తం చేస్తున్నారు.

- **సాగుపై సాంకేతిక నిపుణుల చూపు**
- **వసతులు కల్పిస్తే బ్యాక్ టూ అమరావతి**
- **ఎన్నారైలు రాజధానిలో ఐటీ సంస్థలు ఏర్పాటు చేయాలి**
- **ప్రకృతి సేద్యం శిక్షణ తరగతుల్లో యువ నిపుణుల అభిప్రాయం**

గుంటూరు, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ఏఎన్ యూ ఎదుట బైబుల్ మిషన్ గౌండ్‌లో జరుగుతున్న పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం శిక్షణ తరగ తులకు వివిధ ప్రాంతాల నుంచి 500 మంది ఐటీ నిపు ణులు తరలివచ్చారు. వారిలో కొందరు ఆంధ్రజ్యోతితో మనోభావాలు పంచుకున్నారు. జీరో బేస్‌డు ఆగ్రికల్చర్ వల్ల మంచి ఫలితాల ఉండ టంతో పాటు కాలుష్య నివారణ ఉంటుందం టున్నారు. నవ్యాంధ్ర ప్రభుత్వ విధానాలు, రాయితీలతో పలు ఐటీ కంపెనీలు తమ శాఖలను రాజధాని ప్రాంతంలో ఏర్పాటుకు సిద్ధమ య్యాయి. దీంతో ఈ ప్రాంతం నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాలతో పాటు విదే శాల్లో స్థిర పడిన వారు తిరిగి తమ సొంత ప్రాం తమైన అమరావతికి తిరిగి రావటానికి సంసి ద్ధమంటున్నారు.




వ్యవసాయం అయినా చేసుకోవచ్చు



ఆరేళ్లుగా చెన్నైలో ఉంటున్నాం. ఐటీలో ఆర్థికంగా స్థిరపడ్డాం కాని సంతృప్తి లేదు. అందుకు సొంత ఊరు గుంటూరుకు రావాలనుకుంటున్నాం. ఇప్పటికే విజయ వాడ, గుంటూరు నగరాలు రాజధాని కళ సంతరించుకున్నాయి. ఈ ప్రశాంత వాతావరణంలో వర్క్ ఎట్ హోం చేసు కుంటూ హాయిగా వ్యవసాయమైనా చేసుకుందామ నుకుంటున్నా.

- పావని


వాతావరణం అనుకూలం



ఇక్కడి వాతావరణం వ్యవసాయానికి, ఐటీకి అనువుగా ఉంటుంది. ముఖ్యంగా గుంటూరు, విజయవాడ మధ్య ప్రాం తంలో సాగుకు నేలలు అనువుగా ఉన్నా యి. అందరి దృష్టి ఈ ప్రాంతం పైనే ఉంది. హైదరాబాద్‌లో ఉంటున్న చాలా మంది ఐటీ ప్రొఫిషనల్స్ ఇక్కడి ఇంజనీరింగ్ కాలేజ్‌ల నుంచి వచ్చిన వారే. కొన్ని మౌలిక వసతులు కల్పిస్తే అందరూ గుంటూరుకు తరలివస్తారు.

- శ్రీనాథ్

గుంటూరు, విజయవాడ వారు వస్తే చాలు...



వివిధ దేశాల్లోని ఐటీ రంగ నిపుణుల్లో గుంటూరు, విజయవాడ వాసులు ఎక్కువ మంది ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ రంగాన్ని అప్పటి సీఎం చంద్రబాబు అభివృద్ధి చేశారు. ఆయన అనేక దేశాల ఐటీ నిపుణులతో చర్చలు జరిపి ఐటీ సం స్థల స్థాపనకు సంబంధించి ఒప్పందాలు చేయించారు. ఇతర ప్రాంతాల్లో ఈ రంగంలో ఉన్నవారు ఇక్కడికి రావాలి.

- సురేష్, నెల్లూరు.

ఎలక్ట్రానిక్ హబ్‌గా రాజధాని



గతంలో ఐటీలో ప్రోగ్రామింగ్‌లో ఉపాధి దొరికేది. కాని ప్రస్తుతం ఆ రంగం కొంత మందగమనంలో ఉంది. ఈ పరిస్థితుల్లో సీఎం ముందు చూపుతో ఎలక్ట్రానిక్స్, బ్రాడ్‌బాండింగ్ వంటి డిఫరెంట్ కంపెనీలను అమ రావతికి తీసుకువస్తున్నారు. పద కొండేళ్లుగా అమెరికాలో ఉం టున్నా. తొందరలోనే మారుతాం.

- ఈశ్వర్ గోగినేని

తీపిజ్ఞాపకంలా మిగిలే ఒక ఫొటో.. అభివృద్ధి చెం దిన టెక్నాలజీ కారణంగా నిగూఢ మైన సమాచారాన్ని శత్రువులకు చేరవేస్తుం దంటే నమ్మ గలరా? ఒక చిత్రం వెనుక 32 విషయాలు దాగి ఉంటా యంటే విశ్వసించగలరా...? కానీ సైబర్ నేర గాళ్లకు ఒక ఫొటో చూపితే... దాని చరిత్రను చెప్పేస్తారు.

చాలా మంది ఎక్కడ పడితే అక్కడ సెల్ఫీలు తీసు కుని క్షణాల్లో ఫేస్‌బుక్‌లో అప్ లోడ్ చేసేస్తున్నారు. ఈ విధంగా... చేసే ప్రతి పని, ఉన్న ప్రతి చోటు స్టేటస్‌తో సహా సామాజిక మా .ధ్యమాల్లో పోస్టు చేస్తూ మనకు తెలియ కుండానే శత్రువుల చేతుల్లోకి మొత్తం సమాచారాన్ని చేరవేస్తున్నారు. ఇదే విషయమై సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

సెల్ఫీ..మాయ!



- **చిత్రం వెనుక చిత్రమైన విషయాలు**
- **సోషల్ నెట్‌వర్కులపై కన్నేస్తున్న హ్యాకర్లు**
- **అ వివరాలతో సెల్, కంప్యూటర్ హ్యాక్ చేయడం సులభం**
- **ఫొటోలు ఎడాపెడా అప్‌లోడ్ చేస్తే చిక్కులు తప్పవంటున్న నిపుణులు**

గుంటూరు, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): కొన్ని విషయాల్లో గోప్యత పా టించాల్సిన అవసరం ఉందని సైబర్ నిపుణులు సూచిస్తున్నారు. గతంలో కెమెరాలు ఉన్నవారు మాత్రమే ఫొటోలకు ఆసక్తి చూపేవారు. కాలం మారింది. టెక్నాలజీ కొంత పుంతలు తొక్కుతోంది. ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ ఒక నిత్యావసరంగా మారిపోయింది. విద్యార్థి నుంచి వృద్ధుడి వరకు .. ఉద్యోగి నుంచి దినసరి కూలీ వరకు.. ప్రతి ఒక్క రూ ఇంటర్నెట్‌తో కనెక్ట్ అవుతున్న కాలం కావ డంతో సైబర్ నేరాలు అదే స్థాయిలో పెరిగి పోతున్నాయి.

సెల్ఫీలతో ప్రాణం మీదకు...

సెల్ఫీలపై ప్రజలకు పెరిగిన ఆసక్తిని మొబైల్ సంస్థలు క్యాష్ చేసుకుంటున్నాయి. హై రిజు ల్యూషన్‌తో కూడిన ఫ్రంట్ కెమెరాలను అంది స్తున్నాం౨౨. దీంతో యువతలో ప్రధానం గా సెల్ఫీ లంటే క్రేజ్ పెరిగింది. ఈ క్రమం లో సెల్ఫీమాయలో పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్న ఉదంతాలు లేక పోలేదు. ఇప్పటివరకు అవసరం ఉన్నా లేకున్నా ఎడాపెడా ఫేస్‌బుక్‌లో ఫొటోలు అప్ లోడ్ చేసేవారు.. దాని వెనుక ఎన్ని విషయాలు దాగి ఉన్నాయో తెలిస్తే ఆశ్చర్యపోతారు. ఒక ఫొటో వెనుక 32 వివరాలు ఉంటాయని నిపు ణులు స్పష్టం చేస్తున్నారు. ఒక ఫొటోను ఫేస్ బుక్‌లో అప్‌లోడ్ చేస్తే... సాధారణంగా ఎవరైనా అందులో ఉన్న వ్యక్తులను చూస్తారు. కానీ సైబర్ నేరగాళ్లు.. దాని వెనుక చరిత్రను తిరగేస్తారని చెబుతున్నారు నిపుణులు. ఒక ఫొటో తీసుకుంటే ... ఫొటో తీసిన తేదీ, సమయం, కెమెరా షట్టర్ స్పీడు, ఫొటో తీసుకు న్నాం. కెమెరా మోడల్ నెం బర్, లెన్స్ తయారైన తేదీ, లెన్స్ ఏ సంస్థకు చెందినవి, సెల్ ఫోన్ అయి తే దాని ఆండ్రాయిడ్ వివరాలతో పాటు అన్ని వివ



రాలు తెలుస్తాయి. అలాగే ఏ లొకేషన్‌లో ఫొటో నంబర్, ఇమే జ్ డైమన్షన్స్ ఫొటో ఎంత మెగా పిక్సల్‌లో తీసుకున్నాం... ఇమేజ్ నార్మలా..? హై రిజుల్యూషనా..? వంటి వివరాలు ఇట్టే తెలిసిపోతాయి. అంతేకాదు ఫైల్ సైజు, డెప్త్, ఎక్స్‌పోజర్, వైట్ బ్యాలెన్స్, క్వాలిటీ, రిజుల్యూషన్, సాఫ్ట్‌వేర్, ఒరిజనల్ ఫొటో... డిజిటలైజ్ అయితే వివరాలు, ఫోకస్, జూమ్ రేషి యో, లాటిట్యూడ్, ఇమేజ్ షార్పనింగ్ కలర్‌మోడ్, ఫోకస్ మోడ్, నాయిస్ రిడక్షన్ వంటి వివరాలతో పాటు సైబర్ నేరగాళ్లు మరిన్ని వివరాలు తెలుసు కోగలుగుతారు. ఆయా వివరాలను బట్టి సంబంధి త వ్యక్తి సెల్ లేదా కంప్యూటర్‌ను హ్యాక్ చేయా లా...? వద్దా..? అన్నదానిపై ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. అలాగే మొబైల్ లో ఉండే వివరాలు సేకరించి ఏటీఎం, బ్యాంక్ ఖా తాలను హ్యాక్‌చేయడం, ఖాళీ చేయడం సులభమని హెచ్చరిస్తున్నారు. అందుకే ఇకపై ఫొటోలు అప్ లోడ్ చేసేముందు ఒక్క క్షణం ఆలోచించండి.

కోడిపైనా.. బెట్టింగ్

- కోడి పందేలపై బెట్టింగ్‌రాయుళ్ల కన్ను
- జిల్లాలో సంక్రాంతి సందడికి సిద్ధం
- పందేల కట్టడికి పోలీసుల ముందస్తు చర్యలు
- పాత నిందితులపై బైండోవర్.. స్థావరాలపై దాడులు



గుంటూరు, జనవరి 4: జిల్లాలో కోడిపందేల వ్యవహారం వేడి పుట్టిస్తోంది. ప్రతి ఏటా సంక్రాంతి సందర్భంగా జిల్లాలో జరిగే కోడి పందేల్లో కోట్లు పందేలు కాసే బెట్టింగ్ రాయుళ్ళు ఈ సారి కూడా ఈ పందేలపై కన్నేశారు. కోడి పందేలపై నిషేధం ఉన్నప్పటికీ గడిచిన రెండేళ్ళుగా రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు హెచ్చరికలను బేఖాతరు చేసి పందేలు సాగుతూనే ఉన్నాయి. దీనికి ప్రజా ప్రతినిధులే ముందు నిలుస్తుండడంతో పోలీసులు చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో ఈసారి జిల్లాలో జోరుగా కోడి పందేలు నిర్వహించేందుకు పందెపు రాయుళ్ళు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. పెద్ద ఎత్తున కోడి పుంజులను దిగుమతి చేసుకున్నారు. పందేలకు అనువైన ప్రదేశాలను కూడా ఎంచుకున్నారు. ఊహించని విధంగా కోడి పందేలపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో పోలీసులు కఠిన చర్యలకు రంగం సిద్ధం చేశారు. రూరల్ జిల్లా పరిధిలోని డెల్టా ప్రాంతంలో ప్రతి ఏటా సంక్రాంతికి కోడి పందేలు జోరుగా సాగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఇవి సరదాగా సంక్రాంతి సందడిని తలపిస్తుంటే అత్యధిక ప్రాంతాల్లో సందడి ముసుగులోకోట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయి. గతంలో రామకృష్ణ రూరల్ ఎస్పీగా ఉన్న సమయంలో కఠినంగా వ్యవహరించడంతో పందెపు రాయుళ్ళు గోదావరి జిల్లాలకు క్యూ కట్టారు. ఆ తరువాత జిల్లాలో కోడి పందేలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోకపోవడంతో తిరిగి పందెపు ముసుగులో జూదం సాగింది. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి ఉంటుందని పందెపు రాయుళ్ళు ఊహించారు. ముఖ్యంగా క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లపై పోలీసులు దాడులు చేస్తూ కఠిన చర్యలు తీసుకుంటుండడంతో వారు కోడి పందేలపై దృష్టి సారించారు. అయితే తాజాగా హైకోర్టు ఆదేశాలతో పందెపు రాయుళ్ళు ఆలోచనలో పడ్డారు. అదే సమయంలో పోలీసులు కూడా కఠిన వైఖరికి సిద్ధం కావడంతో జిల్లాలో కోడి పందేల వ్యవహారం వేడి పుట్టిస్తోంది. ఎలాగైనా పందేలు నిర్వహించాలని భావిస్తున్న కొందరు ప్రజా ప్రతినిధులు తాజా పరిస్థితుల నేపథ్యంలో ఎటువంటి వైఖరి అవలంబించాలనే దానిపై ఆలోచనలో పడ్డారు. ప్రస్తుతం జిల్లాలో కోడి పందేల వ్యవహారం ఉత్కంఠ కలిగిస్తోంది. పోలీసులు కఠినంగా వ్యవహరిస్తే ఇతర ప్రాంతాలకు వెళ్ళడమా లేదా జిల్లాలోనే రహస్యంగాపందేలు నిర్వహించడమా అనే దానిపై పందెపు రాయుళ్ళు వేచి చూస్తున్నారు. అర్బన్ జిల్లా పరిధిలోను గతంలో జోరుగా కోడి పందేలు సాగాయి. గత ఏడాది స్పెషల్ బ్రాంచ్ పోలీసులు పెద్ద ఎత్తున ఆయా స్థావరాలపై దాడులు చేశారు. నిర్వాహకులను బైండోవర్ చేయడంతో పాటు పలువురిపై కేసులు కూడా నమోదు చేశారు. కోడి పుంజులను అదుపులోకి తీసుకున్నారు. కాగా ఈ ఏడాది అర్బన్‌లోను పెద్ద ఎత్తున పందేల నిర్వహణకు నిర్వాహకులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే పోలీసులు ఇప్పటికే వాటిని అరికట్టేందుకు దృష్టి సారించారు. లాలాపేట పోలీస్‌స్టేషన్ పరిధి లో కోడిపందేలు కలిగిన నిర్వాహకుడిని ముందు జాగ్రత్త చర్యగా బైండోవర్ చేశారు.

డెల్టా ప్రాంతంపై డేగ కన్ను

రూరల్ జిల్లా పరిధిలో ఎట్టి పరిస్థితుల్లో కోడి పందేలను జరగనిచ్చేది లేదని ఈ విషయంలో చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని రూరల్ ఎస్పీ అప్పలనాయుడు ఇప్పటికే స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ క్రమంలో కొద్ది రోజులుగా ఆయా స్థావరాలపై పోలీసులు ప్రత్యేక దాడులు ప్రారంభించారు. ఇప్పటి వరకు 15 కేసులు నమోదయ్యాయి. ఇందుకు సంబంధించి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి రంగంలోకి దించారు. గతంలో కోడి పందేలు నిర్వహించిన వారు, పందేల్లో పాల్గొన్న వారిని ఇప్పటికే గుర్తించారు. వారితో పాటు ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు కూడా దీనిపై అవగాహన కల్పించేందుకు చర్యలు ప్రారంభించారు. మరో వైపు ప్రతి ఏటా కోడి పందేలను అలవాటుగా నిర్వహించే వారిని గుర్తించి నోటీసులు కూడా జారీ చేస్తున్నారు. కోడి పందేలను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. పందేలు జరిగే ప్రాంతాలపై పోలీసులు దృష్టి సారించి దాడులు నిర్వహిస్తున్నారు.

పట్టుపడితే కఠిన చర్యలు

రూరల్ ఎస్పీ అప్పలనాయుడు

రూరల జిల్లా పరిధిలో కోడి పందేలను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు. పోలీసు హెచ్చరికలను బేఖాతరు చేసి ఎవరైనా పందేలను నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అన్ని సెక్షన్లతో నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేస్తాం. కోడి పందేలను అలవాటుగా చేసుకుని నిర్వహించే వారిపై షీట్లు కూడా తెరుస్తాం. పండుగ అనేది సరదాగా ఉండాలే కానీ ఆ ముసుగులో జూదం నిర్వహించడం తగదు. ఎక్కడైనా కోడి పందేలు నిర్వహిస్తున్నా, అందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నా పోలీసులకు కానీ, డయల్ 100కు కానీ సమాచారం ఇవ్వాలి.





ముందస్తు అరెస్టు

అర్బన్ ఎస్పీ విజయరావు

కోడి పందేలు నిర్వహించే అవకాశం ఉంటే ముందస్తుగా అరెస్టు చేస్తాం. పండుగ రోజు పోలీస్‌స్టేషన్‌లో ఉండి ఇబ్బంది పడే పరిస్థితి తెచ్చుకోవద్దు. సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా కట్టడికి చర్యలు తీసుకుంటాం. పోలీసు, రెవెన్యూ అధికారులతో కలిపి కమిటీ వేయాల్సిందిగా అన్ని స్టేషన్లకు ఆదేశాలు జారీ చేశాం. అర్బన్ జిల్లా పరిధిలో ఎట్టి పరిస్థితుల్లో కోడి పందేలను జరగనివ్వకుండా కఠిన చర్యలు తీసుకుంటాం. గతంలో కత్తులు కట్టి పందేలు నిర్వహించిన వారి నుంచి కత్తులు సీజ్ చేయాలని ఆదేశించాం.

అల్లూరులో దారుణ హత్య



అచుత రాంబాబు(ఫైల్‌ఫొటో)

అల్లూరు (పిట్టలవానిపాలెం), జనవరి 4: రొయ్యల చెరువులు లీజుకు తీసుకుని సాగు చేస్తున్న ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. నగరం మండలం భట్టువారిపాలెం గ్రామానికి చెందిన అచుత రాంబాబు గత 4,5 ఏళ్ళ నుండి పిట్టలవానిపాలెం మండలం అల్లూరులో చెరువులను లీజుకు తీసుకొని రొయ్యల సాగు చేస్తూ ఉన్నాడు. గుర్తు తెలియని దుండగులు గురువారం తెల్లవారు జామున సుమారు 2 గంటల సమయంలో అతడిపై దాడిచేసి తల పగలగొట్టారు. చనిపోయాడని భావించి వెళ్లిపోయారు. కొన ఊపిరితో కొట్టుకుంటున్న రాంబాబును చుట్టు పక్కలవారు గమనించి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చందోలు వద్ద చనిపోయాడు. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం... రాంబాబు లీజుకు తీసుకొని సాగు చేస్తున్న రొయ్యల చెరువులకు డిసెంబరుతో అగ్రిమెంట్ గడువు ముగిసింది. చెరువులను లీజుకిచ్చిన వారు నాలుగైదు రోజుల నుంచి రొయ్యల చెరువులను ఖాళీ చేయాలని రాంబాబుతో పలు మార్లు గొడవపడినట్లు సమాచారం. హంతకుల కోసం డ్వాగ్ స్క్వాడ్‌తో గాలిస్తున్నట్లు చందోలు ఎస్సై డి.చెన్నకేశవులు తెలిపారు. రాంబాబుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

పెదకాకాని రెవెన్యూ కార్యాలయంలో
యువకుడి హల్‌చల్

- పెట్రోలు, అగ్గిపెట్టెతో గదిలోకి వెళ్లి తాళం వేసుకున్న వైనం
- అధికారుల ముందు పలు డిమాండ్లు
- చాకచక్యంగా బంధించిన పోలీసులు

పెదకాకాని, జనవరి 4: మాదిగలకు పూచీకత్తులేని రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పెదకాకానికి చెందిన వరికుంట రోశయ్య గురువారం పెదకాకాని రెవెన్యూ కార్యాలయంలో తనను తాను నిర్బంధించుకున్నాడు. పెట్రోలు, కిరోసిన్, అగ్గిపెట్టె, తాడుతో సహా కార్యాలయంలోకి వెళ్లి, గది లోపలినుంచి తాళాలు వేసుకున్నాడు. తన డిమాండ్లు పరిష్కరించకుంటే అఘాయిత్యానికి పాల్పడతానని బెదిరించాడు. పెదకాకాని మండలంలో జన్మభూమిని రద్దు చేయాలనీ, మాదిగల పాత శ్మశానం స్థలంలో దుకాణాలు నిర్మించాలనీ, ప్రస్తుత శ్మశానానికి ప్రహరీ నిర్మించాలనీ కోరాడు. తన డిమాండ్ల పత్రాలను అధికారులకు చూపించాడు. సుమారు 3 గంటల పాటు లోపల తనకు తాను నిర్బంధించుకుని తన డిమాండ్లను పరిష్కరించకుంటే అఘాయిత్యానికి పాల్పడతానంటూ బెదిరించాడు. సమాచారం తెలుసుకున్న గుంటూరు ఆర్డీవో బండ్ల శ్రీనివాసరావు, పెదకాకాని సీఐ చంద్రమౌళేశ్వరరావు సిబ్బందితో తరలివచ్చి అతని తోటి మాట్లాడుతున్నారు. ఈ లోగా రెవెన్యూ కార్యాలయం వెనుక గ్రిల్స్ తొలగించి ఓ కానిస్టేబుల్ లోపలికి ప్రవేశించి అతడిని గట్టిగా పట్టుకున్నాడు. అతడిని పెదకాని పోలీసులు స్టేషన్‌కు తరలించారు. రోశయ్య తనను తాను నిర్బంధించుకున్న సమయంలో అధికారులంతా అగతవరప్పాడులో జరుగుతున్న జన్మభూమి సభలో ఉన్నారు. రెవెన్యూ కార్యాలయంలో వాచ్‌మన్ మినహా ఎవరూ లేకపోవడం గమనార్హం.

గొట్టిపాడులో
కుదరని రాజీ

- కొనసాగుతున్న చర్చలు, పోలీసు పహారా
- నేతలు గ్రామంలోకి వెళ్లకుండా చర్యలు

ప్రత్తిపాడు, జనవరి 4: గొట్టిపాడులో ఇరువర్గాల మధ్య నెలకొన్న వివాదం ఇంకా కొనసాగుతూనే వుంది. అటు పోలీసులు, ఇటు ఎమ్మెల్యే రావెల కిషోర్ బాబులతో పాటు పలువురు పెద్దలు చేస్తున్న రాజీ ప్రయత్నాలు ఇంత వరకు ఒక కొలిక్కి రాలేదు. దీంతో గ్రామంలో 144 సెక్షన్ కొనసాగిస్తున్నారు. అంతే కాకుండా పోలీసు బందోబస్తును మరింత పెంచారు. గ్రామంలోకి కొత్త వ్యక్తులు ఎవరూ వెళ్లకుండా గుంటూరు జాతీయ రహదారిపై ప్రత్తిపాడు వచ్చే దారిలో చెక్ పోస్టు పెట్టి అన్ని వాహనాలనూ తనిఖీ చేస్తున్నారు. అనుమానం వచ్చిన వారిని అదుపులోనికి తీసుకుంటున్నారు. బయటి నుంచి వచ్చే నేతల వల్ల కొత్త సమస్యలు వస్తాయని పోలీసులు భావిస్తున్నారు. దీంతో గ్రామంలోకి ఎవరినీ అనుమతించడం లేదు. అయితే కొందరు దళిత నేతలను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడంపై దళిత నేతలు తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

మంగళగిరి

కృష్ణ మాదిగ అరెస్టు అప్రజాస్వామికం : ఎమ్మార్పీఎస్

మంగళగిరి, జనవరి 4: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందా కృష్ణమాదిగ అరెస్టు అప్రజాస్వామికమని, మానవ హక్కుల ఉల్లంఘన అని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లవరపు నాగయ్య మాదిగలు ధ్వజమెత్తారు. అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు కొనసాగిస్తామని వారు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 7న అన్ని జిల్లా, నియోజకవర్గ కేంద్రాలలో అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలని, కృష్ణ మాదిగను విడుదలయ్యే వరకూ దీక్షలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.

రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి

• టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త మన్నవ సుబ్బారావు

మంగళగిరి రూరల్, జనవరి 4: గ్రామాలు రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్దేశమని టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త, గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు అన్నారు. మండలంలోని యర్రబాలెంలో గురువారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జన్మభూమిలో ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. సీఎం చంద్రబాబు బాబు కష్టాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. రాజధాని గ్రామాలలో ఒకటైన యర్రబాలెంలో పింఛన్ల సక్రమంగా అందడం లేదని, ఫీజు రీఎంబర్సుమెంటు రావడం లేదని సీపీఎం నాయకుడు ఎం.రవి సభలో అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలు అభివృద్ధికి నోచుకోవడం లేదని, అర్జీలు ఇచ్చినా ఫలితం శూన్యమన్నారు. గ్రామస్థుడు బుజ్జి కొన్ని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో లబ్ధిదారులకు రేషన్ కార్డులు, చంద్రన్న బీమా బాండ్లు అందజేశారు. సీమంతాలు నిర్వహించి గర్భిణులను ఆశీర్వదించారు. జడ్పీటీసీ ఆకుల జయసత్య, చావలి ఉల్లయ్య, మొసలి పకీరయ్య, మండల స్పెషలాఫీసర్ భాగ్యలక్ష్మి, సీఆర్డీయే డీసీ లలిత, తహసీల్దార్ విజయబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. రామచంద్రాపురంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో గ్రామస్థుల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్హులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యనమల సామ్రాజ్యం, ఉప సర్పంచ్ కుర్రె సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, గ్రామస్థులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల కోసం అర్జీలు

తాడేపల్లి టౌన్, జనవరి 4: పట్టణంలో గురువారం జరిగిన 2,3,5 వార్డుల జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో అనేక మంది ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్ల కోసం దరఖాస్తులు అందించారు. ఆయా వార్డు కౌన్సిలర్లు బుర్రముక్కు వేణుగోపాలస్వామిరెడ్డి, దాసరి ప్రమీలా రాణి, కొయ్యగూర మహాలక్ష్మిల అధ్యక్షతన ఈ సభలు జరిగాయి. స్థానిక గేట్ సెంటర్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, చంద్రన్న బీమా బాండ్లు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు దానబోయిన సుందరరావు యాదవ్, నేతలు వల్లభనేని వెంకట్రావు, కౌన్సిలర్ ఇట్టా భాస్కర్, డిల్లీ రామారావు, అద్దంకి మురళి, సూరగాని కిరణ్, ఎండీ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



యర్రబాలెంలో సమస్యలు వింటున్న మన్నవ, జడ్పీ హైస్కూల్‌లో ఆటల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం



సంక్షిప్తం

సైబర్ ఒలంపియాడ్‌లో నారాయణ విజయభేరి



ఒలంపియాడ్ పరీక్షలో విజయం సాధించిన నారాయణ విద్యార్థులు

మంగళగిరి, జనవరి 4: పట్టణంలోని షరాఫ్ బజార్‌లో ఉన్న నారాయణ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు యూనిఫైడ్ సైబర్ ఒలంపియాడ్ పరీక్షలో విజయం సాధించారని ప్రిన్సిపాల్ టి.లక్ష్మీకాంత్ తెలిపారు. గతేడాది సెప్టెంబర్‌లో జరిగిన యూనిఫైడ్ సైబర్ ఒలంపియాడ్ పరీక్షల్లో 18 మంది విద్యార్థులు గోల్డ్‌మెడల్స్ సాధించారని, పది మంది విద్యార్థులు సెకండ్ లెవల్‌కు ఎంపికయ్యారని చెప్పారు. విజేతలను కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, డీన్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మల్లేశ్వరరావు తదితరులు అభినందించారు.

బూత్ కమిటీలు త్వరగా పూర్తి చేయాలి



బీజేపీ శక్తికేంద్రాల సమావేశంలో పాల్గొన్న నేతలు

మంగళగిరి, జనవరి 4: బూత్ స్థాయి సమావేశాలు నిర్వహించి బూత్ కమిటీలను త్వరగా పూర్తిచేయాలని మంగళగిరిలో గురువారం జరిగిన భారతీయ జనతా పార్టీ శక్తి కేంద్రాల సమావేశంలో నేతలు తీర్మానించారు. బూత్ కమిటీలు పూర్తి చేసిన అనంతరం నియోజకవర్గ బూత్ స్థాయి సమ్మేళనం జరపాలని నేతలు దిశానిర్దేశం చేశారు. బూత్ కమిటీల స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నేతలు ఉద్బోధించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంఘటన కార్యదర్శి రవీంద్రరాజు, గుంటూరు జిల్లా అధ్యక్షుడు నల్లబోతు వెంకటరావు, మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ మునగపాటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు, ఎఫ్‌సీఐ బోర్డు సెంట్రల్ మెంబర్ జగ్గారపు రాము, నేషనల్ టెక్స్‌టైల్ బోర్డు సభ్యుడు జగ్గారపు శ్రీనివాసరావు, జిల్లా పార్టీ కార్యదర్శి జోగిందర్ ప్రసాద్, ఉపాధ్యక్షుడు అందె శివ శంకరరావు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు పంచుమర్తి ప్రసాద్, జిల్లా కార్యదర్శి రవిశంకర్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



రేషన్ కార్డులు అందజేస్తున్న జడ్పీటీసీ శైలజారాణి

రెండు లేన్ల రహదారి నిర్మించరూ..!

• జన్మభూమి-మా ఊరు సభలో మెల్లెంపూడి గ్రామస్థుల వినతి

తాడేపల్లి, జనవరి 4: కేఎల్ యూనివర్శిటీ నుంచి రేవేంద్రపాడు వరకు రహదారిని రెండు లేన్ల రోడ్డుగా నిర్మించాలని మండలంలోని మెల్లెంపూడి గ్రామస్థులు కోరారు. గ్రామంలో గురువారం నిర్వహించిన జన్మభూమిలో స్థానికులు పలు సమస్యలను అధికారులకు విన్నవించారు. ఎస్సీ కాలనీలో రహదారుల నిర్మాణం, ఎస్సీల శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని విన్నవిస్తూ అర్జీలు అందజేశారు. రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు తదితరాలపై పలువురు అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాలూ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సభలో జడ్పీటీసీ దండమూడి శైలజారాణి మాట్లాడుతూ స్వచ్ఛతే సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు కొమ్మారెడ్డి కిరణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరాలన్నారు. అనంతరం పలువురికి రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. సర్పంచ్ పుష్పరాణి, ఎంపీటీసీ కత్తిక రాజ్యలక్ష్మి, ఏడీపీ మస్తానమ్మ, ఎంపీటీసీ శేఖర్‌బాబు, టీడీపీ నేతలు పఠాన్‌ఖాసిం ఖాన్ కళ్లం రాజశేఖరరెడ్డి, దొప్పలపూడి జ్యోతిబసు, షేక్ నాగులు, ఖాసింబాబు, పఠాన్ జానీఖాన్, కొల్లి శేషు తదితరులు పాల్గొన్నారు.

గోమాత మృతికి సంతాపంగా అన్నసంతర్పణ

మంగళగిరి రూరల్, జనవరి 4: మండలంలోని బేతపూడిలో ఇటీవల ఓ గోవు మృతికి సంతాపంగా స్థానికులు గురువారం సంయుక్తంగా అన్నదానం నిర్వహించారు. బేతపూడి శివాలయానికి కోసూరి గోవిందరావు, సోదరులు పదేళ్ల క్రితం గోవును దానంగా ఇచ్చారు. ఆ గోవుకు జన్మించిన ఆడ దూడ గత నెల 27న చనిపోయింది. దీంతో గ్రామ ప్రజలు కులమతాలకు అతీతంగా అన్నదానం నిర్వహించారు. గ్రామస్థులే కాక పరిసర గ్రామ ప్రజలు కూడా 2 వేల మంది ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

సినిమా గైడ్

గోపాలకృష్ణ	జుమాంజి
వెంకటేశ్వర	ఒక్క క్షణం
విజయ	2కంట్రీస్
అన్నపూర్ణ	ఎంసీఏ
ఊర్వశి	హలో..

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య

ఫోన్ నెంబర్ : 9985411231



• చంద్రన్న సంక్రాంతి కానుక..

మండలంలోని కాజలో చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ జేఆర్ పుష్పరాజ్, సివిల్ సప్లయ్స్ డైరెక్టర్ రవిబాబు, డీఎస్‌వో చిట్టిబాబు, ఏఎస్‌వో విలియమ్స్, సీఎస్ డీటీ కల్యాణి తదితరులు - మంగళగిరి రూరల్

• యజ్ఞ ఏర్పాట్ల పరిశీలన..



మండలంలోని చినకాకాని ఎన్ఆర్ఐ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న అశ్వమేధ గాయత్రి మహాయజ్ఞం ఏర్పాట్లపై బ్రిజ్‌మోహన్‌గౌడ్‌ను కలిసి వివరాలు అడిగి తెలుసుకుంటున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గంజి చిరంజీవి, మన్నెం రమేష్, మంగళగిరి తహసీల్దార్ వసంతరావు, మునిసిపల్ కమిషనరు నాగేశ్వరరావు.- మంగళగిరి రూరల్

● చాంపియన్‌కు అభినందనలు..



జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ క్రీడలకు సంబంధించి పవర్‌లిఫ్టింగ్‌లో స్ట్రాంగ్ గరల్ ఆఫ్ ఇండియా టైటిల్‌ను సాధించిన మంగళగిరి లిఫ్టర్ షేక్ సాదియా అల్‌మాస్‌ను గురువారం మంగళగిరిలో అభినందించి సత్కరిస్తున్న మంత్రి ప్రత్తిపాటి, మిర్చియార్డు చైర్మన్ మన్నవ తదితరులు - మంగళగిరి

● ప్రారంభోత్సవం..



మంగళగిరి గౌతమబుద్ధరోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన అమరావతి షాపింగ్‌మాల్‌ను గురువారం ప్రారంభిస్తున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, మిర్చి యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు తదితరులు - మంగళగిరి

● స్టడీ మెటీరియల్ పంపిణీ



మండలంలోని చినకాకాని జిల్లా పరిషత్ హైస్కూల్లో చంద్రన్న విద్యాజ్యోతి పుస్తకాలను విద్యార్థులకు అందజేస్తున్న జడ్పీటీసీ ఆకుల జయసత్య తదితరులు. - మంగళగిరి రూరల్

● స్వచ్ఛ భారత్..



పారిశుధ్య పరిరక్షణ, మరుగుదొడ్ల ఆవశ్యకతను తెలియజేస్తూ గురువారం వీటీజేఎం డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం విద్యార్థినీ విద్యార్థులు మునిసిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించి మిద్దెసెంటరులో మానవహారాన్ని ఏర్పాటు చేసిన దృశ్యం - మంగళగిరి

యజ్ఞశాలలో ఏర్పాట్లు పరిశీలించిన ఆర్డీవో

మంగళగిరి రూరల్, జనవరి 4: మండలంలోని చిన కాకాని ఎన్‌ఆర్‌ఐ కళాశాల ప్రాంగణంలో నేటి నుంచి 8వ తేదీ వరకు జరగనున్న అశ్వ మేధ గాయత్రి మహాయజ్ఞం ప్రాంతాన్ని గుం టూరు ఆర్డీవో శ్రీనివాసరావు గురువారం సందర్శించారు. యజ్ఞశాలలో జరుగుతున్న కుండముల నిర్మాణం, నిర్వాహకులు తీసుకుంటున్న చర్యలు, ఏ ప్రాంతంలో ఎక్కడెక్కడ, ఏమేమి ఏర్పాట్లు చేశారనే విషయాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ప్రాంగణమంతా కలియ తిరిగి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్, గోవాడ రవి, గాయత్రి పరివార్ సిబ్బంది పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీనివాసరావు

శుద్ధి కథ అడ్డం తిరిగింది

● 'ఆంధ్రజ్యోతి'కి చిక్కిన తాంత్రిక పూజల ఘటన తాజా విజువల్స్ ● 26 అర్ధరాత్రి గుడిలోకి గుమ్మడికాయ, ఇతర పూజా సామగ్రి ● బలిహరణ పూజల్లో పార్థసారథి దిట్ట అంటున్న అర్చక వర్గాలు

విజయవాడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : దుర్గ గుడిలో 26వతేదీ రాత్రి జరిగిన తంతుపై అధికారులు కట్టుకథలు అల్లారు. దాని నుంచి తప్పించుకోలేక అల్లాడుతున్నారు. ఆ రోజు వచ్చిన అర్చకుడు పార్థసారథి దసరా అలంకారాల సమయంలో మహిషాసుర మర్ధిని అవతారం రోజే ప్రత్యేకంగా వస్తుంటాడని, ఆ రోజు ప్రత్యేక బలిహరణలు వంటివి ఆయన ద్వారానే జరుగుతాయని అలయ అర్చక వర్గాలు చెబుతున్నారు. 26వ తేదీ రాత్రి కూడా ఆయన గుడికి రావడంతో నిజంగానే ఏదో తంతు జరిగిం దన్నది స్పష్టమవుతున్నదని అనుమానించారు. అయితే అధి కారులు ఏ పూజ జరగలేదని చెప్పినా తాజా వీడియో ఫుటేజీ మాత్రం పూజలు నిజమేనని స్పష్టమవుతున్నది. పైగా పార్థసారథి ఎలియాస్ రాజా తన ఊరిలో గ్రామ దేవతకు గత కొన్ని సంవత్స రాలుగా పూజలు చేస్తున్నారు. ఆయనకు మాత్రమే ఆ పూజా ప్రక్రియ ఎలా చేయాలో తెలుసు గనుకనే ఆయనను ప్రత్యేకంగా రప్పించారని చెబుతున్నారు. మరోవైపు ఆలయంలో 70 మంది అర్చకులు పనిచేస్తుంటే, గుంటూరు జిల్లా నుంచి, కృష్ణా జిల్లా నుంచి ప్రత్యేక అలంకారంపేరిట రప్పించి డబ్బు చెల్లించమే మిటని ప్రశ్నిస్తున్నారు. సూత్రధారి బదరీనాథ్ బాబుకు అలంకార బ్రహ్మ అని పేరు ఉందని కూడా ఈవో చెప్పడం విశేషం.

దుర్గగుడి ఘాట్‌రోడ్డులో ఒకసారి, నటరాజ స్వామి గుడి వద్ద ఇంకొకసారి ఈ తరహా కార్యక్రమాలు జరిగినట్లు చెబుతున్నారు. ఈ కార్యక్రమాలకు వేరే ఉద్దేశ్యాలున్నా, బయటికి మాత్రం భక్తులతో కూడా పూజలు చేయించినట్లుగా చెబుతున్నారు. ఆలయ విధానాలకు విరుద్ధంగా పూజలు చేయడం ఇంతకు ముందెన్నడూ జరగలేదని, ఇదే ప్రథమమని కూడా అర్చక వర్గాలు చెబుతున్నాయి. పోలీసుల విచారణలో పూజలు జరిగినట్లు తేలితే దుర్గగుడి ఈవో మాత్రం పూజలు జరగలేదని నివేదిక ఇవ్వడంపై కూడా విస్మయం వ్యక్తమవుతున్నది.

సీఎం ఆదేశాల మేరకు ట్రస్ట్‌బోర్డు సభ్యులతో శాసనమండలిలో ప్రభుత్వ విప్ బుద్దా వెంకన్న గురువారం సమావేశమయ్యారు. ఆలయంలో ట్రస్ట్ బోర్డు సభ్యుల పనితీరు బాగాలేదని ఆయన వార్నింగ్ ఇచ్చినట్లుగా సమాచారం. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువెళితే, దానిని సీఎం దృష్టికి తీసుకువెళ్లడం జరుగు తుందని, వ్యక్తిగతంగా ఎవరూ ఆలయ వివరాలను వెల్లడించ వద్దని కూడా సూచించినట్లుగా తెలుస్తోంది. మరోవైపు ట్రస్ట్‌బోర్డు సభ్యులు ఈవోపై ఫిర్యాదుల చిట్టా విప్పినట్టు తెలుస్తోంది.

దుర్గగుడిలో 26 వతేదీ రాత్రి జరిగిన సంఘటనలపై గుడిలో అర్చకులు ఎవరైనా మీడియాకుగాని, ఇతరత్రా వ్యక్తులకు గాని, నేరుగా ఛానల్స్‌లో మాట్లాడడం గాని జరిగితే, మీపై కేసులు బనాయిస్తామని బెదిరింపులు జరిగినట్లుగా తెలుస్తోంది., అర్చకులకు గదిలో మూడున్నర గంటల పాటు క్లాస్ తీసుకున్న ట్లుగా తెలుస్తోంది. దీంతో ఏ అర్చకుడు కూడా నోరు విప్పడం లేదు. ప్రభుత్వానికి నివేదిక అందడంతో తదుపరి ఏమి జరగనున్నదన్నదానిపై వేచి చూడాలి.

సంక్షిప్తం

15 నుంచి ముస్లిం గౌరవ యాత్ర

గాంధీనగర్, జనవరి 4: రాష్ట్రంలో ఉన్న ముస్లింలంతా ఐక్యంగా ఉండి, రాజకీయ శక్తిగా ఎదగటానికి జనవరి 15నుంచి ముస్లింల ఆత్మగౌ రవ చైతన్య యాత్రను చేపట్టనున్నట్టు ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు షేక్ జలీల్ తెలిపారు. గాంధీనగర్‌లో తమ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో జలీల్ మాట్లా డుతూ 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించి, అసెంబ్లీ స్థానాలను 225కు పెంచాలని, ముస్లింలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమా వేశంలో ముస్లిం ఐక్యవేదిక నాయకులు ఎస్‌కెషాజా, ఎస్‌కె రషీద్ పాల్గొన్నారు.

సవరణ

శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ మంగళగిరి బ్రాంచ్ వారు **24-11-2017** తేదీన కంఠంనేని మల్లిఖార్జునరావు భార్య లలితకుమారి గారి ఆస్థిని తాకట్టు పెట్టుకొని కంఠంనేని సుధాకర్ గారికి ఋణం మంజూరు చేయడం ప్రకటనలో చిలువూరు గ్రామం సర్వే నెంబరు **524/1** లోని **483.27** చదరపు **గజములు లేదా 404.07** చదరపు మీటర్లు అని చదువుకొనగలరు.

ఇట్లు : **లంకా విజయ్‌కుమార్,** అడ్వకేట్

సంక్షిప్త వార్తలు

రేపు బండ్లమోటు స్టేషన్లో 'మీతో మీ ఎస్పీ'



గుంటూరు, జనవరి 4: ప్రజలకు పోలీసు శాఖను మరింత చేరువ చేసే కార్యక్రమంలో భాగంగా రూరల్ ఎస్పీ ప్రారంభించిన మీతో మీ ఎస్పీ కార్యక్రమం ఈ నెల 6వ తేదీ శనివారం బండ్లమోటు పోలీస్‌స్టేషన్‌లో జరుగనుంది. ఈ విషయాన్ని రూరల్ ఎస్పీ అప్పలనాయుడు గురువారం వెల్లడించారు. గతంలో రెండు సార్లు బండ్లమోటు స్టేషన్‌లో మీతో మీ ఎస్పీ కార్యక్రమం జరగాల్సి ఉన్నప్పటికీ చివరి క్షణంలో వాయిదా వేశారు. ఈ క్రమంలో ఈ నెల 6న బండ్లమోటు స్టేషన్‌లో మీతో మీ ఎస్పీ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇప్పటి వరకు చెరుకుపల్లి, అడవుల దీవి, క్రోసూరు, దాచేపల్లి స్టేషన్లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద యం 10 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి బండ్లమోటు స్టేషన్ పరిధిలోని గ్రామాలకు చెందిన ప్రజలు పోలీసులకు సంబంధించిన అంశాలపై పిర్యాదు చేయవచ్చన్నారు. సివిల్ వివాదాలకు సంబంధించిన పిర్యాదులను స్వీకరించబోమని స్పష్టం చేశారు. ప్రజలు జిల్లా కేంద్రానికి వచ్చి పిర్యాదు చేయడానికి ఇబ్బంది పడుతున్న దృష్ట్యా, వారి చెంతనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు.

వైఎస్సార్ హార్టికల్చర్ వర్సిటీకి 21.93 ఎకరాలు

● గోరంట్ల ఆంజనేయస్వామి ఆలయ భూమి కేటాయింపు

గుంటూరు (కార్పొరేషన్), జనవరి 4: వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ నిర్మాణానికి దేవాదాయ శాఖ భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆచార్య ఎన్జీరంగా యూనివర్సిటీ పక్కనే ఉన్న దేవాదాయశాఖ భూమిని హార్టికల్చర్ వర్సిటీకి లీజు ప్రాతిపదికన కేటాయించారు. గోరంట్ల ఆంజనేయ స్వామి దేవస్థానానికి చెందిన 21 ఎకరాల 93 సెంట్ల భూమిని యూనివర్సిటీకి కేటాయించారు. 11 ఏళ్ల కాలపరిమితి మేరకు ఆలయ భూములను లీజుకు ఇచ్చారు. ప్రతి మూడేళ్లకు ఒకసారి లీజు మొత్తాన్ని పెంచనున్నారు. హార్టికల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో మొక్కల పెంపకానికి సంబంధించిన పరిశోధనలను ఈ భూముల్లో చేపట్టనున్నారు.

రూరల్ ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీగా విజయశేఖర్

గుంటూరు, జనవరి 4: రూరల్ జిల్లా ఎస్సీ, ఎస్టీ సెల్ -1 డీఎస్పీగా ఎస్. విజయశేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం డీజీపీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా గురువారం వెయిటింగ్‌లో ఉన్న 11 మంది డీఎస్పీలకు పోస్టింగులు ఇచ్చారు. ఇప్పటి వరకు వెయిటింగ్‌లో ఉన్న విజయశేఖర్‌కు గుంటూరు రూరల్ ఎస్సీ, ఎస్టీ సెల్ కేటాయించారు.

చంద్రన్న కానుక పంపిణీలో అక్రమాలు

» కేసులు నమోదు చేసిన అధికారులు



అప్పికట్ల రేషన్ దుకాణంలో కందిపప్పు, పచ్చిపప్పు ప్యాకెట్లను పరిశీలిస్తున్న పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ రమేష్‌కుమార్

బాపట్ల, జనవరి 4: ప్రతి కుటుంబం సంక్రాంతి వేడుకలను సంతోషంగా జరుపుకోవాలనే ఆకాంక్షతో ప్రభుత్వం పెద్దఎత్తున పంపిణీ చేస్తున్న చంద్రన్న కానుక పంపిణీలో అక్రమాలు జరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. బాపట్ల మండలంలోని అప్పికట్ల గ్రామానికి చెందిన రేషన్‌డీలర్ ఇనగంటి శైలజ చంద్రన్న కానుకలోని కందిపప్పు, పచ్చిపప్పు ప్యాకెట్లు నుంచి కొంత తీసుకొని తిరిగి ప్యాకింగ్ చేసి లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్లు పిర్యాదు అందింది. దీంతో పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ రమేష్‌కుమార్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. అప్పటికే 80 ప్యాకెట్లను ఆ విధంగా చేసినట్లు గుర్తించారు. సదరు డీలర్‌పై 6ఏ కింద కేసు నమోదు చేసి క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు పంపారు. అలాగే పట్టణంలోని రైలుపేటలో షాపు నెంబరు 4లో ఆట్ల వెంకటరమణ అనే డీలర్ వద్ద స్టాకులో 57 కిలోల బియ్యం, 34 కిలోల పంచదార అధికంగా ఉన్నట్లు గుర్తించారు. చంద్రన్న కానుకలను కొందరికే పంపిణీ చేసినప్పటికి అదనంగా కొన్నిప్యాకెట్లు ఉండటాన్ని గమనించారు. దీంతో సదరు డీలర్‌పై కూడా 6ఏ కింద కేసు నమోదు చేసి ఆర్డీవోకు పంపుతున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ రమేష్‌కుమార్ తెలిపారు.

కాపులకు రిజర్వేషన్ ఫలాలు అందించాలి

● కాపు ఉద్యమ నేత ముద్రగడ



కిలారి రోశయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ముద్రగడ తదితరులు

గుంటూరు, జనవరి 4: ప్రజలకు సంక్రాంతి కానుకలు ఇస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కాపు జాతికి కూడా సంక్రాంతి కానుకగా రిజర్వేషన్ ఫలాలు అందించాలని కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం డిమాండ్ చేశారు. గత నెల 30న మృతి చెందిన ఎల్‌ఈఆర్ క్లబ్ మాజీ ఉపాధ్యక్షుడు కిలారి పాండురంగారావు కుటుంబాన్ని పరామర్శించేందుకు గురువారం ఆయన కొత్తపేటలోని నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా పాండురంగారావు కుటుంబ సభ్యులను పరామర్శించిన ముద్రగడ మీడియాతో మాట్లాడారు. రిజర్వేషన్ ఫలాలు అందితేనే కాపు జాతికి నిజమైన సంక్రాంతి పండుగ వస్తుందన్నారు. కాపులకు రిజర్వేషన్‌పై ముఖ్యమంత్రి నాలుగేళ్లుగా తాత్సారం చేసి కేవలం తీర్మానం చేసి చేతులు దులుపేసుకున్నారని విమర్శించారు. కాపులకు రిజర్వేషన్ ఫలాలు వర్తింపచేసిన నాడే నిజమైన సంక్రాంతి పండుగ జరుపుకుంటా మన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో కాపు రిజర్వేషన్ బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపాలని ముద్రగడ కోరారు. కాపు రిజర్వేషన్‌పై జాప్యం చేస్తే భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు, కాపు నేతలు కిలారి వెంకటరోశయ్య, మాదా రాధాకృష్ణమూర్తి, పోతురాజు రాజ్యలక్ష్మి, వెంకట్, బాలిశెట్టి విజయ్, మల్లెమూడి సతీష్, బండి దుర్గ తదితరులున్నారు.

'సూర్యుడిని నెత్తికెత్తుకుని' గ్రంథావిష్కరణ 7న

గుంటూరు, జనవరి 4: డాక్టర్ రావి రంగారావు రచించిన "సూర్యుడిని నెత్తికెత్తుకుని" గ్రంథావిష్కరణ సభ గుంటూరు జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 7న సాయంత్రం 6.30 గంటలకు బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై జరుగుతుందని జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్ఎం సుభాని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ కవి, రచయిత డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ ఈ సభకు అధ్యక్షత వహిస్తారు. ముఖ్య అతిథిగా సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ గ్రంథాన్ని ఆవిష్కరిస్తారు. ప్రముఖ సాహితీవేత్త సోమేపల్లి వెంకటసుబ్బయ్య, విజయలలిత దంపతులు గ్రంథ స్వీకారం చేస్తారు. సాహితీవేత్త రెంటాల వెంకటేశ్వరరావు గ్రంథ సమీక్ష చేస్తారు. డాక్టర్ నల్లపనేని విజయలక్ష్మి గ్రంథాన్ని విశ్లేషణ చేస్తారు. దేవాలయ పాలక మండలి అధ్యక్షులు చిటిపోతు మస్తానయ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

4వ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు ఏపీపీగా ఆదిలక్ష్మి



గుంటూరు (లీగల్), జనవరి 4: గుంటూరు బార్ అసోసియేషన్ సభ్యురాలు, మహిళా న్యాయవాది మాదాల ఆదిలక్ష్మిని 4వ అదనపు అసిస్టెంట్ సెషన్స్ కోర్టుకు ఏపీపీ (అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్)గా నియమిస్తూ రాష్ట్ర హోంశాఖ ప్రధాన కార్యదర్శి ఏఆర్ అనురాధ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆదిలక్ష్మి జేసీ లా కళాశాల నుంచి 2007లో న్యాయశాస్త్రంలో పట్టభద్రురాలయ్యారు. అనంతరం జిల్లా కోర్టుల్లో న్యాయవాదిగా పని చేస్తున్నారు. 2015 - 16కు గుంటూరు బార్ అసోసియేషన్‌కు మహిళా కార్యదర్శిగా పని చేశారు. ఏపీపీగా ఆమె మూడేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు. నియామకానికి సహకరించిన జిల్లా మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనందబాబు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు, ఎంపీ గల్లా జయదేవ్, పశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి, తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మద్దాళి గిరిధర్‌లకు ఆదిలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ న్యాయవాదులు గుత్తా వెంకటేశ్వరరావు, సోమసాని ఝాన్సీలక్ష్మి, బి.మంజుల, పులివర్తి శ్రీనివాస్, ఏపీపీలు వేమూరి శ్రీనివాసరావు, కట్టా కాళిదాసు తదితరులు ఆదిలక్ష్మిని అభినందించారు.

నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు

గుంటూరు(విద్య), జనవరి 4: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు ప్రాజెక్టు మేనేజర్ అజేష్ చౌదరి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6న మంగళగిరిలోని వీజే జూనియర్ కళాశాలలో మిత్రా ఆటో ఏజెన్సీస్, ఆర్ఎంసీ సంస్థల ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్ నుంచి డిగ్రీ, డిప్లొమా, ఎంబీఏ పూర్తిచేసిన యువకులు అర్హులని తెలిపారు. ఇతర వివరాల కోసం ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థను 9398600922 నంబరులో సంప్రదించాలని ఆయన సూచించారు.

రైస్ పుల్లింగ్ పేరుతో టోకరా

● రూ.కోట్లు ఆర్జించవచ్చంటూ అమాయకులకు వల

● నకిలీ లోహపు బిళ్లలు, రంగురాళ్లతో ఎర

గుంటూరు, జనవరి 4: జిల్లాలో రైస్ పుల్లింగ్ ముఠాలు మోసాలకు పాల్పడుతున్నాయి. విదేశాలలో కోట్లు ఖరీదు చేసే లోహపు బిళ్లలు తమ వద్ద ఉన్నాయని చెప్పి అమాయకులకు వల విసురుతున్నారు. ఈ విధంగా వారి నుంచి రూ.లక్షల్లో దండుకుంటున్నారు. గతంలో వీరి కారణంగా మోసపోయిన వారు తిరిగి ఆ మొత్తం రాబట్టుకునేందుకు వారు కూడా ఈ తరహా మోసాలకు పాల్పడుతున్నారు. ఇరిడియం, యురేనియం తదితర లోహాలకు ఉన్న శక్తిని ఆసరాగా చేసుకుని ఈ ముఠాలు మోసాలకు పాల్పడుతున్నాయి. ఆయా లోహాలను బియ్యపు గింజల సమీపంలో ఉంచితే అవి ఆకర్షించడం, వికర్షించడం జరుగుతుంది. దీనిని రైస్‌పుల్లింగ్‌గా చెప్పి అమాయకులను మోసం చేస్తున్నారు. కొన్ని దశాబ్దాలుగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక ముఠాలు ఈ తరహా మోసాలకు పాల్పడుతున్నాయి. పోలీసులు కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తూనే ఉన్నారు. అయినప్పటికీ ఈ ముఠాలు మోసాలను ఆపడం లేదు. ప్రధానంగా ఈ ముఠాలోని సభ్యులంతా దీనిని మోసంగా భావించకుండా కోట్లు వస్తాయనే అత్యాశతో అందుకు అవసరమైన ఖర్చుల కోసం ఇటువంటి ఆశ కలిగిన వారిని ముఠాలో చేర్చుకుని మోసాలకు పాల్పడుతున్నారు. కొద్ది నెలల క్రితం ఓ ముఠాను సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల హైదరాబాద్‌లోనూ ఓ ముఠాను అక్కడి పోలీసులు అరెస్టు చేసి రూ.లక్షల్లో సొత్తును స్వాధీనం చేసుకున్నారు. రైస్‌పుల్లింగ్‌తో పాటు గుప్తనిధులు ఉన్నాయంటూ ఈ ముఠాలు రాష్ట్ర వ్యాప్తంగా సంచరిస్తూ ఇదే పనిగా జీవనం సాగిస్తున్నాయి. అదే విధంగా నకిలీ వజ్రాలు, నకిలీ రంగు రాళ్ళు, నకిలీ బంగారపు బిస్కెట్లను ఎరగా చూపి ఈ ముఠాలు అమాయకులను మోసం చేస్తున్నాయి. మోసపోయామని గ్రహించిన బాధితులు తిరిగి డబ్బులు అడుగుతుంటే ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడుతున్నాయి. డబ్బులు ఇచ్చినట్లుగా ఎటువంటి ఆధారాలు లేకపోవడమే గాక ఇటువంటి మోసపూరిత చర్యలకు ఆశపడడం కూడా చట్ట ప్రకారం తప్పేనని భావించి ఆయా బాధితులు పిర్యాదు చేయలేకపోతున్నారు.

గతంలో పల్నాడు ప్రాంతంలోని దేవాలయాలు, నల్లమల అటవీ ప్రాంతంలోనూ గుప్త నిధుల పేరుతో పెద్ద ఎత్తున తవ్వకాలు జరిగాయి. గుప్త నిధులు ఉన్నాయనీ, వాటిని తవ్వి తీస్తే రాత్రికి రాత్రి వందల కోట్లు వస్తాయని నమ్ముతూ ఈ ముఠాలు కొన్ని దశాబ్దాలుగా అడవులు, పురాతన ఆలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నాయి. తాజాగా బ్రాడీపేటకు చెందిన ముఠా పని చేసే ఏసురాజు, శ్రీనివాసరావుతోటకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి వెంకట్రావులు ఈ ముఠా సభ్యులకు రూ.లక్షల్లో ఇచ్చి మోసపోయినట్లు వాపోయారు. తమ డబ్బు ఇవ్వమంటే తిరిగి ఇవ్వడం లేదని వారంటున్నారు. ఈ ముఠాలకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, ప్రాంతాలతో సంబంధాలు ఉన్నాయి. ఈ ముఠాలో వివిధ శాఖలలో పని చేసే ప్రభుత్వ ఉద్యోగుల నుంచి కోటీశ్వరుల వరకు ఉంటున్నారు. ఏదో ఒక రోజు తాము వందల కోట్లకు అధిపతులం అవుతామంటూ కలలు కంటూ ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా సంచరిస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజలు ఇటువంటి వారి మాటలకు ఆకర్షితులై మోసపోరాదని బాధితులు అంటున్నారు.







ప్రసంగ సారాంశాన్ని రాసుకుంటున్న రైతులు



● ఆవు పేడలో పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు
● జెర్సీ జాతి ఆవు ప్రమాదకర జంతువు
● బయోలను ప్రోత్సహిస్తున్న శాస్త్రవేత్తలు
● ప్రకృతి సేద్యం సృష్టికర్త సుభాష్ పాలేకర్

దేశీయ ఆవులే మేలు

అపోహలొద్దు..



జీరో బేస్డ్ వ్యవసాయానికి మారిన మొదటి రెండేళ్లు దిగుబడి తగ్గుతుందన్నది కేవలం ఆపోహ మాత్రమే. నేను ఏడేళ్లుగా ప్రకృతి సేద్యం చేస్తున్నా. గిరిజన ప్రాంత్రం మర్రిపాకలో 45 ఎకరాలు ఈ పద్ధతిలో 36 రకాల కూరగాయలు పండిస్తునా. పెద్ద పెద్ద కమతాలలో కాకుండా మొదట ఓ అరెకరంలో ప్రయత్నిస్తే మంచిది. అందుకే ముందు శిక్షణా తరగతులు అవసరం. అదేవిధంగా ప్రభుత్వం ప్రకృతి సేద్యం చేసే కౌలు రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వటం, దేశీయ ఆవులు సబ్సిడీపై ఇవ్వటం వంటి కార్యక్రమాలు చెపట్టాలి. **- పవన్‌కుమార్, స్వాధికార స్వచ్ఛంద సంస్థ స్థాపకుడు**

దాడి చేస్తారేమో అని బయపడ్డా..



ఆర్థశాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తిచేసిన తరువాత రసాయన ఎరువుల వాడకం తగ్గించి వర్మికంపోస్టును ప్రమోట్ చేసి మా సొంత జిల్లా చిత్తురులో విజయవంతం అయ్యా. ఈ విధానాన్ని సీమలోని జిలాల్లో విస్తరిద్దామనకున్నా. తిరుపతిలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ తరగతులు ఏర్పాటు చేశా. శిక్షణా తరగతులు అనంతరం వ్యవసాయ కళాశాలలోని విద్యార్థులు శాస్త్రవేత్తలు ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేయమన్నారు. ఆ సమయంలో విద్యార్థులు దాడి చేస్తారేమో బయపడ్డా. ఆ సమయంలో పాలేకర్ శాస్త్రవేత్తల అనుమానాలు నివృత్తం చేశారు. ఆయన ప్రశ్నలకు మాత్రం శాస్త్రవేత్తల వద్ద సమాధానాలు దొరకటం లేదు. **- డాక్టర్ కె.గంగాధర్, చిత్తూరు**

గుంటూరు, జనవరి 4, (ఆంధ్రజ్యోతి): దేశీయ ఆవుల్లోనే పంటకు మేలు చేసే పేడ, మూత్రం ఉంటాయని పెట్టుబడి లేని ప్రకృతి సేద్యం సృష్టికర్త సుభాష్ పాలేకర్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురు గురువారం ఐదవ రోజు ప్రకృతి సేద్యంపై శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆవు పేడలో పంటలకు మేలు చేసే కోట్ల సూక్ష్మ జీవులు ఉన్నాయన్నారు. పాశ్చాత్య దేశాల నుంచి దిగుమతి చేసుకున్న జెర్సీ ఆవులు జాతి ఆవులు కాదన్నారు. అది ఒక విష జంతువు అని చెప్పారు. ప్రపంచంలో ఎవరైన జెర్సీ జాతిని ఆవుగా రుజువు చేయాలని పాలేకర్ సవాల్ విసిరారు. మన ప్రభుత్వాలు, శాస్త్రవేత్తలు జెర్సీ ఆవులను ప్రోత్సహిస్తూ, సబ్సిడీలు ఇస్తున్నట్లు తెలిపారు. జెర్సీ జాతి మూత్రం, పేడలో మొక్కలకు పనికి వచ్చే పోషక పదార్థాలు లేవన్నారు.

రైతులు ఎకరానికి పది కిలోల ఆవు పేడను మూత్రంతో కలిపి వేయాలని సూచించారు. ప్రస్తుతం రైతులు ఉపయోగిస్తున్న ఎరువులు, పురుగు మందులు పంటలకు మేలు చేయవన్నారు. శక్తివంతమైన ఎరువులు, పురుగు మందులను భూమిపై వేయడం వలన మట్టిలో ఉండే మొక్కలకు మేలు చేసే వివిధ రకాల సూక్ష్మ జీవులు, పోషక పదార్థాలు నశిస్తాయని సుభాష్ ఫాలేకర్ ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు సేంద్రియ, బయో ఎరువులు వేయడం మంచిదని సూచిస్తూ శాస్త్రవేత్తలు ప్రభుత్వాలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. బయోలు, సేంద్రియాలకు రూ.కోట్లలో ప్రభుత్వాలు సబ్సిడీలు ఇస్తున్నారు. అయినా వ్యవసాయ ఉత్పత్తులు ఎందుకు పెరగటం లేదని ప్రశ్నించారు. శాస్త్రవేత్తల పరిశోధనలతో రైతులు ఎందుకు లబ్ధి పొందలేదన్నారు. బయోలు, సేంద్రీయ ఎరువుల కంటే అపరాల పిండిలో ఎక్కువ పదార్థాలు ఉన్నట్లు చెప్పారు.



పాలేకర్‌ను సత్కరిస్తున్న కృష్ణా జడ్పీ మాజీ చైర్మన్ కడియాల రాఘవరావు

పాలేకర్ విధానాలే శరణ్యం...

రైతులకు సుభాష్ పాలేకర్ విధానాలే మంచిదని కృష్ణా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కడియాల రాఘురావు సూచించారు. ఐదేళ్ల క్రితం కృష్ణా జిల్లాలో మొదటిగా నిర్వహించిన శిక్షణా తరగతులు దశల వారిగా రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు విస్తరించినట్లు చెప్పారు. యడ్లపాడుకు చెందిన ప్రాకృతిక రైతు పోపూరి రామారావు మాట్లాడుతూ ప్రకృతి సేద్యం వలన ప్రజలకు మెరుగైన ఆరోగ్యం లభిస్తుందన్నారు. వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరి జవహర్‌లాల్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దటానికే ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జెసి-2 ముంగా వెంకటేశ్వరరావు, హోం సైన్స్ డీన్‌డాక్టర్ నీరజ, వ్యవసాయ శాఖ డీడీలు తిరుపయ్య, రామలింగయ్య, ప్రకృతి సేద్యం జిల్లా అధికారి రామ్మోహన్ తదితరులు ప్రసంగించారు.



బృంద చర్చల్లో పాల్గొన్న యువతీయువకులు



ప్రకృతి సేద్యంతో పండిన ఉత్పత్తుల గురించి వివరిస్తున్న సిబ్బంది



పారిశుధ్య సిబ్బంది..

మెరుగైన సేవలు..

శిక్షణ తరగతులు జరిగే ప్రాంతంలో కాజ పంచాయతీ, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, జీరో బడ్జెట్‌కు చెందిన 200 మంది వాలంటీర్లు మెరుగైన సేవలు అందిస్తున్నారు. గుంటూరు డివిజన్ డీఎల్‌పీవో సుబ్రహ్మణ్యం సిబ్బందికి సలహాలు, సూచనలు ఇస్తున్నారు. వ్యవసాయ శాఖ డీడీలు తిరుపయ్య, రామలింగయ్య, ప్రకృతి సేద్యం జిల్లా అధికారి రామ్మోహన్‌లు గ్రౌండ్‌లో భోజనం, అల్పాహార పంపిణీ వద్ద బాధ్యతలు తీసుకున్నారు. వీరికి జేసీ-2 ముంగా వెంకటేశ్వరరావు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సలహాలు ఇస్తున్నారు. గురువారం ఉదయం సుమారు 200 మందికి అల్పాహారం తగ్గింది. వెంటనే అధికారులంతా అక్కడే ఉండి అరగంటలో అల్పాహారం తయారు చేయించి సమస్యను పరిష్కరించారు. సుమారు 10 కౌంటర్లు ఏర్పాటు చేసి మినరల్ వాటర్‌ను ఎప్పటికప్పుడు పంపిణీ చేస్తున్నారు.



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న హరిజవహర్‌లాల్, ముంగా వెంకటేశ్వరరావు

ప్రజాసంక్షేమమే టీడీపీ లక్ష్యం

● నదుల అనుసంధానం సీఎం చంద్రబాబు ఘనతే
● జన్మభూమి సభలో మంత్రి నారా లోకేష్




డ్వాక్రా మహిళలకు చెక్కును అందిస్తున్న మంత్రి నారా లోకేష్, చిత్రంలో మంత్రి ప్రత్తిపాటి, ఎమ్మెల్యే ఆలపాటి, ఎమ్మెల్సీ రామకృష్ణ తదితరులు, మంత్రి లోకేష్‌ను సత్కరిస్తున్న రాయపాటి రంగారావు తదితరులు

అత్తోట (కొల్లిపర), జనవరి 4 : గ్రామాభివృద్ధి... ప్రజాసంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. మండల పరిధిలోని అత్తోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్ని ప్రసంగించారు. సభకు తెనాలి ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ 1100 కాల్ సెంటర్ ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రమన్నారు. ఇటీవల రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన బాగున్నట్లు కితాబు ఇచ్చారన్నారు. 2016లో రాష్ట్ర విభజన జరిగి మనకు రూ.16వేల కోట్ల లోటు బడ్జెట్‌తో బయటకు రావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను మరువలేదన్నారు. రైతులకు రుణాలు మాఫీ చేసారని, అత్తోట గ్రామంలోనే 1,824 మంది రైతులకు రూ.4.12కోట్ల రుణాలు మాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. డ్వాక్రా మహిళలు ఒక్కొక్కరికి ఇప్పటికే రూ.6వేలు వారి ఖాతాలో జమచేసినట్లు చెప్పారు. మరో రూ.4వేలు కూడా త్వరలోనే వారి ఖాతాల్లో వేయడం జరుగుతుందన్నారు. చంద్రబాబు పరిపాలన వచ్చిన తర్వాత 24 గంటలు విద్యుత్‌ను అందిస్తున్నట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏడుపదుల వయస్సు దగ్గరైన నాన్న పని వేగాన్ని అందుకోవడం తనతో పాటు మంత్రులకు కూడా కష్టంగా ఉందన్నారు. గోదావరి జలాలను పట్టిసీమ ద్వారా అందించి రైతులకు మేలు చేసినట్లు తెలిపారు. గతంలో 36శాతం మరుగుదొడ్లు ఉంటే అది నేడు 86శాతానికి పెంచి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా చేశామన్నారు. నూరు శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు చేయించటానికి జిల్లా కలెక్టర్ కోనా శశిధర్ కంకణం కట్టుకున్నారన్నారు. 2018 జూన్ నాటికి అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తామన్నారు. జన్మభూమి కార్యక్రమంలో రాష్ట్రంలో అరకోటి ఫించన్లు ఇవ్వటానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారన్నారు. తాగునీరు అందించేందుకు రూ.40కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పడుతున్న శ్రమ కష్టాన్ని గుర్తించి వచ్చే ఎన్నికల్లో ఓటును కానుకగా అందజేయాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ భవన నిర్మాణానికి తెనాలి జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి శ్రావణకుమార్ రూ.లక్ష చెక్కును లోకేష్‌కు అందజేశారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందజేశారు. కార్యక్రమంలో మంత్రులు నక్కా ఆనందబాబు, ప్రత్తిపాటి పుల్లారావు, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ ముమ్మనేని, ఎమ్మెల్సీ రామకృష్ణ, జడ్పీ చైర్‌పర్సన్ జానీమూన్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయపాటి రంగరావు, కలెక్టర్ కోనా శశిధర్, రూరల్ ఎస్పీ వెంకటప్పలనాయుడు, సర్పంచ్ డానియేల్, టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి అధికారులు పాల్గొన్నారు.

రేపటి నుంచి జీవన వారసత్వ సంబరాలు

● ముస్తాబవుతున్న అమరావతి

అమరావతి, జనవరి 4: ప్రపంచ వారసత్వ కేంద్రంగా గుర్తింపు పొందిన అమరావతిలో ఈనెల 6వ తేదీ నుంచి 15వరకు సంక్రాంతి జీవన వారసత్వ సంబరాలు-2018 జరగనున్నాయి. వారసత్వ అభివృద్ధి సలహాదారు గల్లా అమరేశ్వర్ పర్యవేక్షణలో జరిగే కార్యక్రమాలు ప్రారంభం రోజున ఎమ్మెల్యే శ్రీధర్‌తో పాటు స్కూల్ ఆఫ్ ప్లానింగ్ మరియు ఆర్కిటెక్చర్ డైరెక్టర్ డాక్టర్ మీనాక్షీ జైన్ పాల్గొంటున్నారు. హస్తకళా వస్తు ప్రదర్శన కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఏపీ హస్తకళల అభివృద్ధి సంస్థ, ఏపీ సృజనాత్మకత మరియు సంస్కృతి కమిషన్, అంతర్జాతీయ ఇన్‌క్లూజివ్ పురావస్తుశాల సంయుక్త ఆధ్వర్యంలో సంబరాలు జరుగుతున్నాయి.

చిన వెంకన్న ట్రస్ట్‌కు కూరగాయల వితరణ



ద్వారకా తిరుమల, జనవరి 4: దాతల సహకారంతో అన్నదాన ట్రస్టుకు అందించే విరాళాలతో మరింత మంది భక్తులకు సంపూర్ణమైన ఉచిత అన్నదాన ప్రసాదం అందజేస్తామని ఆలయ ఈవో వేండ్ర త్రినాథరావు తెలిపారు. గుంటూరుకు చెందిన శ్రీలక్ష్మీ బాలాజీ స్వీట్స్, బేకరీ యజమాని కనపర్తి ప్రసాద్ పశ్చిమగోదావరి జిల్లా ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి అన్నదాన ట్రస్టుకు రెండు టన్నుల కూరగాయలను గురువారం అందించారన్నారు. కృష్ణా జిల్లా హనుమాన్‌జంక్షన్‌కు చెందిన దీనవల్లి వెంకట రామయ్య పశ్చిమగోదావరి జిల్లా ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి అన్నదాన ట్రస్టుకు టన్ను కూరగాయలను గురువారం అందజేశారన్నారు. దాతలకు స్వామివారి అంతరాలయ దర్శనం, ఉచిత అన్నదాన ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో అన్నదాన సిబ్బంది పాల్గొన్నారు.



ఈ విరాళం ఉడుత సాయమే..

● సైనికుల సేవలు ఎనలేనివి ● వారి సంక్షేమానికి రూ.5 లక్షల విరాళం ● ఉదారత చాటుకున్న విలువిద్య క్రీడాకారిణి జ్యోతి సురేఖ



తాడేపల్లి, జనవరి 4: చిన్నతనం నుంచి ఎంతో కష్టపడి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో విలువిద్యలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగి అర్జున అవార్డు సాధించిన వెన్నెం జ్యోతిసురేఖ తన ఉదారతను చాటుకున్నారు. అర్జున అవార్డు ద్వారా వచ్చిన రూ.5లక్షలను భారత సైనిక సంక్షేమానికి విరాళంగా ప్రకటించారు. ఈ మొత్తాన్ని త్వరలో ప్రధానమంత్రికి అందజేస్తానని చెప్పారు. సైనికులు మన కోసం ప్రాణాలను లెక్కచేయకుండా ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయక దేశం కోసం కుటుంబాలను సైతం వదలి విధి నిర్వహణలో అసువులు బాస్తున్నారని జ్యోతి సురేఖ తెలిపారు. ఆ సేవల వల్లే మనం ఇలా వుండగలుగుతున్నామని వారి సంక్షేమం కోసం ఈ విరాళాన్ని ఇస్తున్నానని ఆమె ఆంధ్రజ్యోతికి చెప్పారు. ఈ నగదు అమర సైనిక కుటుంబాలకు వేన్నీళ్లకు చన్నీళ్ల తోడన్నట్టుగా ఉడత సాయంగా ఉపయోగపడతాయన్నారు. వచ్చే మొత్తంలో కొంత మేరకైనా సాయం చేయాలనే సామాజిక కార్యక్రమాలు కూడా చేయాలనే ఉద్దేశం ఉందన్నారు. వరల్డ్ చాంపియన్‌గా నిలవాలని తన లక్ష్యమని అందుకు కఠోర సాధన చేస్తున్నానన్నారు. కోచింగ్‌కు శుక్రవారం ఇటలీ వెళ్తున్నట్టు ఆమె చెప్పారు. కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ పూర్తి చేసి ఎంబీఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న జ్యోతిసురేఖ ఇటీవల ఢాకాలో జరిగిన ఏషియన్ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో టీం విభాగంలో పసిడి పతకం, వ్యక్తిగత విభాగంలో కాంస్యం, మిక్స్‌డ్ విభాగంలో రజత పతకాలు సాధించడమే కాక మెక్సికోలో నిర్వహించిన ప్రపంచ ఆర్చరీ చాంపియన్‌షిప్ టీం విభాగంలో రజత పతకాన్ని సాధించింది.

2017 తనకు మరపురాని సంవత్సరమని రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ చేతుల మీదుగా అర్జున అవార్డును అందుకోవడం మరువలేనిదని ఆమె వ్యాఖ్యానించారు. క్రికెట్, షటిల్ వంటి క్రీడలకు ఇస్తున్న ప్రోత్సాహం ఇతర క్రీడలకు ఉండటం లేదనేది బహిరంగ రహస్యమే. ఇటీవల ప్రపంచ ఆర్చరీలో దేశం తరపున రజతం సాధించి తెచ్చిన సందర్భంగా గన్నవరం విమానాశ్రయంలో ఆమెకు స్వాగతం పలికేందుకు కేవలం కొద్ది మంది తప్ప సంబంధిత అధికారులు కూడా అక్కడకు రాకపోవడంపై గతంలో విమర్శలు కూడా వచ్చాయి.

తెలుగునాడు ఉపాధ్యాయ సంఘ డైరీ ఆవిష్కరణ



డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి లోకేష్

తెనాలి అర్బన్, జనవరి 4 : రాష్ట్ర తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం డైరీ, క్యాలెండర్‌ను పంచాయతీరాజ్ శాఖమంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. గురువారం అత్తోట వచ్చిన ఆయనను కలిసిన సంఘ నాయకులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి వినతిపత్రం అందజేశారు. సీపీఎస్ రద్దుపై కూడా దృష్టి సారించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నాగండ్ల శేషగిరిరావు, ఆర్థిక కార్యదర్శి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

అశ్వమేధ యాగ కలశ యాత్రకు ఆహ్వానం

మంగళగిరి, జనవరి 4: మంగళగిరి ఎన్నారై వైద్యకళాశాల ఆవరణలో శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న అశ్వమేధ మహాయజ్ఞాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న కలశయాత్రకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరుతూ గాయత్రీ పరివార్ ఆధ్వర్యంలో మహిళలు పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తూ ఆహ్వానాలను అందజేశారు. స్థానిక శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం వద్ద నుంచి మహిళా భక్తులు యాగం తాలూకు ఆహ్వానాలతో నాలుగు బృందాలుగా విడిపోయి పట్టణంలోని వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ మహిళలకు బొట్లు పెట్టి ఆహ్వాన పత్రికలను అందజేశారు. పట్టణంలో కలశయాత్ర శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభం కానుందని నిర్వహకులు తెలిపారు.



ఆహ్వాన పత్రికలను పంపిణీ చేస్తున్న మహిళలు

నైపుణ్యాలతోనే ఉద్యోగావకాశాలు



మాట్లాడుతున్న నాగేశ్వరరావు

- ఏపీఎస్ఎస్‌డీసీ ప్రాజెక్టు డైరెక్టర్ నాగేశ్వరరావు
- విజ్ఞాన్‌లో విద్యార్థులకు శిక్షణ తరగతులు

గుంటూరు(విద్య), జనవరి 4: విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, అప్పుడే భవిష్యత్‌లో వచ్చే పోటీని తట్టుకుంటారని ఏపీఎస్ఎస్‌డీసీ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ బి. నాగేశ్వరరావు పేర్కొన్నారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో పాఠశాల స్థాయి విద్యార్థులకు గురువారం శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో నైపుణ్యాలకే పెద్దపీట వేస్తున్నారని, నైపుణ్యాలు ఉన్న వారికే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని వివరించారు. శిక్షణ తరగతులను సమర్థమంతంగా ఉపయోగించుకోవాన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఈఎస్ అసిస్టెంట్ కార్యదర్శి బి.శివరామయ్య, వీసీ డాక్టర్ ఎంవైఎస్ ప్రసాద్, నైపుణ్య కేంద్రం సమన్వయకర్త మోపిదేవి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ చంద్రహా‌స్‌కు అవార్డు



డాక్టర్ చంద్రహాస్

తాడికొండ, జనవరి 4: ప్రసూతి సమయంలో ఎదురయ్యే క్లిష్ట సమస్యలను విశ్లేషణ జరిపి ఫైబ్రాయిడ్ యుటెరస్ విత్ కాన్‌కోమిటెంట్ గెస్టేషనల్ ట్రిఫాబ్లాస్టిక్ డిసీజ్ అను అంశంపై ఇచ్చిన సెమినార్‌కు గాను బెస్ట్ కేస్ ప్రజంటేషన్ ఆఫ్ ద ఇయర్ -2017 అవార్డు డాక్టర్ నాదెండ్ల చంద్రహాస్‌కు లభించింది.

విజయవాడలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రకటించారు. గైనకాలజీ విభాగానికి చెందిన చంద్రహాస్ విజయవాడలోని పిన్నమనేని సిద్దార్ధ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కళాశాలలో గైనాకాలజీ విభాగంలో మాస్టర్ ఆఫ్ సర్జన్ చివరి సంవత్సరం చదువుతున్నారు.

అకడమిక్ యాక్టివిటీస్ విభాగంలో గైనాకాలజీ లో నిర్వహించిన సర్వే ఆధారంగా ప్రదర్శించిన కేస్ ప్రజంటేషన్‌లో ఉత్తమ ప్రతిభ కనబరించినందుకు యూకేకి చెందిన డాక్టర్ పి. సుధానాగేశ్వర రావుచే అవార్డును అందుకున్నారు. నాలుగు విభాగాలలో 64 ప్రజంటేషన్‌లలో చంద్రహాస్ ఉత్తమ ప్రతిభను కనబరిచారు. సమాజ సేవా కార్యక్రమంలో పాల్గొని వైద్య సేవలను అందించారు. గుంటూరు కాటూరి మెడికల్ కళాశాల నుంచి ఎంబీబీఎస్ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు.



డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

- **మెడికల్ షాపులో గుంటూరులోని** 7 Hills Pharmacy నందు పనిచేయుటకు Expeirence గల Male/Female Staff కావలెను. జీతం : 10,000/- To 15,000/- సంప్రః 8019974567, 9948126425.
AJG-443369

- **పిడుగురాళ్ళ హెచ్‌పి. గ్యాస్ ఆఫీసు నందు** గ్యాస్ సిలెండర్లు డెలివరీ చేయుటకు బాయ్స్ కావలెను. మరియు డోర్ టు డోర్ తిరిగి గ్యాస్ తనిఖీ చేయుటకు యువతి, యువకులు కావలెను. అర్హత: 10వ తరగతి. ఫోన్: 9014106777
AJG-436724

- **గుంటూరు ఆటోనగర్‌లోని** పెట్రోలు బంకు నందు పనిచేయుటకు పంప్ బాయ్స్, పంప్ గర్ల్స్, సూపర్ వైజర్లు పంప్ క్యాషియర్లు కావలెను. సంప్రః 8686308734, 8074546302
AJG-443050

- **నకరికల్లులోని టివియస్ షోరూమ్** నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ మరియు కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. Qulf: Inter ఆపైన. సంప్రః 90106 66299
AJG-442505

- **Wanted DTP Operator:** Exp.in Pagemaker, Tel, Eng, Hindi Typing. Own, Two Wheeler Maxmuller Education. Inner Ring Road, Guntur. Ph: 9494161313, 7358335826
AJG-443363

- **Airtel ఆఫీసు నందు** పనిచేయుటకు టెలి కాలర్స్ Male/Female కావలెను. Sal:- 5000/- వీనస్ థియేటర్ ప్రక్కన, తెనాలి. సెల్: 9515662151, 9515662168
AJG-442843

- **ప్రముఖ MNC కంపెనీలో** పనిచేయుటకు RTD ఎంప్లాయిస్ & హౌస్ వైఫ్స్ కావలెను. అర్హత: ఇంటర్ Age: 30 సంః లు. ఫోన్: 7799010111
RK-557

- **7th- డిగ్రీ పాస్/ఫెయిల్ ఐన 39 మంది** స్త్రీ/పు కావలెను. జీ.రూః 9500/-+ కమీషన్ + ఫ్రీరూమ్. సంప్రః 26 సంఃలోపు వారు: సింధూప్రమోషన్స్, 14/3 అరండల్‌పేట, గుంటూరు. ఫోన్: 93985 40342
IMP-12308

- **లేజర్ కటింగ్ మిషన్‌కు** అనుభవం కలిగిన ఆపరేటర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం & రూమ్ సౌకర్యం ప్రభు డిజిటల్స్, 4/5 అరండల్‌పేట, GNT- సంప్రః8686998686, 9618888848.
AJG-443368

- **రూం ఫ్రీ, ఫీజులు లేని ఉద్యోగాలు** క్రొత్తగా ప్రారంభించిన మా కంపెనీలో జాబ్ చేయుటకు స్త్రీ / పు.లు కావలెను. Q. 10th to డిగ్రీ, సంప్ర : 95508 99147
AJB-885

- **శ్రీరామ సిటీ యూనియన్ ఫైనాన్స్ తెనాలి** బ్రాంచి నందు రికవరీ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (యువకులు) కావలెను. Q: ఏదైనా డిగ్రీ, 29 సంఃలోపు అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత, ఇన్ సెంటివ్స్, TA+DA (ఇంటర్వ్యూ: 10 to 5) సంప్ర : 7995385207, 8978380064
AJG-448083

- **10th to డిగ్రీ (P/F) చదివి జాబ్ లేదని** నిరుత్సాహంతో వున్న వారికి క్రొత్తగా ప్రారంభించిన ఆఫీసులో జాబ్ చేయుటకు యువత కావలెను. వ.25 సం.ల లోపు. సంప్ర : 99487 47252
AJB-884

- **ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలలో మరియు బ్యాంకు** అనుబంధ సంస్థలలో పని చేయుటకు అకౌంటెంట్స్, ఆఫీస్‌వర్కర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ అర్జంటుగా కావలెను. రూం + భోజనం ఫ్రీ. వెహికల్ అలవెన్స్ కలదు. సంః సెల్: 81791 47174, 88869 84931
AJY-438673

- **A.P. Govt. Reg** గల Indian H.R.B.M.C. కంపెనీ నందు పర్మినెంట్‌గా Job చేయుటకు 10th to డిగ్రీ P/F అయిన 18 -26 సంఃలోపు యువకులకు ఉచిత శిక్షణలో స్టైఫండ్ 7000+ ఫ్రీ రూం. శిక్షణ అనంతరం పర్మినెంటు చేసి 20,000 సంపాదన + బైక్ సదుపాయం కలదు. Cont : 95151532289
AJC-439686

- **ప్రభుత్వంచే గుర్తించబడిన** AP G.S.T. గల SHRA సంస్థ నందు AM. BM లుగా పనిచేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ P/F అయిన 28 సంఃలోపు యువకులకు ఉచిత శిక్షణ, శిక్షణ లో 6500 to 8000, శిక్షణ అనంతరం 25,000+బైక్ సదుపాయం రూం ఫ్రీ. Cont : 9000449325
AJC-439683

- **Govt. Reg.** గల SRBMC సంస్థ నందు పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ చదివిన 26 సంll లోపు యువకులకు ఉచిత శిక్షణలో స్టైఫండ్ 8000+రూం ఫ్రీ. పర్మినెంట్ చేసి 20,000/- సంపాదన+బైకు సదుపాయం. సెల్ : 9121976459
AJC-439680

డిజిటల్ ఇండియా పేమెంట్స్ లిమిటెడ్

- **RBL Bank Cash Points (ఆధార్ పేమెంట్స్)** ను జిల్లాలో ప్రతి గ్రామంలో స్థాపించి నిర్వహించుటకు మండల స్థాయి డిస్ట్రిబ్యూటర్‌లు, Agents కావలెను. ఫోన్: 7729997365, 6281175762
AJG-443359

రియల్ ఎస్టేట్

- **భూమి మీద పెట్టుబడి మీ భవిష్యత్‌కి భరోసా** అమరావతిలో CRDA అప్రూవల్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. మార్కెటింగ్ సిబ్బంది కావలెను. వై.వి.రావు. ఫోన్: 99089 85109
AJG-443077

- **గజం : 3500, విద్యా, వైద్య,** వాణిజ్య కేంద్రంగా త్వరలో గ్రేటర్ మున్సిపాలిటి జిల్లా కాబోవుచున్న నర్సరావుపేటలో సెంటు 1,69,500/- కరెంటు, కన్వర్షన్, 30 అఃరోః, 11వేల రూః బుకింగ్, సంక్రాంతికి రిజిస్ట్రేషన్ ఫ్రీ. సంప్రః 9000679320.
AJG-442506

- **ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన కోటప్పకొండ** ప్రక్కన 30 ఎకరాల DTCP వెంచర్ నందు 12-36 నెలల సులభవాయిదాలలో తక్కువ ధరలో ప్లాట్‌లు అమరావతి దగ్గర CRDA అప్రూవల్ ప్లాట్లు కలవు. సెల్ : 9550695955.
SAAA-633

ఇళ్లు అమ్మకము

- **GNT, నల్లచెరువు, 23/3వ లైన్,** క్రొత్త తారురోడ్డు దగ్గర, 100గః, దక్షిణ, ఫుల్ ఫినిష్డ్ 2BHK అన్ని వసతులు 100% వాస్తు గల ఇండివిద్యువల్ డాబా అమ్మబడును. 45 లక్షలు. Cont: 8125778385 (10AM - 1PM)
AJG-443365

FLAT FOR SALE

- **గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డు భాష్యం స్కూల్ ప్రక్కన** 1250 SFT గల 2BHK ఫ్లాట్స్ 100% వాస్తు కలిగిన Bank లోన్ మరియు తీయని గ్రౌండ్ వాటర్ సౌకర్యం కలదు. శ్రీ మానస బిల్డర్స్ & డెవలపర్స్. ఫోన్: 9346441024
RK-524

- **గుంటూరు విద్యానగర్ 1వ లైను** Exten వైశ్యా బ్యాంక్ కాలనీ 3వ లైనులో నూతన Super Lexuary 3BHK, 3 Flats (2112) Sft తూర్పు ఫేసింగ్ అమ్మకము. ఫోన్: 7702688899
RK-554

- **2BHK Flats 1145 Sq.ft full** furniture ready for Occupation at Inner ring Road Guntur, Municipal Administrative Office back side by TNR Constructions. Ph: 98481 34857, 99661 24453
KC-1835

గోల్డ్ ఫైనాన్స్

- **గోల్డ్ నెటిక్- బంగారం కొనబడును, బ్యాంకులలో** తాకట్టు సంస్థలలో ఉన్న బంగారం విడిపించి కొత్త బంగారం ధరకే కొనబడును. మరియు గిఫ్ట్ కూపన్ ద్వారా బహుమతులు పొందండి. 96427 96420, 96427 96421
AJO-433414

- **సంప్రః 7093920022,** బంగారం బ్యాంకు లలో, ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి, మా డబ్బుతో విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును.
AJG-443045

- **బంగారం బ్యాంకులలో,** ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సంప్రః 9573944799
AJG-GNT1

- **బంగారం బ్యాంకులలో &** ఇతర ప్రైవేట్ సంస్థలలో వస్తువులను విడిపించి వారి కన్నా అధిక ఋణం ఇవ్వబడును & కొనబడును. సెల్ : 99487 05090, 91605 55654
AJB-442484

- **సంప్రః సెల్ : 99515 29962** బంగారం బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్
AJB-442415

- **బంగారం బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో** తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. సెల్ : 95813 29448
AJB-442410

- **బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో** తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 91606 90477
AJB-442476

బిజినెస్ ఆఫర్

- **రూ.500 పెట్టుబడితో నెలకు** అధికంగా లాభాలను ఆర్జించే అద్భుతమైన అవకాశం కొరకు సంప్రదించండి ☎ 9100889946 / 9100889947
AJH-15888

పుట్టగొడుగుల పెంపకం

- **పుట్టగొడుగుల పెంపకం ద్వారా నెలకు రూ. 5000-50,000** వరకు మీ ఇంటి వద్దనే సంపాదించండి. 1 రోజు శిక్షణ మెటీరియల్ ఇచ్చి మీరు పెంచన పుట్టగొడుగులు మీ ఇంటి వద్దకొచ్చి మేమే కొంటాము. ప్రభు మష్రూమ్స్ ప్రొడక్ట్స్. సెల్ : 93923 71493
AJB-442377

ఎడ్యుకేషన్

- **జనవరి 18కే డిగ్రీ (Dis) తో ఆంధ్రా** యూనివర్శిటీ One Sitting/ పూర్వవిద్య లేకుండా 2 1/2 సంఃరాల B.Sc, B.Com, BA, B.Tech లను ఒకే సంఃలో ఇంటర్ 10th ల పాస్‌తో పొందుటకై సంప్రః శ్రీ సత్యసూర్య. ఫోన్: 9346446079
AJG-443043

స్పోకెన్ ఇంగ్లీష్

- **చాలెంజ్ ఇంగ్లీషు 50 గణ్టలో** 50 రోజులలో మాట్లాడు రేపటి నుండి 5 రోజులు ఫ్రీ క్లాసులుకు హాజరుకండి. ప్రామాణిక, 7/1 అరండల్‌పేట, గుంటూరు. ఫోన్ : 9440539029.
RK-560

పోయినవి

- **గుంటూరు జిల్లా, శావల్యాపురం (మం),** ఘంటావారిపాలెం (గ్రా), డి.నెం. 8-98కు చెందిన తోట లీలాప్రసాద్ S/o. భాస్కరరావు అను నేను నా పేరిట గల ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం: P1730985 ను కంతేరు నుండి తాడికొండ వెళ్ళుచుండగా మార్గమధ్యములో జారిపడిపోయినవి. దొరికిన వారు పై అడ్రస్సుకు తెలుపగలరు. ఫోన్ : 9533315175.
AJG-443099

మ్యారేజ్ సర్వీసెస్

- **సప్తపది మ్యారేజెస్ వారి ఆహ్వానం** జిల్లాలోని అన్ని కులముల మీడియేటర్స్ మరియు తల్లి, తండ్రులు మీ పిల్లల ప్రొఫైల్స్‌తో రండి మీకు కావల్సిన ప్రొఫైల్స్ సెలక్ట్ చేసుకోండి, 9/1 అరండల్‌పేట గుంటూరు. ఫోన్: 7680902457
RK-555

ఆయుర్వేదం

- **బొల్లి, తెల్లమచ్చలు,** సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును సంప్రదించండి. ఫోన్: 7995392747, 9603055647
SAAA-631

- **అల్సర్ పేగుపూత** ఎంత తీవ్రంగా ఉన్నఆపరేషన్ లేకుండా తగ్గించబడును వారం రోజులు మందు ఉచితం డాః V.R.K మూర్తి B-26 SVN కాలనీ మెయిన్ రోడ్ గుంటూరు. ఫోన్: 9290018792
AA-512

సినిమా ఛాన్స్

- **మా బ్యానర్‌లో నిర్మిస్తున్న** వెబ్‌సిరీస్ మరియు కథాబలంతో ఉన్న సినిమాకి నూతన నటీనటుల ఎంపిక జరుగుచున్నది ఆసక్తి గల సంఃౌట్ డోర్-7730864238
AJI-15934

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.బఠానీ

2. PEAS

3. मटर



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. hoscol ▶..............
2. mptele ▶..............
3. lyeolw ▶..............
4. inbraow ▶..............
5. lihodya ▶..............

పద్యం

మిరపగింజచూడ మీద నల్లగనుండు
కొరికిచూడ లోనజూరుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : మిరపకాయ నల్లగా ఉన్నా కొరికితే ఎంత కారంగా ఉంటుందో సజ్జనుల ప్రభావం అలాగే ఉంటుంది. దుర్జనులను మార్చే శక్తి వారికి ఉంటుంది.

సూక్తి

అద్దమే నా మంచి మిత్రుడు. ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది తిరిగి నవ్వదు కనుక!!

- చార్లీ చాప్లిన్





ఒరటిల్వీ ఎజేహ్లోంగ వానే... దక్షిణాఫ్రికాకు చెందిన ఈ బుడతడి వయసు ఐదేళ్లు. ఇతను ప్రపంచంలోనే అతి చిన్న క్లబ్ డీజేగా చరిత్ర సృష్టించాడు. ఏదో పేరుకు కాదు, అతని బుజ్జి చేతుల్లో డీజే చరిత్రలోని పలు రికార్డులు బద్దలవుతున్నాయి.

డీజే బుడతడు!

ఒరటిల్వీ(డీజేఆర్చ్‌జూనియర్)ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా గుర్తింపు పొందాడు అతనికి చిన్నతనంలో అతని తండ్రి ఆడుకోవటానికి ఐపాడ్ మిని ఇచ్చాడు. అందులో ఉన్న డీజే యాప్‌లతో ఆడుకోవటం ప్రారంభించాడు. క్రమంక్రమంగా అతనికి డీజే నైపుణ్యాలు అలా చిన్నతనంలోనే అలవాటయ్యాయి. ఆ తరువాత క్లబ్‌ల్లో నేరుగా వేదికలపైనే డీజేను ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు. అలా మూడేళ్ల వయసులోనే పోటీల్లో పాల్గొని పలు బహుమతులు సాధించాడు. అతనికి ప్రేక్షకుల గుంపులు ముందు డీజే ప్రదర్శన చేయటం అంటే చాలా ఇష్టం. కేవలం డీజేగా మాత్రమే కాదు తనదైన స్టైల్స్‌తోనూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. జొహన్నెస్‌బర్గ్‌లోని ఓ బార్‌లో గంటసేపు డీజేగా ప్రదర్శన కొనసాగించి ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా ఘనతను సాధించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు జపాన్ బాలుడు ఆరేళ్ల బాలుడు త్సుకి మొరిటా పేరు మీద ఉంది. ఒరటిల్వీ తండ్రి అతని గొప్పతనానికి మురిసిపోతున్నాడు.










బొమ్మ గీయండి



నోరు తిరుగుతోందా?

I Have got a date at a quarter to eight, i will see you at the gate, so don't be late.



పొడుపు కథ

దాస్తే పిడికిలిలో దాగుతుంది....
తీస్తే ఇల్లంతా జారుతుంది.

అవునా?

నాలుకపై సుమారు 9వేల రుచి గ్రంథులుంటాయి.

సామెత

అందరికీ శకునం చెప్పే బల్లి తాను పోయి కుడితిలో పడ్డట్టు!


జవాబులు

జంబ్లింగ్‌వర్డ్స్:1. school 2. temple 3. yellow 4. rainbow 5. holiday పొడుపుకథ : దీపం వెలుగు జనరల్ నాలెడ్జ్ : న్యూయార్క్, నీడను గుర్తించండి:4

జనరల్ నాలెడ్జ్

ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్ర ఎక్కడ ఉంది?

నీడను గుర్తించండి



What is Merchant Payment Limit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. 'PSB Manthan' is relating to which of the following?
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc. c) Sea Churning
d) Doubts clarification e) None of these

2. Who are advised to strengthen 'cluster based lending'?
a) insurance companies b) Banks
c) mutual funds d) NBFCs
e) None of these

3. Which is called as (Pure) commodity money economy?
a) where money consists of gold or silver or oxen b) Paper Notes
c) Promissory Notes d) Shares
e) Debentures

4. 'Credit-money economy' consists which of the following?
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b) d) Currency Notes
e) None of these

5. Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above

6. What is the mandatory information required to make an RTGS & NEFT payment?
a) Amount to be remitted.
b) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch e) All the above

7. What is Merchant Payment Limit (MPL)?
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account. c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these

8. Who are the whole-time members In SEBI?
a) MadhabiPuriBuch b) G.Mahalingam
c) Sanjeev Kaushik d) All the above
e) None of these

9. What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these

10. Recenlty Central Government has released the much-required equity capital for which PSBs?
a) BOI : Rs.2,257 Cr b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above

11. Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?
a) 9% b) 5% c) 4%
d) 3% e) 2 %

BANK PO/ CLERKS EXAM SPECIAL

12. Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores e) None of these

13. Which of the following are called as paper - based instruments?
a) Cheque b) Draft c) Both (a) and (b)
d)Share certificates e) None of these

14. In India, the payment and settlement systems are regulated by which act?
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934 d) ID Act
e) None of these

15. Pre-paid payment instruments can be issued in which form?
a) Smart card b) Magnetic stripe card
c) internet accounts d) internet wallets
e) All the above

16. In the government securities market, which are introduced?
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above e) None of these

17. Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA d) SEBI e) None of these

18. Which of the following are credit information companies?
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd. e) All the above


19. What is 'Credit Score'?
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual .
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b) d) Loan limit
e) None of these

20. When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?
a) 2000 b) 2002 c) 1999 d) 2006
e) None of these

21. 'Acquisition' of a company is also called as what?
a) merger b) take over of a company
c) amalgamation d) strategic alliance
e) None of these

22. How many types of mergers (of companies) are there?
a) horizontal mergers
b) vertical mergers c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types

23. Tier- I capital of a bank consists which of the following?
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/



common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital d) All the above
e) None of these

24. How may pillars are there in the 'Basel II based Framework '?
a) 4 b) 2 c) 3 d) 1
e) None of these

25. Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?
a) WB b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF d) ADB e) OECD

26. What are the aims / objectives of the Basel III?
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these

27. Tier - 2 capital includes which of the following?
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above

28. 'Subordinated term debt' includes which of the following?
a) conventional b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above e) None of these

29. 'Guarantees' can be broadly classified into how manytypes?
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these

30. A mutual fund is set up in the form of _______ .
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership e) None of these

31. Apart from its sponsors, a mutual fund will have which of the following?
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above e) None of these

32. What is the main function of an Asset Management Company (AMC)?
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above e) None of these

33. NAV is required to be disclosed by the mutual fund on which basis?
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years e) None of these

34. The aim of 'balanced funds' is to provide _______
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income e) None of these

35. How many 'bancassurance models' are there?
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

7న 'టైమ్' మోడల్ ఎంసెట్

పోటీ పరీక్షల ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్'.. ఎంసెట్‌కు సిద్ధమవుతున్న వారికోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో ఉచిత ఆన్‌లైన్ మోడల్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నది. ఈ ఏడాది నుంచి తెలంగాణ ఎంసెట్ కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదే విధంగా విద్యార్థులు ఈ నెల 8న 'టైమ్' వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. త్వరలో TIME4EAMCET పేరుతో ఒక మొబైల్ యాప్‌ను టైమ్ ప్రారంభించనుంది. ఆన్‌లైన్ మోడల్ ఎంసెట్‌ను రాయాలనుకునే వారు కింద ఇచ్చిన వెబ్ సైట్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=1319

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.

2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
1) సాపేక్ష సిద్ధాంతం
2) న్యూటన్ గమన నియమం
3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం

3. 'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
1) సిద్ధాంతం 2) సత్యం
3) సాధారణీకరణం 4) పరికల్పన

4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
1) రుగ్వేదం 2) యజుర్వేదం
3) అధర్వణ వేదం 4) సామవేదం

5. π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియ జేసిన శాస్త్రవేత్త?
1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్

6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
4) బ్రౌనియన్ నియమం

7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
1) ఔపయోగిక విలువ
2) వృత్తి విలువ
3) సౌందర్య విలువ
4) ఉత్తేజాన్ని కలిగించే విలువ

8. సెక్స్‌టంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు
1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం

9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
1) పరిశీలన 2) హస్తలాఘవ
3) నివేదన 4) చిత్ర లేఖన

10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
1) విశ్లేషణ 2) సంశ్లేషణ
3) అభిరుచి 4) వినియోగం

11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘణపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
1) జ్ఞానం 2) వినియోగం
3) నైపుణ్యం 4) అవగాహన

12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
1) ల్యూటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్

13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి

14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
3) సాపేక్ష సిద్ధాంతం
4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు

15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
2) తక్షణ పునశ్చరణ సూత్రం
3) స్వీయగమన సూత్రం
4) విద్యార్థి పరీక్షా సూత్రం

16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
1) లక్ష్యాత్మక పరిశీలన
2) తరగతి కాలం
3) పాఠ్యాంశ నిడివి
4) తరగతి పరిమాణం

17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
1) సింహావలోకనం 2) ప్రదర్శన
3) సామాన్యీకరణం 4) నియోజనం

18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట

టెట్ / డిఎస్సీ
ప్రత్యేకం



4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం

19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు

20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
1) పోస్టర్ 2) డయేరియా
3) మాక్ అప్ 4) రికార్డింగ్

21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
1) చార్ట్ 2) చిత్రం
3) నిజవస్తువు 4) నమూనా

22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు

23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్

24. రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
3) అయస్కాంత ధృవాల నియమం
4) అయస్కాంత బలరేఖలు

25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
1) కన్నింగ్ హోమ్ 2) సామ్యూల్
3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టి అండ్ అల్బెర్టి

26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?
1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం

27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం

28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
1) యురేకా 2) శాస్త్ర కేరళం
3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త

29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
1) రూపన 2) సంకలన
3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్దిష్టత

30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
4) బహుళైచ్చిక ప్రశ్నలు

31. పరిపుచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు

32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
1) బయోగ్యాస్---------శక్తి వనరు
2) -------------తరగని శక్తి వనరు
3) -----------గ్యాస్------శక్తి------
4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పాటిస్తుంది
1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
4) కాలగమనంలో మార్పులు చెందవు

34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
1) గ్రీసు 2) ఈజిప్టు
3) ఇంగ్లాండ్ 4) ఇండియా

35. 'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
1) నైతిక 2) బౌద్ధిక
3) సాంస్కృతిక
4) వృత్తిపరమైన



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
1) సాకెట్ 2) జాక్సన్
3) ల్యూటన్ 4) ఆర్నెల్

37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
1) సాధారణీకరించును
2) సరైన ప్రయోగ విధానం సూచించును
3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును

38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
1) అధ్యయన 2) అన్వేషణ
3) పరిశీలన 4) సృజనాత్మకత

39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ

40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
3) బహుమానం
4) మాటల ద్వారా ప్రశంసించడం

41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్



వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరు తోంది.

పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్

అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)
వయోపరిమితి: 28 సంవత్సరాలు
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20
హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23
రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4
వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు

అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 19
చిరునామా: The Director / Head of Institute
National Power Training Institute,
Southern Region, Block-14 Neyveli- 607 803,
Tamilnadu.

నా సినిమాలో.. సందేశం ఉంటుంది

ప్రభాస్ మిర్చి సూపర్‌హిట్.. ఈ సినిమా కథ, మాటలు, దర్శకత్వం వహించింది కొరటాల శివ. మొదటి సినిమాకే గుంటూరు మిర్చి ఘాటు చూపించారు. ఆ వెంటనే మహేష్‌బాబు.. శ్రీమంతుడు.. సూపర్, డూపర్ హిట్.. ఇక మూడో సినిమా జూనియర్ ఎన్టీఆర్.. జనతా గ్యారేజ్ బ్లాక్ బస్టర్.. వరుసగా మూడు సినిమాలతో ముగ్గురు హీరోల ఇమేజ్ అమాంతం పెంచేసిన కొరటాల స్వస్థలం పెదకాకాని. తన బాల్యమిత్రులను, కుటుంబ సభ్యులను కలుసుకునేందుకు స్వగ్రామం విచ్చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన్ను 'ఆంధ్రజ్యోతి' కలిసింది. హ్యాట్రిక్ డైరెక్టర్ తన ప్రస్థానాన్ని చెప్పుకొచ్చారిలా...



- చిన్నప్పటి నుంచి అదే ధ్యాస
- పోసాని కృష్ణమురళి వద్ద పనిచేశా
- తాతయ్య కమ్యూనిస్టు నేత
- ఆంధ్రజ్యోతితో కొరటాల శివ

ఆంధ్రజ్యోతి తో అతిథి



బాల్యమిత్రులతో సినీదర్శకుడు కొరటాల శివ

మా సొంతూరు పెదకాకాని. నాన్న (కొరటాల మోహనరావు) పెదకాకాని పంచాయతీ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పనిచేశారు. ఆయన మరణానంతరం అమ్మ (సుమతిదేవి) కూడా పంచాయతీరాజ్ శాఖలో ఉద్యోగం చేశారు. వెనిగండ్ల పంచాయతీ కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. నా బాల్యం స్వగ్రామం పెదకాకాని, గుంటూరులో గడిచింది. ఇంటర్‌మీడియట్ వరకు గుంటూరులో చదివి తరువాత బళ్లారిలో బీటెక్ చేశా. చిన్నప్పటి నుంచి కూడా సినిమాలంటే అమితమైన ఇష్టం ఉండేది. సినిమాలకు మంచి కథలు రాయాలని ఆసక్తి ఉండేది. చిన్నప్పుడు అమ్మానాన్నలతో కలిసి సినిమాలకు వెళుతుండేవాడ్ని. ఎప్పటికైనా మంచి కథలు రాసి సినీ రచయితగా గుర్తింపు పొందాలని, దర్శకుడిగానూ రాణించాలనే కోర్కె ఉండేది. అందుకే బీటెక్ పూర్తిచేయగానే 1997లో సినీపరిశ్రమలో అడుగుపెట్టా. నా మేనత్త కొడుకు పోసాని కృష్ణమురళి వద్ద అసిస్టెంట్ రైటర్‌గా చేరి ఐదు సంవత్సరాలు పనిచేశా. స్టోరీ రైటింగ్, స్క్రిప్ట్ రైటింగ్ నేర్చుకున్నా. 2002లో కోరైటర్‌తో కలిసి గర్ల్‌ఫ్రెండ్‌కు రచయితగా పనిచేశా. భద్ర సినిమాకు రచయితగా పనిచేశా. ఆ తర్వాత మున్నా, బృందావనం, ఊసరవెల్లి సినిమాలకు కోరైటర్‌గా పనిచేశా. 2007లో వచ్చిన ఒక్కడున్నాడు సినిమాకు మాటలు రాశా. 2010లో వచ్చిన సింహాకు రచయితగా పనిచేశా.

హ్యాట్రిక్...

కథ, మాటలు, దర్శకత్వం వహించిన తొలిసినిమా.. ప్రభాస్ మిర్చి. 2013లో విడుదలైన మిర్చి సినిమాతో ప్రత్యేక గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత కథ, మాటలు, దర్శకత్వం వహించిన మహేష్‌బాబు... శ్రీమంతుడు (2015), మూడో సినిమా జూనియర్ ఎన్టీఆర్... జనతాగ్యారేజ్ (2016) బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. ఈ మూడు సినిమాలు నాకెంతో సంతృప్తినిచ్చాయి. ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. ప్రస్తుతం నాలుగో సినిమా మళ్లీ మహేష్‌బాబుతో తీస్తున్నా. ఈ సినిమాలోనూ హాస్యం, కమర్షియల్, కొత్తదనంతోపాటు అనేక అంశాలను కలబోసి మంచి సందేశాత్మక చిత్రంగా మలుస్తున్నా. ఈ చిత్రాన్ని కూడా ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉంది.

కమర్షియల్, కొత్తదనం ఉండాలి

ప్రస్తుత సమాజంలో అన్నివర్గాల ప్రజలు సినిమాను ఆదరించాలంటే కమర్షియల్ ఎలిమెంట్స్‌తోపాటు కొత్తదనం కూడా ఉండాలి. నేను దర్శకత్వం వహించిన మూడు సినిమాల్లో కొత్తదనాన్ని ప్రేక్షకులకు అందించా. ప్రతి సినిమాలో సామాజిక అంశాలతో కూడిన మంచి సందేశం ఉండాలనేదే నా లక్ష్యం. ఆ దిశగానే మున్ముందు సినిమాలు ఉంటాయి.

ఖాళీ సమయంలో పుస్తకాలు చదువుతా..

చిన్నప్పటి నుంచి పుస్తకాలు ఎక్కువగా చదువుతుండేవాడిని, మంచి మంచి రచనలను నోట్ చేసుకొని వాటిని అనేక పర్యాయాలు పరిశీలిస్తుండేవాడిని. ఇప్పుడు కూడా షూటింగ్ లేని సమయంలో పుస్తకాలు చదవడం, రాయడం అంటే నాకు ఇష్టం.

– గుంటూరు (కార్పొరేషన్)

తాతయ్య కమ్యూనిస్టు నాయకుడు

మా తాతయ్య కొరటాల సాంబయ్య సీపీఎంలో పనిచేశారు. ఆయనకు పెదకాకాని, పరిసర ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా పేరు గడించారు. నాన్న ఉద్యోగరీత్యా పెదకాకానిలో స్థిరపడి పంచాయతీ కార్యనిర్వహణాధికారిగా పనిచేశారు. మా అన్నయ్య రవీంద్రనాథ్ ప్రస్తుతం పెదకాకాని మండలం నంబూరు పంచాయతీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు.

అమెరికాలో విద్యాభ్యాసానికి..
ఎస్ఆర్ఎం విద్యార్థుల ఎంపిక

మంగళగిరి రూరల్, జనవరి 4: అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ క్యాలిఫోర్నియా, బర్క్లీలో వ్యాపార నిర్వహణ, అభివృద్ధి కోర్సును అభ్యసించడానికి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ఏపీ అమరావతికి చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికై విద్యాభ్యాసానికి వెళ్ళారని విశ్వవిద్యాలయం ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ డి.నారాయణరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రెండు విశ్వవిద్యాలయాల మధ్య కుదిరిన విద్యార్థుల పరస్పర బదిలీ అవగాహన ఒప్పందం మేరకు తమ సంస్థకు చెందిన ఐదుగురు విద్యార్థులు తుహిం సర్కార్, ఆయుసి బిస్వాన్, వత్సల్ రాథోడ్, పుష్యమిత్రి, అభిరామి రవిశంకర్ లను యూనివర్సిటీ ఆఫ్ క్యాలిఫోర్నియా , బర్కీ ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ యూనివర్సిటీలో తమ విద్యార్థులు విద్యను అభ్యసించడానికి ఒక్కో విద్యార్థికి 20 వేల అమెరికన్ డాలర్లు (సుమారు 3 లక్షలు) ఆర్థిక సహాయాన్ని తమ సంస్థ అందజేస్తున్నట్లు నారాయణరావు తెలిపారు. విద్యార్థులు ఈ నెల నుంచి మే నెల వరకూ ఒక సెమిస్టర్‌లో అక్కడే విశ్వవిద్యాలయంలో వారు తమ విద్యాభ్యాసం కొనసాగించేందుకు పయనమై వెళ్ళారన్నారు. ఏపీ రాజధాని పరిధిలో కొత్త వ్యాపార సంస్థలను నెలకొల్పే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో తమ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఉన్నతస్థాయి వ్యాపార నిర్వహణ - అభివృద్ధి సంస్థను రూ.10 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్నట్లు నారాయణరావు తెలిపారు.

ప్రాచీన సాహిత్య విలువలు స్ఫూర్తిదాయకం

- వాటిని నేటి తరానికి అందించాలి
- వీవీఐటీ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్

గుంటూరు(సాంస్కృతికం), జనవరి 4: విద్యాసంస్థల్లో సాహిత్య సదస్సులు నిర్వహించడం వలన విద్యార్థుల్లో సాహిత్యాభిలాష కలుగుతుందని వీవీఐటీ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ అన్నారు. గుంటూరు వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అజో విభో కందాళం ఫౌండేషన్, సంస్కృతి సంయుక్తాధ్వర్యంలో ఫౌండేషన్ రజతోత్సవాల సందర్భంగా గురువారం నాటిక పోటీల ప్రారంభోత్సవం, నాటికల పుస్తకావిష్కరణ సభ జరిగింది. సభకు సంస్కృతి అధ్యక్షుడు పిన్నమనేని మృత్యుంజయరావు అధ్యక్షత వహించారు. ప్రతిభా వైజయంతి పుస్తకాన్ని ఆవిష్కరించిన వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రాచీన సాహిత్యం విలువలను నేటి తరానికి అందజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సాహిత్య సదస్సు నిర్వహించడం వలన విద్యార్థుల్లో భాషపై అభిమానం పెరుగుతుందన్నారు. నాటికల పుస్తకాన్ని ఆవిష్కరించిన వివేకా సర్వీస్ సొసైటీ అధ్యక్షులు అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ అజో విభో కందాళం ఫౌండేషన్ సాహిత్య, నాటక రంగాలకు చేస్తున్న కృషిని ప్రశంసించారు. సభలో రంగస్థల నటుడు, దర్శకుడు కరణం సురేష్, సాహితీవేత్త మోదుగుల రవికృష్ణ, ఫౌండేషన్ అధ్యక్షులు ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ, సంస్కృతి వ్యవస్థాపకులు సర్రాజు బాలచందర్, సినీ నటుడు పోలాప్రగడ జనార్థనరావు(జెన్నీ), రోవెన్ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర ఆచార్యులు డాక్టర్ కందాళం రామానుజాచార్యులు తదితరులు రంగస్థల నటుడు, దర్శకుడు డాక్టర్ డిఎస్ఎన్ మూర్తిని, రంగస్థల నటుడు శనివారపు నరసింహారెడ్డి (జ్యోత్స్న)లను రంగస్థల సేవా మూర్తి జీవితకాల సాధన పురస్కారంతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రదర్శించిన నాటికలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాంజలి ప్రగతి నగర్ హైదరాబాద్‌వారు అనంతానంతం నాటికను ప్రదర్శించారు. బాలగంగాధర్ తిలక్ మూల కథకు ఏ భాస్కరచంద్ర నాటకీకరణ చేయగా బొల్లా రాధాకృష్ణ దర్శకత్వం వహించారు. రెండో ప్రదర్శనగా స్నేహా ఆర్ట్స్ వింజనంపాడు వారు భూమి దుఃఖం నాటికను ప్రదర్శించారు. రామా చంద్రమౌళి మూలకథకు జీవీఆర్ శర్మ నాటకీకరణ చేయగా ఏపూరి హరిబాబు దర్శకత్వం వహించారు.



అనంతానంతం నాటికలోని సన్నివేశాలు



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వాసిరెడ్డి విద్యాసాగర్, అంబటి మురళీకృష్ణ, ఆచార్య అప్పాజోస్యుల, బాలచందర్ తదితరులు

వార్తలు

పరిశుభ్రతకు.. స్వచ్ఛతకు

రూ.కోటి బహుమతి

- నగరంలో స్వచ్ఛ వార్డుల పోటీలు
- ద్వితీయ అరకోటి.. తృతీయ పాతిక లక్షలు
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ వీసీ సీఎల్ వెంకట్రావు

గుంటూరు (కార్పొరేషన్), జనవరి 4 : నగరంలో త్వరలో స్వచ్ఛ వార్డుల పోటీలను నిర్వహించి ఆయా పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వార్డులకు బహుమతులను ఇవ్వనున్నట్లు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ వైస్ చైర్మన్, గుంటూరు తూర్పు నియోజకవర్గ నోడల్ ఆఫీసర్ డాక్టర్ సీఎల్ వెంకట్రావు తెలిపారు. గురువారం 22వ డివిజన్‌లో నిర్వహించిన జన్మభూమి సభలో వెంకట్రావు మాట్లాడారు. నగరంలోని 52 వార్డుల్లో పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛతపై ఈ పోటీ నిర్వహిస్తామన్నారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన వార్డును గోల్డెన్ వార్డుగా ప్రకటించి రూ.కోటిని కేటాయించారు. ద్వితీయ స్థానంలో నిలిస్తే సిల్వర్ వార్డుగా ప్రకటించి రూ.50లక్షలు కేటాయించనున్నారు. తృతీయ స్థానంలో వస్తే కాపర్ వార్డుగా ప్రకటించి రూ.25 లక్షలు కేటాయించనున్నారు. ఆయా నిధులను వార్డుల అభివృద్ధి పనులకు వినియోగించనున్నట్లు తెలిపారు. అధికారులకు కూడా వార్డుల శుభ్రతపై పోటీ నిర్వహించనున్నట్లు వెంకట్రావు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ అనురాధ మాట్లాడుతూ గోల్డెన్, సిల్వర్, కాపర్ వార్డులుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ అవార్డులను ఎంపిక చేసి నగదు పురస్కారాలు ఇస్తారన్నారు. ప్రజలు, అధికారులంతా వార్డులను, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఈ సందర్భంగా కోరారు.

15 సంవత్సరాల తర్వాత...

ఫుడ్ సైన్స్, టెక్నాలజీ కళాశాలగా

నామకరణ

బాపట్ల, జనవరి 4: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహిస్తున్న బాపట్ల ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాలకు ఫుడ్‌సైన్స్, టెక్నాలజీ కళాశాలగా నామకరణ చేయటానికి దశాబ్దంన్నర కాలం పట్టింది. జీబీసీ రోడ్డులోని గుంటూరు ఆర్‌వోబీ వద్ద గల ఈ కళాశాలను తొలుత గృహవిజ్ఞాన శాస్త్ర కళాశాలగా 1985లో ప్రారంభించారు. భవన నిర్మాణం ఏర్పాటు చేసి 1988లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు చేతులమీదగా ప్రారంభించారు. అయితే గృహ విజ్ఞాన శాస్త్ర కళాశాలను 2002లో నిలిపివేశారు. 2003 నుంచి ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాలగా ఏర్పాటు చేసి ఇంజనీరింగ్ విద్యను అందిస్తూ వచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న ఈ కళాశాలలో ఆహార విజ్ఞాన సాంకేతిక విద్య అందించేందుకు అనుమతి మాత్రం ఇచ్చారు. అయితే కళాశాలకు ఫుడ్ సైన్స్, టెక్నాలజీ కళాశాలగా నామకరణ చేయటం మరిచారు. ప్రతిపాదనలు చేసినప్పటికి అవి మరుగునపడ్డాయి. చివరకు రాష్ట్ర విభజన తర్వాత విశ్వవిద్యాలయం గుంటూరు లాంలో ఏర్పాటుచేసి రికార్డులు పరిశీలిస్తుండగా ఈ విషయం వెలుగు చూసింది. దీంతో ఫుడ్ సైన్స్, టెక్నాలజీ కళాశాలగా మార్చాలని 4వ డీన్స్ కమిటీతోపాటు రిజిస్ట్రార్ సిఫారసు చేశారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

సిటీ ప్లస్

- పోటీ పరీక్షలకు ఉపయోగం
- విద్యార్థుల కోసమూ యాప్స్





జీకే యాప్స్



గుంటూరు, జనవరి 4:

స్మార్ట్ ఫోన్స్ వాడకంలో యాప్స్ కీలకంగా మారాయి. అనేక రకాలైన యాప్స్ ప్రస్తు తం అందుబాటులో ఉన్నాయి. ఇన్‌స్టాల్ చేసుకునే ముందు ఆయా యాప్‌ల గురించి పూర్తిగా తెలుసుకుంటే మంచిది. ఇంటర్నెట్ ద్వారా చదువులు, శిక్షణ తరగతులే అద్భుతం అనుకుంటే ప్రస్తుతం విజ్ఞానార్జనకు అనేక యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. వాటిని వినియోగించుకోవడం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకునే అవకాశం లభిస్తుంది. పుస్తకాలతోనే కాదు స్మార్ట్‌ఫోన్‌తోనూ అన్ని తెలుసుకోవచ్చు. నేర్చుకోవాలనుకునే ప్రతి అంశానికి సంబంధించిన యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. ఏయే యాప్స్ డౌన్‌లోడ్ చేసుకుంటే నాలెడ్జిని పెంచుకోవచ్చుననేది టెక్నాలజీ ఫీచర్‌లో తెలుసుకుందాం..

జీకే ఇండియా..

జీకే ఇండియా అనే యాప్ జనరల్ నాలెడ్జికి సంబంధించిన యాప్. 250కి పైగా పాత పరీక్షా పత్రాలు, జాతీయ స్థాయి పరీక్షలకు అవసరమైన 50 వేలకు పైగా ప్రశ్నలు ప్రతిరోజు అప్‌డేట్ అవుతుంటాయి. యాప్ పూర్తి సమాచారం కోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఇండియాజీకు.నెట్‌లో చూడవచ్చు.

జనరల్ నాలెడ్జ్..



ఇది జీకేకు సంబంధించిన యాప్. ఇందులో 32 వేల ప్రశ్నలు వుంటాయి. ఇది నెట్ కనెక్షన్ ఉంటేనే పనిచేస్తుంది. ఈ యాప్ జనరల్ నాలెడ్జ్‌ను మరింతగా పెంచుకోవడానికి దోహదపడుతుంది. కరెంట్ అఫైర్స్‌కు సంబంధించిన వార్తలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాయి.



జనరల్ నాలెడ్జ్ అండ్ న్యూ కరెంట్ అఫైర్స్

ఈ యాప్ ద్వారా ప్రతిరోజు 52 వేలకు పైగా ప్రశ్నలు, జవాబులు అప్‌డేట్ అవుతుంటాయి. జాతీయ స్థాయిలో నిర్వహించే ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, పీవో వంటి అనేక పోటీ పరీక్షలతో పాటు డిఫెన్స్, బ్యాంకింగ్ రంగాలకు అవసరమైన అన్ని రకాల పరీక్షలకు ఈ యాప్ ద్వారా శిక్షణ పొందవచ్చును. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే జీఆర్ఈ, ఎస్ఏటీ, టోఫెల్, జీమ్యాట్ వంటి పరీక్షలకు అవసరమైన పదజాలాన్ని వర్డ్ లెర్నర్ ద్వారా నేర్చుకునే అవకాశం వుంది. ఆంగ్ల భాషా నైపుణ్యం మెరుగుపర్చుకోవడానికి అవసరమైన క్విజ్ వంటివి ఉన్నాయి.



కరెంట్ అఫైర్స్ క్విజ్, ఆప్టిట్యూడ్ టెస్ట్ ప్రిపరేషన్



ఈ యాప్స్ మెదడుకు పనిచెబుతాయి. జీకే, ఆప్టిట్యూడ్ టెస్ట్‌కు సంబంధించిన యాప్‌లు. పలు అంశాలపైన ప్రశ్నలు డిఫెరెంట్ కేటగిరీల్లో సెలక్ట్ చేసుకునే అవకాశం ఉంది.



ఎడ్యుకేషనల్ యాప్స్...బెస్ట్ యాప్ బైజు

స్మార్ట్ ఫోన్లలో యాప్స్ అందుబాటులోకి వచ్చిన తర్వాత లైఫ్ స్టయిల్‌లో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రతి అవసరానికి ఒక్కో యాప్ సృష్టించబడుతుంది. ఇవి మనిషి జీవనశైలిని మరింత సుఖవంతం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థుల కోసం రకరకాల ఎడ్యుకేషనల్ యాప్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిలో ఉత్తమ ఎడ్యుకేషన్ యాప్ బైజు.. ముందుగా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్టర్ చేసుకుంటే ఉచిత ట్రయల్ వెర్షన్ లభిస్తుంది. యాప్ నచ్చినట్లయితే సబ్‌స్క్రిప్షన్ తీసుకోవచ్చు. దేశీయంగా అనేక ప్రాంతాల్లోని స్థానిక భాషల్లోనే కంటెంట్ కనిపించడం విశేషం. దీంతో పాటు ఇటీవల పేరెంట్ యాప్‌ను అందుబాటులోకి వచ్చింది. దీని ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లల పనితనాన్ని చెక్ చేసుకునే అవకాశం వుంటుంది. ఈ యాప్‌లో విద్యార్థులు తమకు కావల్సిన కోర్సును సెలక్ట్ చేసుకుని పరీక్షలకు సన్నద్ధం కావచ్చు. సబ్జక్టును బట్టి పూర్తి సిలబస్‌ను కవర్ చేస్తుంది. కేవలం పరీక్షల ప్రాతిపదికన కాకుండా సబ్జక్టును అవగాహన చేసుకునేందుకు అవసరమయ్యే విధంగా పాఠాలను కవర్ చేస్తుంది. నీట్, జేఈఈ వంటి పరీక్షలకు హాజరయ్యేవారి కోసం సబ్జక్టును ఎనలైజ్ చేస్తూ అత్యుత్తమమైన ప్రిపరేషన్‌కు అవకాశం కలిస్తుంది. సాధారణ పరిజ్ఞానం వున్న విద్యార్థులు సైతం అర్థం చేసుకునే విధంగా వీడియో పాఠాలను రూపొందించారు. 7 నుంచి 10వ తరగతి విద్యార్థులకు క్యాట్, యూపీఎస్సీ పరీక్షల్లో వచ్చే మాదిరి ప్రశ్నలను ఇస్తారు. ఈ యాప్ ప్రతి చాప్టర్‌కు మాక్ టెస్ట్ నిర్వహిస్తుంది. జేఈఈ, నీట్ పరీక్షల ఆధారంగా ప్రశ్నలుంటాయి. ఈజీ, డిఫికల్ట్ వంటి రకారకాల స్టేజ్‌లలో పరీక్షలు వుంటాయి. విద్యార్థులు తమకు నచ్చిన స్టేజ్‌ను ఎంపిక చేసుకుని పరీక్ష రాయవచ్చు. 10+2 విద్యార్థులకు ఈ పరీక్షలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. విద్యార్థులు తమ సామర్థ్యాన్ని అంచనా వేసుకోవడానికి ఈ యాప్ చాలా ఉపయోగకరంగా వుంటుంది. ప్రిపరేషన్ తమ టార్గెట్‌ను రీచ్ అయ్యేలా ఉందో లేదో సరిచూసుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి వారి అవగాహన శక్తిని బట్టి వారికి అనువైన లెర్నింగ్ మెథడ్స్‌ను నిర్ణయించుకునే సదుపాయాన్ని బైజు యాప్ కల్పిస్తుంది. 'ఐ ప్రొఫ్ బడ్డీ' ఇది కోర్సు లాంటి యాప్ ఇందులో సుమారు 35 వేల కోర్సులున్నాయి. అన్నిరకాల సబ్జక్టులకు సంబంధించిన సమాచారం లభిస్తుంది.

ఫిబ్రవరి 7, 8 తేదీల్లో టాలెంటియా

- వివా స్కూల్ డైరెక్టర్ రవిశంకర్
- వచ్చే నెల 7 వరకు రిజిస్ట్రేషన్‌కు అవకాశం

గుంటూరు (పాతగుంటూరు), జనవరి 4: పాఠశాల విద్యార్థుల కోసం ఫిబ్రవరి 7, 8 తేదీల్లో టాలెంటియా ప్రోగ్రామ్‌ను పెదకాకాని మండలం నంబూరులోని వివా స్కూల్ లో నిర్వహిస్తున్నట్లు ఆ స్కూల్ డైరెక్టర్ రవిశంకర్ తెలిపారు. గురువారం కొరిటెపాటు రింగురోడ్డులోని ఓ హోటల్‌లో వివిధ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు. తద్వారా విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గడమే కాకుండా, వారిలో ఉన్న టాలెంట్ మెరుగుపడుతుంద న్నారు. తల్లిదండ్రులు ఇటువంటి కార్యక్రమాలకు పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. టి.పవన్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఇంజనీరింగ్ కాలేజీల్లో నిర్వహించేవారమని, ఫెస్ట్ అండ్ ఫియస్టా ఆధ్వర్యంలో మెట్టమొదటగా పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ టాలెంటియా ప్రోగ్రామ్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంద న్నారు. తమ తమ స్కూల్స్‌లోనే జనవరి 4 నుంచి ఫిబ్రవరి 7 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. రెండు రోజుల కార్యక్రమంలో విదార్థులకు ఇండోర్, అవుట్ డోర్ గేమ్స్, ఆర్ట్ అండ్ లిటరేచర్ డ్రాయింగ్, పెయింటింగ్, ఎస్సే రైటింగ్, క్విజ్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు డ్యాన్స్, పాటలు, స్కిట్, డ్రామా , కీబోర్డు వంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. మరిన్ని వివరాలకు సెల్ నం: 98854 26616లో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజని, ఇండియన్ స్ప్రింగ్స్ రాఘవేంద్ర, విజ్ఞాన్ స్కూల్ దమయంతి, భాష్యం జోనల్ ఇన్‌చార్జి శివ, ఎం. రాజేష్, అరవింద్, హేమంత్, పి అమూల్య, నవ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వివా స్కూల్ డైరెక్టర్ రవిశంకర్ తదితరులు

మన్నవను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రావి

పెదకాకాని, జనవరి 4: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి మన్నవ సత్యనారాయణను వైసీపీ గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ పరామర్శించారు. గురువారం గుంటూరులోని మన్నవ సత్యం నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పలువురు రావి వెంకటరమణ వెంట ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

టీడీపీ సభల్లా.. జన్మభూమి కార్యక్రమాలు

• మాజీ ఎమ్మెల్యే రావి

పెదకాకాని, జనవరి 4: రాష్ట్రంలో జరుగుతున్న జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ నాయకుల సభల్లా మారిపోయాయని వైసీపీ గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు రావి వెంకటరమణ ఆరోపించారు. గురువారం ఆయన పెదకాకానిలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ జన్మభూమి సభల సాక్షిగా అధికారులే ప్రొటోకాల్ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని తెలిపారు. మండలంలో జరిగే జన్మభూమి సభల్లో ఎటువంటి పదవులు లేని టీడీపీ కార్యకర్తలు దర్జాగా వేదికపై కూర్చుంటున్నారని విమర్శించారు. ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైనవారు అవమానంగా గురవుతున్నారన్నారు. అధికారులు స్పందించి సభల్లో స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు షేక్ నజీర్, మామిళ్ళపల్లి అనిల్, పెండ్యాల సురేష్, రాఘవ, బాసిత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రాయపూడిలో జన్మభూమి

తుళ్లూరు: మండల పరిధిలోని రాయపూడి, ఉద్దండ్రాయునిపాలెం గ్రామాలలో ఉదయం 9 గంటల నుంచి జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు జరుగుతాయని అధికారులు పేర్కొన్నారు. సమస్యలను జన్మభూమి సభలలో అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

ప్రతి ఒక్కరూ సేవాభావంతో ఉండాలి

• ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

తాడికొండ, జనవరి 4: సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా భావంతో ఉండాలని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. గురువారం కంతేరు గ్రామంలో విజయా బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామీణ ఆరోగ్య కేంద్రం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విజయా బ్యాంకు చొరవతో పేదలకు సేవ చేసేందుకు ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి వైద్య సేవలతో పాటు ఉచిత మందులు పంపిణీ చేయటం అభినందనీయమన్నారు. విజయా బ్యాంకు డీజీఎం పోలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు, పారిశ్రామిక వర్గాలకు తమ బ్యాంకు ఎంతో ప్రోత్సాహం ఇస్తుందన్నారు. గ్రామంలో వారానికి 4 రోజుల పాటు వైద్య సేవలు అందిస్తుందన్నారు. ఈ సేవలు వారంలో 6 రోజులు పెంచాలని గ్రామస్థులు బ్యాంకు అధికారులను కోరగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

సర్పంచ్ తోకల శ్రీలత అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ షేక్ రిజ్వానా, డీసీసీబీ డైరెక్టర్ వానిరెడ్డి జయరామయ్య, ఉప సర్పంచ్ జెట్టి బ్రహ్మనాయుడు, విజయాబ్యాంకు మేనేజర్ వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్

రాష్ట్రాభివృద్ధికి సీఎం నిరంతర కృషి

• జడ్పీ వైస్ చైర్మన్ వడ్లమూడి


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ వైస్ చైర్మన్ వడ్లమూడి పూర్ణ చంద్రరావు

తాడికొండ, జనవరి 4: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్ళటానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని జడ్పీ వైస్‌చైర్మన్ వడ్లమూడి పూర్ణచంద్రరావు అన్నారు. గురువారం బేజాత్పురంలో నిర్వహించిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ప్రసంగించారు. గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా పింఛన్లు, రేషన్ కార్డులను ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని తెలిపారు. ప్రతి కుటుంబం సొంత ఇంటిలో ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పార్టీలకతీతంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అమలుచేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో డీసీవో ఎన్. రాధికామాధవి, తహసీల్దార్ అనిల్‌కుమార్, సర్పంచ్ జెల్లీ కుమారి, ఉపసర్పంచ్ వడ్లమూడి శ్రీనివాసరావు, గ్రామపార్టీ అధ్యక్షుడు వడ్లమూడి సుధీర్, ఈవోపీఆర్‌డీ జి.హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ముక్కామలలో...

ముక్కామల గ్రామంలో ఎంపీడీవో నరేంద్ర అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక పాఠశాలలో మంచినీటి సౌకర్యం లేదని ఉపాధ్యాయులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రోడ్లు కూడా సరిగాలేవని, ఆర్టీసీ బస్సు సమయపాలన పాటించడం లేదని తెలిపారు. త్వరలోనే సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.

విద్వాన్ గోగినేని కనకయ్య
సేవలు మరువలేనివి

తెలుగు పండిత కళాశాల ప్రిన్సిపాల్


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రిన్సిపాల్ గోపీచంద్, హనుమంతరావు, నాగేశ్వరరావు

తాడికొండ, జనవరి 4: విద్వాన్ గోగినేని కనకయ్య విద్యారంగానికి చేసిన సేవలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని తెలుగు పండిత కళాశాల ప్రిన్సిపాల్ పోలిమెట్ల గోపీచంద్ అన్నారు. కనకయ్య 102వ జయంతి ఉత్సవాలు గురువారం తాడికొండ విద్యాసంస్థల్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతమైన తాడికొండలో అనేక విద్యాసంస్థలను స్థాపించి ఎంతో మందికి చదువుకునే అవకాశాన్ని కల్పించారన్నారు. తొలుత కనకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎస్‌వీవీ హైస్కూల్‌లో కనకయ్య చిత్రపటం వద్ద పూలు ఉంచి అధ్యాపకులు, విద్యార్థులు శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కే నాగేశ్వరరావు, వై వీరహనుమంతరావు, టి మల్లేశ్వరరావు, ఐ నరసింహారావు, జి రంగారావు, జి ధర్మారావు తదితరుల పాల్గొన్నారు.


చంద్రన్న కానుకను పంపిణీ చేస్తున్న జేఆర్ పుష్పరాజు

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

• జేఆర్ పుష్పరాజు

పెదకాకాని, జనవరి 4: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని మాజీ మంత్రి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ జేఆర్ పుష్పరాజు అన్నారు. గురువారం పెదకాకానిలోని రేషన్ షాపులను ఆయన తనిఖీచేసి చంద్రన్న కానుకను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుష్పరాజు మాట్లాడుతూ జన్మభూమి- మా ఊరు పేరిట అధికారులను ప్రజల వద్దకు పంపించి సంక్షేమ పథకాలను నేరుగా అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోయపాటి వెంకటరమణ, దర్సి భాస్కరరావు, తెలుగు మహిళ జిల్లా కార్యదర్శి మలినేని రుక్మిణి, తెలుగు యువత నాయకుడు వలివేటి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కర్లపూడిలో...

అమరావతి, జనవరి 4: రాష్ట్రప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న జన్మభూమి- మా ఊరు కార్యక్రమం లక్ష్యాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు నెరవేర్చాలని ఎంపీపీ నంబూరి చిట్టెమ్మ అన్నారు. గురువారం కర్లపూడిలో జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. ఎంపీపీ చిట్టెమ్మ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కర్లపూడి గ్రామంలో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమ తీరును కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్, జన్మభూమి కార్యక్రమ ప్రత్యేక అధికారి గంధం చంద్రుడు పరిశీలించారు.

'మహిళల ఆర్థికాభివృద్ధికి టీడీపీ చేయూత'



వెలగపూడి జన్మభూమి సభలో ప్రసంగిస్తున్న జడ్పీటీసీ బెజవాడ నరేంద్రబాబు, పక్కన ఎంపీపీ పద్మలత

తుళ్లూరు (వెలగపూడి), జనవరి 4: మహిళలకు ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నది టీడీపీ ప్రభుత్వమేనని జడ్పీటీసీ బెజవాడ నరేంద్రబాబు, ఎంపీపీ పద్మలత పేర్కొన్నారు. గురువారం వెలగపూడిలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. నూతనంగా మంజూరైన 22 రేషన్ కార్డుల్లో నలుగురికి జన్మభూమి కార్యక్రమంలో అందజేశారు. 62 మంది పింఛన్లకు దరఖాస్తు చేసుకుంటే, మంజూరైన 20 పింఛన్లను, స్కాలర్ షిప్‌లను పంపిణీ చేశారు.

రైతులకు ఇచ్చిన ప్లాట్లలో ఎన్నో టన్నుల బరువు ఉన్న వేస్ట్ పిల్లర్లను పడేస్తున్నారని వాటిని రైతులు తొలగించుకోవాలంటే సాధ్యమయ్యే పనికాదని స్థానిక రైతు ఇడుపులపాటి సీతారామయ్య ఫిర్యాదు చేశారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగు కోసం చర్యలు తీసుకోవాలని స్థానికుడు జొన్నలగడ్డ కిషోర్ కోరారు. వెలగపూడి రెవెన్యూలో నిర్మించిన సచివాలయం నుంచి ట్యాక్స్ రూపేణా పంచాయతీకి వచ్చే ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి ఖర్చుచేస్తే బాగుంటుందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. డీపీవో నుంచి నోటీసులు జారీచేసి ఆ ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో వివరణ ఇచ్చారు. ఎంపీడీవో మోహన్‌రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ నాగేంద్రకుమార్, ఆర్ఐ ప్రసాద్, సీఆర్‌డీఏ డిప్యూటీ కలెక్టర్ కేఈ సాధన, సామాజిక అధికారి బొర్రా శ్రీనివాసరావు, ఎంపీటీసీ బాణవత్ లక్ష్మీ, హౌసింగ్ ఏఈ పాషా, వెలుగు ఏపీఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శాఖమూరులో...

శాఖమూరులో తహసీల్దార్ పూర్ణచంద్రరావు నేతృత్వంలో జన్మభూమి మన ఊరు కార్యక్రమం గురువారం జరిగింది. రాజధాని ప్రజలకు అందజేసిన ఉచిత వైద్య కార్డుల వలనప్రయోజనం కనబడటం లేదని రైతులు సభలో ఫిర్యాదు చేశారు. నెట్‌వర్క్ హాస్పటల్స్‌కి వెళితే కార్డులు పనిచేయవని డబ్బులు కట్టించుకుంటున్నారని ఫిర్యాదు చేశారు.

వైభవంగా చంద్రశేఖరస్వామి కల్యాణం



పెదకాకాని, జనవరి 4:మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలోని శ్రీగంగా భ్రమరాంబా సమేత శ్రీ చంద్రశేఖరస్వామివారి కల్యాణం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. స్వామివారి 75వ ఆర్ద్ర మహోత్సవాల్లో భాగంగా మూడో రోజు నిర్వహించిన కల్యాణానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

ఉదయం స్వామివారికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. శుక్రవారం స్వామివారికి లక్ష బిల్వార్చన, విష్ణుసహస్ర స్తోత్రపారాయణం, లోక కల్యాణార్థం మట్టి శివలింగానికి మహా రుద్రాభిషేకం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కూరెళ్ల వెంకట చంద్రశేఖరప్రసాదు, ఆర్ద్ర మహోత్సవాల కమిటీ సభ్యులు తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 6, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రకటనలు, బోధన రంగాల వారికి అనుకూలం. చిన్నారుల విషయంలో బాధ్యతను నిర్వర్తిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతములు, చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రయాణాల్లో అసౌకర్యం కలుగుతుంది. వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఉత్సాహం కలిగించే సమాచారం అందుతుంది. సంకల్పం ఫలిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. విద్య, ప్రయాణాలు, కాంట్రాక్టు వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రవాణా, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బహుమతులు అందుకుంటారు. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల్లో నిదానం అవసరం. విలువైన వస్తువులు సేకరిస్తారు. అదనపు అదాయం కోసం చేసే ప్రయత్నాలుఫలిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): ఉద్యోగం, నూతన వ్యాపార విషయాల్లో ప్రోత్సాహకరం. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. పట్టుదలతో పనిచేసి లక్ష్యాలు సాధిస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి. వ్యాపార వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. గృహ రుణాలు మంజూరవుతాయి. సహకార సంఘాలు, కాలనీ సమావేశాల్లో అసౌకర్యం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వేడుకలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ప్రముఖులతో సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. పెద్దల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తిచేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సంకల్పం ఫలిస్తుంది. ఆర్థికపరమైన సమావేశాలు, చర్చల్లో నిరాశ తప్పకపోవచ్చు. దూర ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత వస్తువుల విక్రయంపై దృష్టి సారిస్తారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పెట్టుబడులపై దృష్టి పెడతారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రత్యర్థులపై కన్నేయండి. బృంద కార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. న్యాయ పోరాటాల్లో విజయం దోబూచులాడే అవకాశం ఉంది. దూరంలో ఉన్న బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన శిక్షణకు అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866- 2846729

- **హైదరాబాద్** : *ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)*
- **విశాఖపట్నం** : *ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)*
- **బెంగళూరు** : *ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)*
- **ఢిల్లీ** : *ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)*
- **చెన్నై** : *ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)*
- **తిరుపతి** : *ఉదయం 7:55 (బుధవారం మినహా)*

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 - 9గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 6- 6.30 గంటల మధ్య పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవల వివరాలు (సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం) టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : జనవరి 22, 29, 30 తేదీలు, ఫిబ్రవరి1 నుంచి మార్చి 31 వరకు ఖాళీలు ఉన్నాయి.

ఆర్జిత సేవలు: కల్యాణం, ఊంజల్ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ, విశేషపూజ సేవలకు సంబంధించి మార్చి 6వ తేదీకి శుక్రవారం జారీ చేస్తారు.

కాటేజీలు: ఫిబ్రవరి 14, 15, 16 తేదీలు, ఫిబ్రవరి 27 నుంచి మార్చి 31వరకు ఖాళీలు ఉన్నాయి.

రూ.300 ప్రత్యేక దర్శకం టిక్కెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవాటిక్కెట్లు ఇద్దరికే జారీచేస్తారు. టిక్కెట్ల కోసం వెళ్లే భక్తులు ఆధార్‌కార్డు, టిక్కెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి ఆధార్ కార్డులను తీసుకువెళ్లాలి. సేవా టిక్కెట్లు 60 రోజుల ముందుగా, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు, కాటేజీలు 120 రోజుల ముందు జారీచేస్తారు.

ఈదర్శన్ కౌంటర్‌లు పనిచేయు వేళలు : సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు, ఆదివారం సాయంత్రం 7 గంటల వరకు కేంద్రం పనిచేస్తుంది. ప్రతి మంగళవారం సెలవు.

- చిలకలూరిపేట టౌన్

ముస్లిం, మైనార్టీలకు కంప్యూటర్ శిక్షణ

చిలకలూరిపేట టౌన్, జనవరి 4: ఏపీ ప్రభుత్వ ఉర్దూ అకాడమీ, మైనార్టీ సంక్షేమశాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వం ముస్లిం, మైనార్టీలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నట్లు చిలకలూరిపేట ఉర్దూ అకాడమీ ఇన్‌ఛార్జి షేక్ అఫ్రోజ్ గురువారం తెలిపారు. పట్టణంలోని గుర్రాల చావిడిలో ఉన్న ఊర్దూ అకాడమీలో ఈ శిక్షణ ఉంటుందన్నారు. పదో తరగతి పాసైన ముస్లిం యువతీ యువకులు, విద్యార్థినీ విద్యార్థులు, నిరుద్యోగులు, గృహిణులు ఉచిత శిక్షణకు అర్హులన్నారు. డీసీఏ, డీపీటీ, ఇంటర్నెట్, ఎంఎస్ ఆఫీస్ వర్క్స్, ఫొటోషాప్, ఫొటో క్రియేషన్, అల్బమ్స్, పేజ్ మేకర్, కొరల్ డ్రా, విజిటింగ్ కార్ట్స్, వెడ్డింగ్ కార్డ్స్ క్రియేషన్స్ నేర్పించి శిక్షణ అనంతరం సర్టిఫికెట్ ఇస్తామని చెప్పారు. కోర్సు పూర్తి చేసినవారికి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ముస్లిం, మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు సెల్ నం: 97042 41098, 92931 47622 లలో సంప్రదించాలని సూచించారు.

డిగ్రీ తెలుగు పాఠ్యాంశంగా వటుడు నాటిక

చిలకలూరిపేట, జనవరి 4 : డిఆర్ఎన్ఎస్‌సివిఎస్ కళాశాల తెలుగు రీడర్ డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు రచించిన వటుడు నాటికను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డిగ్రీ మూడవ సెమిస్టర్ తెలుగులో పాఠ్యాంశంగా ఉంచేందుకు నిర్ణయించింది. ఈ మేరకు విశ్వవిద్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. వటుడు నాటిక నంది నాటకోత్సవాలలో ఉత్తమ ద్వితీయ ప్రదర్శనగా నంది పురస్కారాన్ని పొందింది. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన నాటక పరిషత్తులలో ఉత్తమ ప్రదర్శన, రచన బహుమతులను పొందింది. ఈ సందర్భంగా డాక్టర్ సాంబశివరావుకు కళాశాల ప్రిన్సిపాల్ పొట్టి శ్రీరాములు అభినందనలు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి

బ్రాయిలర్ బర్డ్	89.00, 96.00, 106.00
చికెన్ విత్ స్కిన్	172.00
చికెన్ స్కిన్‌లెస్	182.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	86.00
రిటైల్ లైవ్	108.00
విత్‌స్కిన్	157.00
స్కిన్‌లెస్	178.00

జిల్లాలో నేటి వాతావరణం

గుంటూరు, జనవరి 4: జిల్లాలో శుక్రవారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 32 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 13 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 32-13, తెనాలి 32-14, మాచర్ల 32-13, బాపట్ల 31-16, నరసరావుపేట 32-13 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు, జనవరి 4: స్థానిక ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి శుక్రవారం రాత్రి బయల్దేరు దూరప్రాంత సర్వీసుల సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం సెల్ నం: 99590 61597కు సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00- గుంటూరు- కేపీహెచ్‌బీ-గరుడ(ఏసీ)-46, రాత్రి 10.50-గుంటూరు- కేపీహెచ్‌బీ- అమరావతి (ఏసీ)-40, రాత్రి 10.15-గుంటూరు- కేపీహెచ్‌బీ-ఇంద్ర (ఏసీ)-39, రాత్రి 9.45- గుంటూరు-కేపీహెచ్ బీ-ఇంద్ర (ఏసీ)-39, రాత్రి 8.30-గుంటూరు-చెన్నై-సూపర్ లగ్జరీ-34 అని తెలిపారు.

సాగర్‌లో 539.80 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్, జనవరి 4 :నాగార్జునసాగర్ నీటిమట్టం గురువారం నాటికి 539.80 అడుగులు ఉంది. ఇది 187.91 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 2200 క్యూసెక్కులు, కుడికాలువ ద్వారా 9438 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7258 క్యూసెక్కులు, డైవర్షన్ టర్నల్ ద్వారా 10 క్యూసెక్కులు, రివర్స్‌బుల్ పంపు ద్వారా 257, లాసెస్ ద్వారా 184 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 19347 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 2444 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం 869.60 అడుగులు ఉంది. ఇది 139.77 టీఎంసీలకు సమానం.

పులిచింతలలో 5.23 టీఎంసీల నీటి నిల్వ

అచ్చంపేట, జనవరి 4: పులిచింతల ప్రాజెక్టులో గురువారం 5.23 టీఎంసీల నీటినిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఈ జీవీవీ ప్రసాద్ తెలిపారు. ఎగువ నుంచి 198 క్యూసెక్కుల నీరు పులిచింతల ప్రాజెక్టుకు చేరుతుందన్నారు. పులిచింతల వద్ద 2 వేల 107 క్యూసెక్కుల నీటిని దిగువ కృష్ణకు స్లూయిజ్‌ల ద్వారా విడుదల చేస్తున్నామన్నారు.

పశ్చిమ డెల్టాకు 1,016 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, జనవరి 4: కృష్ణాపశ్చిమడెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి 1016 క్యూసెక్కుల నీరు గురువారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 11.3 అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి కొమ్మమూరు కాల్వకు 600 క్యూసెక్కుల నీరు, రేపల్లె కాల్వకు 100 క్యూసెక్కుల నీరు, నిజాంపట్నం కాల్వకు 50 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.

62,063 టిక్కీల మిర్చి విక్రయం

గుంటూరు, జనవరి 4: గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి గురువారం 61,513 మిర్చి టిక్కీలను రైతులు విక్రయానికి తీసుకొచ్చినట్లు యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. యార్డులో నిల్వవున్న వాటితో కలుపుకొని 62,063 టిక్కీలు విక్రయం జరగగా, ఇంకా 4,151 టిక్కీలు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. యార్డులో నాన్ ఏసీ కామన్ వెరైటీలైన నెంబర్. 334కి క్వింటాల్ ధర కనిష్ఠంగా రూ. 2,200, గరిష్ఠంగా రూ. 7,800, నెంబర్. 5కు రూ. 4,000, రూ. 9,000, నెంబర్. 273కి రూ. 4,500, రూ. 9,000, నెంబర్ 341కి రూ. 3,500, రూ. 9,700, సూపర్ 10కి రూ. 6,400, రూ. 6,400 ధర లభించింది. నాన్ ఏసీ స్పెషల్ వెరైటీలైన తేజకు రూ. 4,000, రూ. 10,800, బ్యాడిగికి రూ. 2,500, రూ. 13,000, దేవనూరు డీలక్స్‌కి రూ. 3,000, రూ. 12,000, తెల్లకాయలు రూ. 1000, రూ. 5,000 ధర లభించింది. ఏసీ కామన్ వెరైటీలైన నెంబర్ 334కి రూ. 3,000, రూ. 7,200, నెంబర్. 5కి రూ. 3,500, రూ. 8,800, నెంబర్. 273కి రూ. 5,400,రూ. 6,500, నెంబర్ 341కి రూ. 4,000, రూ. 9,200, సూపర్ 10కి రూ. 6,600, రూ. 6,600 ధర లభించింది. ఏసీ స్పెషల్ వెరైటీలైన తేజకు రూ. 3,500, రూ. 9,200, బ్యాడిగికి రూ. 3,500, రూ. 8,100, దేవనూరు డీలక్స్‌కి రూ. 5,000, రూ. 10,000, తెల్లకాయలకు రూ. 1,500, రూ. 5,000 ధర లభించినట్లు తెలిపారు.

337 బస్తాల పసుపు విక్రయం

దుగ్గిరాల, జనవరి 4: స్థానిక పసుపుమార్కెట్ యార్డులో గురువారం ఈ-నామ్ ద్వారా జరిగిన కొనుగోళ్లలో రైతులు 337 బస్తాల పసుపును వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠధర రూ.2400, గరిష్ఠధర రూ. 6957, మోడల్‌ధర రూ. 6901 పలికాయి. కాయ క్వింటాల్‌కు కనిష్ఠధర రూ.2400, గరిష్ఠధర రూ. 6957, మోడల్‌ధర రూ. 6900 పలికాయి. పలికాయి.

రాయపూడి నిమ్మ మార్కెట్ ధరలు

తుళ్లూరు, జనవరి 4: రాయపూడి నిమ్మకాయల మార్కెట్ గురువారం జరిగిన లావాదేవీలు ఈ విధంగా ఉన్నాయి. పచ్చికాయ, లావురకం టిక్కీ రూ.450నుంచి 500 వరకు ఉంది. పండు కాయ, సన్నరకం రూ.300 నుంచి 400 వరకు ధరలు పలికాయి.

వర్సిటీలో ఓడీఎఫ్ ర్యాలీ


యూనివర్సిటీలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఏఎన్‌యూ, జనవరి 4: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రాంగణంలో గురువారం బహిరంగ మలవిసర్జన రహిత(ఓడీఎఫ్) సమాజం కోసం ర్యాలీ నిర్వహించారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్ ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ వర్సిటీలోని మహాత్మాగాంధీ విగ్రహం నుంచి బయలుదేరి వర్సిటీ ముఖద్వారం వరకు సాగింది. కార్యక్రమంలో సీడీసీ డీన్ ఆచార్య ఎం.కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఆచార్య ప్రమీలా రాణి, సీఎస్ఆర్ కో ఆర్డినేటర్ డాక్టర్ సరస్వతీరాజ్ అయ్యర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.వెంకటరమణ, డాక్టర్ అశోక్‌కుమార్, వికాస నాయకులు రెడ్డి ప్రకాష్, టీఎన్‌టీయూసీ నాయకులు ఎన్.కోటేశ్వరరావు, ఎన్.ఎస్ఎస్, అధ్యాపకులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ రీవాల్యూయేషన్
గడువు పొడిగింపు

ఏఎన్‌యూ: విశ్వవిద్యాలయం పరిధిలో గతేడాది నవంబరులో జరిగిన డిగ్రీ ప్రథమ, తృతీయ, 5వ సెమిస్టర్ పరీక్షల రీవాల్యూయేషన్ పరీక్ష ఫీజు గడువును పొడిగించినట్లు అదనపు పరీక్షల నియంత్రణాధికారి భవనం ఆంజనేయరెడ్డి తెలిపారు. ఈ నెల 8వ తేదీ వరకు ఫీజు గడువును పొడిగించామన్నారు. మార్చిలో జరిగే డిగ్రీ వన్‌టైం ఆపర్చ్యునిటీ పరీక్ష 2009 - 10 బ్యాచ్ విద్యార్థులు హాజరుకావచ్చన్నారు. ఫీజులు తదితర వివరాలను వర్సిటీ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవాలని కోరారు.

మహిళా సాధికారత లక్ష్యం


డ్వాక్రా సంఘాలకు చెక్కు అందజేస్తున్న మంత్రులు సునీత, ఆనందబాబు

- సాధికార మిత్రలతో సంక్షేమ పథకాలు అమలు
- ఉగాదికి చంద్రన్న పెండ్లి కానుక
- ప్రజాసమస్యల పరిష్కార వేదిక.. జన్మభూమి
- మంత్రి పరిటాల సునీత

వేమూరు, జనవరి 4 : మహిళా సాధికారత కోసంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొత్త నిర్ణయాలు తీసుకోనున్నారని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత అన్నారు. గురువారం మండలంలోని జంపనిలో సర్పంచ్ గవిని అరుణారామకృష్ణ ప్రసాద్ అధ్యక్షతన జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి సునీత మాట్లాడుతూ, ప్రజలు, ప్రభుత్వానికి వారధిగా సాధికారమిత్రలను ఏర్పాటుచేసి తద్వారా సంక్షేమ పథకాలు పూర్తిగా అమలు పరిచేందుకు కృషి జరుగుతోందన్నారు. డ్వాక్రా సంఘాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు ముఖ్యమంత్రి మరికొన్ని నిర్ణయాలతో మహిళాభ్యున్నతికి తోడ్పడేందుకు క్యాబినెట్‌లో చర్చిస్తున్నారని తెలిపారు. చంద్రన్న బీమా ఓ వరమని, ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఈ పథకం ద్వారా మన రాష్ట్రంలో ఎంతో మేలు జరుగుతోందన్నారు. అన్న అమృతహస్తం ద్వారా 9మాసాల గర్భిణికి స్వయంగా ఇంటికే భోజనం పంపే ఏర్పాటు చేశామన్నారు. కిశోర వికాస పథకం అమలుపై శ్రద్ధ చూపుతున్నామన్నారు. చంద్రన్న పెండ్లి కానుకను ఉగాది కానుకగా ప్రారంభిస్తారన్నారు. మహిళలు చంద్రన్ననే నమ్ముతారు ఏ స్త్రీకైనా న్యాయం జరగాలంటే చంద్రబాబు వల్లే సాధ్యం కాగలదన్నారు. 90లక్షల మంది మహిళల్లో చైతన్యం వచ్చేందుకు మరికొన్ని పథకాలు అమలు అవుతాయని పేర్కొన్నారు. 5వ విడత జన్మభూమి కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని, ఈ కార్యక్రమం ప్రజాసమస్యల పరిష్కార వేదికగా మారిందన్నారు. ప్రతిపక్ష నేత జగన్ అధికార వ్యామోహంతో అసాధ్యమైన ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు.

ఆనందబాబుకు పరిటాల కితాబు..

సభలో మంత్రి ఆనందబాబుకు మంత్రి పరిటాల సునీత కితాబిచ్చారు. ఎంతో మంచి వ్యక్తిగా తనకిచ్చిన మంత్రి పదవికి వన్నెతెస్తున్నారని ముఖ్యమంత్రి దృష్టిలో కితాబు అందుకున్నారని సభా ముఖంగా పేర్కొన్నారు. ఇలాంటి మంచి వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవడం నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు అండ

రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రికి మద్దతు పలకాలని కోరారు. సీఎం ఆలోచనకు అనుగుణంగా స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధిస్తామన్నారు. వేమూరు నియోజకవర్గం ఓడీఎఫ్‌గా గుర్తింపబడటం తనకు సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించుకోవాలన్నారు. మంత్రి లోకేష్ గ్రామీణాభివృద్ధిపై దృష్టి పెట్టారని, ప్రతి గ్రామం అభివృద్ధిని సాధిస్తుందన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు ద్వారా మరిన్ని సౌకర్యాలు కల్పిస్తానని హామీఇచ్చారు.

రూ.97లక్షల లింకేజీ రుణాల పంపిణీ

ఈ సందర్భంగా డ్వాక్రా సంఘాలకు రూ.97 లక్షల లింకేజీ రుణాలను మంత్రులు పంపిణీ చేశారు. ఉపాధి కూలీలకు పని ముట్లు, రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్లు రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. రంగవల్లుల పోటీల విజేతలకు బహుమతులు అందించారు. అంగన్‌వాడీ స్టాళ్లను, డ్వాక్రా సంఘాల వంటలు, వైద్య శిబిరాలలను మంత్రులు సందర్శించారు. గర్భిణులకు సీమంతాలు చేసి చిన్నారులకు భోగిపళ్లు పోశారు. స్వచ్ఛ భారత్ సాధనలో భాగంగా చెంబు సంస్కృతికి స్వస్తి పలకాలంటూ అందరి చేత నీటి చెంబులను చెరువులో విసిరేయించారు. సభలో ఆర్డీవో జి.నరసింహులు, ఏఎంసీ చైర్మన్ జె.వి జయబాబు, కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మైనేని మురళీకృష్ణ, ఎంపీపీ రాఘవరావు, ఎంపీటీసీలు రామకృష్ణప్రసాద్, మరియమ్మ, వీఎస్‌కే ప్రసాద్, గోగినేని కేశవరావు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు జి.అనూరాధ, డీఆర్‌డీఏ పీడీ బాషా, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రత్నాకర్ జవహర్, పరిశీలకులు మల్లికార్జునరావు, ఇన్‌చార్జి ఎంపీడీవో సత్యకుమార్, ఇన్‌చార్జి తహసీల్దార్ నాగేశ్వరరావు, కార్యదర్శి ప్రసాద్, గాజుల కృష్ణమూర్తి, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా ...

లాలాపేట, జనవరి 4: ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సహరిస్తానని వాణిజ్య పన్నుల శాఖ గుంటూరు-1 జాయింట్ కమిషనర్ పి రాజాబాబు అన్నారు. సీటీఎన్‌జీవో అసోసియేషన్ సంఘం నరసరావుపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఉద్యోగులు సమస్యలు ఎదురైనప్పుడు సమష్టిగా పరిష్కరించుకోవాలన్నారు.

తాగునీటి పైపులైను మరమ్మతులతో తిప్పలు

● హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయని వైనం

గుంటూరు(పాతగుంటూరు), జనవరి 4: తూర్పు నియోజక వర్గంలో పాతగుంటూరు యాదవ హైస్కూల్ మెయిన్ రోడ్డులోని గాంధీ బొమ్మ వద్ద నాలుగు రోజుల నుంచి తాగునీటి పైపుల మరమత్తులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొత్త పైపు లెన్ల ఏర్పాటులో భాగంగా అడుగున ఉన్న పైపు పగిలి నీరంతా రోడ్డుపైకి వచ్చి చేరుతోందనీ, దీంతో రోడ్డంతా బురదగా మారి రాకపోకలు సాగించడానికి అవస్థలు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. పెద్ద గుంతతవ్వి కనీసం హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో రాత్రివేళల్లో వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఈ ప్రాంతంలో పాఠశాలలు ఉండడంతో విద్యార్థులు ఎక్కువగా ఈ మార్గంలోనే వెలుతుంటారు. ఎటువంటి ప్రమాదం జరుగకుండా పనులు త్వరగా పూర్తిచేసి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



గుంత వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయని వైనం



బురదమయంగా మారిన రోడ్డు

రాకపోకలకు ఇబ్బందులు
- షేక్ ఇమ్రాన్, వాహనదారుడు



తాగునీటి పైపులైను మరమ్మతుల కారణంగా నీరు రోడ్డు పైకి వచ్చి చేరుతోంది. దీంతో రోడ్డంతా బురదమయంగా తయారైంది. రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ప్రధాన రహదారి కావడంతో ట్రాఫిక్ నిలిచి వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు త్వరగా పూర్తిచేయాలి.

బయటకు రాలేకపోతున్నాం
- నారాయణ, స్థానికుడు



తాగునీటి పైపులైను పనులలో భాగంగా గుంతలు తవ్వి వదిలేశారు. దీంతో నీరంతా రోడ్డుపైకి వచ్చి చేరడంతో అంతా రొచ్చురొచ్చుగా తయారైంది. ఇంటి నుంచి బయటకు రావడానికి కూడా వీలులేకుండా ఉంది. మెయిన్ రోడ్డులో షాపులు అధికంగా ఉంటంతో దుకాణాలు తెరవలేని పరిస్థితి నెలకొంది. పిల్లలు స్కూలుకు వెళ్ళి రావడానికి నానా అవస్థలు పడుతున్నారు.

వార్తలు

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం



కళాశాల ఆవరణను శుభ్రం చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

గుంటూరు(విద్య): పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరమౌతాయని మహావీర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జయలక్ష్మి అన్నారు. నల్లచెరువులోని కళాశాలలో గురువారం నిర్వహించిన స్వచ్ఛ విద్యాలయ, జన్మభూమి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. అప్పుడే వ్యాధులు దూరమౌతాయని చెప్పారు. సమాజం ఆరోగ్యవంతంగా ఉంటేనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమౌతుందన్నారు. పర్యావరణం, పరిసరాల శుభ్రత, మొక్కల పెంపకం వంటి అంశాలను యువత విస్మరించరాదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఖోఖో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, మాధురి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న వెస్ట్ డీఎస్పీ సరిత

గుంటూరు(సాంస్కృతికం), జనవరి 4: భారత్‌పేట సేవాసదన్ కార్యాలయంలో ఇన్నర్‌వీల్ క్లబ్ సేవాసదన్ ఆధ్వర్యంలో గురువారం వెస్ట్ డీఎస్పీ సరిత పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు మిరియాల ప్రసాదరావు, మిరియాల గోపీకుమార్, అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ కార్యదర్శి జాస్తి వీరాంజనేయులు, క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ సరోజ, కార్యదర్శి జయశ్రీ, లయన్స్ క్లబ్ గుంటూరు మెయిన్ జోన్ చైర్మన్ కొప్పురావూరి రజని, కామర్తి శ్రీని వాసరావు, వీరబ్రహ్మచారి, అశోకాపాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కదంబం



లఘు నాటికలోని ఓ సన్నివేశం

గుంటూరు(సాంస్కృతికం), జనవరి 4: బృందావన్ గార్డెన్స్ ఎన్టీఆర్ స్టేడియంలో ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో జన్మభూమి, సంక్రాంతి సంబరాల సందర్భంగా గురువారం డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వెంకటేశ్వరరావు, నాసరబాబు, సాగర్, శ్రీనివాసరావు, ఏడుకొండలు, ఆనందబాబు, కరిముల్లా, వసంతకుమారి, రత్నకుమారి, సుందరీ స్వచ్ఛభారత్, పరిసరాల శుభ్రత, కనువిప్పు తదితర అం శాలపై లఘునాటికలను ప్రదర్శించారు. శ్రీక్రాంతికర్ ప్రదర్శించిన ఇంద్రజాలం ప్రేక్షకులను ఆకట్టుకున్నది. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ సుధీర్‌కుమార్ పర్యవేక్షించారు.

భట్టరాజు సంఘీయుల క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

గుంటూరు(సాంస్కృతికం), జనవరి 4: భట్టరాజు సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంఘ క్యాలెండర్, డైరీని సంస్థ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాసుల కృష్ణరాజు ఆవిష్కరించారు. కార ్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు గవర్రాజు నాగేశ్వరరాజు, చక్రవరం శ్రీనివాసరాజు, ప్రచార కార్యదర్శి తంగెళ్ల ఏడుకొండల రాజు, కోశాధికారి సరికొండ పరంధామరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి

● టీడీపీ తూర్పు ఇన్‌చార్జి గిరి

గుంటూరు (కార్పొరేషన్), జనవరి 4: ప్రజా సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని తూర్పు నియోజక వర్గ టీడీపీ ఇన్‌చార్జి మద్దాళి గిరిధర్ తెలిపారు. జన్మభూమి 5వ విడత కార్యక్రమంలో భాగంగా తూర్పు నియోజకవర్గ పరిధిలోని 16వ వార్డు ఐపీడీ కాలనీ, మూడో వార్డు రెడ్ల బజారులలో జన్మభూమి - మాఊరు సభలను నిర్వహించారు. ఆయా సభల్లో మద్దాళి గిరి అధ్యక్షోపన్యాసం చేస్తూ జన్మభూమి కమిటీ పెట్టక ముందు సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదనీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదనీ అన్నారు. అధికారులు నేరుగా డివిజన్‌కు తరలి వచ్చి ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. జన్మభూమి కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. గుంటూరు నగరానికి పదివేల గృహాలు మంజూరయ్యాయని, పేద ప్రజలందరికీ సొంత ఇంటి నిర్మాణం చేపడతామనీ తెలిపారు. దేశంలోనే మన రాష్ట్రం స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌గా పేరు పొందుతుందని అన్నారు.

సభలో స్వచ్ఛాంధ్ర మిషన్ వైస్‌ఛైర్మన్ సీఎల్ వెంకట్రావు మాట్లాడుతూ నగరంలో ఆరుబయట మలమూత్ర విసర్జన నిషేధమని తెలిపారు. అనేక మంది రోగాల బారిన పడడానికి ఇవే కారణమని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జియాఉద్దీన్, అదనపు కమిషనర్ రామచంద్రారెడ్డి, డిప్యూటీ కమిషనర్ 2 శ్రీనివాసరావు, ఎండీ హిదాయత్, మాజీ కార్పొరేటర్లు షౌకత్, మూడో డివిజన్ టీడీపీ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్, విజయలక్ష్మి, లక్ష్మి, వార్డు జన్మభూమి కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న దేశం నాయకులు మద్దాళి గిరిధర్, జియాఉద్దీన్ తదితరులు

ట్రాన్స్‌కో ఫోన్ నెంబర్లు

ప్రాంతాలు	- ఏఈ -	కార్యాలయం
పొన్నూరురోడ్డు	9490618805	2119346
లిబర్టీ ఏరియా	9440812284	2221810
బస్టాండ్‌ఏరియా	9440812285	2224414
నెహ్రూనగర్	9440812292	2221760

రక్త నిధి కేంద్రాలు

ప్రభుత్వాస్పత్రి	98854 98345
ఇండియన్ రెడ్‌క్రాస్	0863 2215656
ఎన్టీఆర్ ట్రస్ట్	2338444, 2339444
నీడ్స్ బ్లడ్ బ్యాంక్	92464 48899
లయన్స్ విజన్	98859 09188
సెయింట్ జోసఫ్స్	2322700
పద్మావతి హాస్పిటల్	93941 10333

ఫైర్ స్టేషన్

● తూర్పు:
రామకృష్ణ (ఎస్ఐ) - 9963731857
పశ్చిమ:
వినయ్‌కుమార్(ఎస్ఐ) - 9963731643

రైల్వే సమాచారం

● ఎంక్వైరీ : 139
టోల్‌ఫ్రీ- (లాండ్‌లైన్ నుంచి మాత్రమే) :0863-2268959

క్లిక్.. పోస్ట్ Click.. Post

మీ దృష్టికి వచ్చిన, మీ ప్రాంతంలోని సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్యకు సంబంధించి క్లుప్తంగా వివరాలు, పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. నెంబర్ : 9985411212

మలుపులో వృథా సామగ్రితో ఇబ్బందులు..



ఏటీ అగ్రహారం నాల్గవ లైను నాల్గవ అడ్డరోడ్డు మలుపులో పలు వృథా సామగ్రి అడ్డుగా ఉన్నాయి. మలుపు తిరిగే వాహనచోదకులకు ఇబ్బందిగా ఉంది. మున్సిపల్ సిబ్బంది తొలగించాలి.

- ఓ పాఠకుడు

మడత మంచాల లాడ్జిలో వ్యక్తి మృతి



మృతుడు లక్ష్మారెడ్డి

గుంటూరు, జనవరి 4: స్థానిక కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజాగారి తోటలో గల విజయగౌరి మడత మంచాల లాడ్జిలో లక్ష్మారెడ్డి (45) అనే గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. నెల రోజులుగా లక్ష్మారెడ్డి ఈ లాడ్జిలో ఉంటూ హోటళ్ళలో టిఫిన్ మాస్టర్‌గా పని చేస్తున్నాడు. ప్రతి రోజూ ఉదయం పనికి వెళ్ళి సాయంత్రం లాడ్జికి వస్తుంటాడని లాడ్జి నిర్వాహకుడు రమేష్ తెలిపారు. నిత్యం మద్యం సేవించి వస్తుంటాడన్నారు. ఇదిలా ఉంటే గురువారం ఉదయం 10.30 గంటల సమయంలో తనకు ఆయాసంగా ఉందని చెప్పి మందుబిళ్లలు మింగి మంచంపై పడుకున్నాడన్నారు. కొద్ది సేపటికి ఒళ్ళంతా చెమటలు పట్టి చల్లగా ఉండడంతో తన తాత జక్కల ప్రకాశరావు విషయం తనకు చెప్పడంతో వెళ్ళి పరిశీలించగా మృతి చెందినట్లు గుర్తించారని రమేష్ తెలిపారు. ఆయన ఫిర్యాదు మేరకు కొత్తపేట పోలీసులు కేసు దర్యాప్తు చస్తున్నారు. మృతుడి పూర్తి వివరాలు తెలియరాలేదన్నారు. సమాచారం తెలిసిన వారు కొత్తపేట సీఐ వంశీధర్‌కు 9440796261లో గాని హెడ్ కానిస్టేబుల్ రాంబాబుకు 9553832299లో గాని తెలియజేయాలని పోలీసులు కోరారు.

యువకుడిపై కేసు నమోదు

గుంటూరు, జనవరి 4: బీటెక్ విద్యార్థినిని ప్రేమించమని వెంటపడి వేధిస్తున్న యువకుడిపై పట్టాభిపురం స్టేషన్‌లో కేసు నమోదైంది. స్తంభాలగరువులోని రెడ్డి హాస్టల్లో ఉంటూ బీటెక్ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థినికి స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసు వద్ద కృష్ణా జిల్లా గుడివాడ మండలం ఏకనూరుకు చెందిన వి.నవీన్‌కుమార్ పరిచయం అయ్యాడు. కొంత కాలంగా తనను ప్రేమించమని విద్యార్థినిని వేధిస్తున్నాడు. పట్టాభిపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాజాసుందరబాబుకు డాక్టరేట్

గుంటూరు(విద్య): ఐడియల్ దళిత ఎంప్లాయిస్ అసోసియేషన్(ఐడియా) వ్యవస్థాపకుడు గోళ్ళమూడి రాజాసుందరబాబుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. గురువారం వర్శిటీలో రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్ నుంచి ఆయన డాక్టరేట్ అందుకున్నారు. ఎ స్టడీ ఆన్ ఉమెన్ ఎంపోర్‌మెంట్ ఎమాంగ్ దళిత్స్ అనే అంశంపై ఆయన పరిశోధన చేశారు. ఆచార్యుడు డాక్టర్ వై.అశోక్‌కుమార్ పర్యవేక్షించారు.

ఆహ్లాదం.. మానసిక ప్రశాంతత

● రాష్ట్రంలోనే ఐఎస్‌వో 9001 సర్టిఫికెట్ జాబితాలో.. ● ఆకట్టుకుంటున్న నల్లపాడు పోలీస్‌స్టేషన్



పోలీస్ స్టేషన్‌లో క్రమపద్ధతిలో అమర్చిన రికార్డులు



పచ్చగడ్డి, పూల మొక్కలతో ఏర్పాటు చేసిన లాన్

గుంటూరు, జనవరి 4: చుట్టూ పచ్చని పూల మొక్క లు, గ్రీనరీని తలపించే పచ్చ గడ్డి, ఆకట్టుకునే కొబ్బరి, పండ్ల మొక్కలు, దుమ్ము, ధూళిని అరికడుతూ అందంగా కనిపించే కోనా కార్పస్ చెట్ల మధ్య అత్యాధునిక హంగులతో అతిథి గృహాన్ని తలపించేలా కనిపిస్తున్న ఆ భవనం పోలీస్ స్టేషన్ అంటే నమ్మడానికి తటపటాయించాల్సిందే. నగర శివారు ప్రాంతంలో అడవితక్కెళ్లపాడులో రాజీవ్ గృహకల్ప సముదాయానికి సమీపంలోని మెయిన్ రోడ్డుపై నిర్మించిన నల్లపాడు పోలీస్ స్టేషన్ పచ్చదనం, పరిశుభ్రతతో పాటు ఆహ్లాదకర వాతావరణంలో ఆకట్టుకుంటోంది. పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన, నిర్మిస్తున్న మోడల్ పోలీస్ స్టేషన్లను తలదన్నే రీతిలో ప్రస్తుతం నల్లపాడు స్టేషన్‌ను తీర్చిదిద్దారు. రాష్ట్రంలోనే ఇప్పటి వరకు ఎన్నడూ లేని విధంగా అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ (ఐఎస్‌వో 9001) సర్టిఫికెట్ పొందే జాబితాలో ఈ స్టేషన్ నిలిచిందంటే దీని ప్రత్యేకతలు అర్థం చేసుకోవచ్చు.

సుమారు రెండెకరాల్లో ..

రూ. 2 కోట్లతో

అడవితక్కెళ్లపాడు వద్ద పోలీస్ శాఖకు అర్బన్ ఎస్పీగా గోపినాథ్ జెట్టి పనిచేసిన సమయంలో అప్పటి కలెక్టర్ సుమారు రెండెకరాలు కేటాయించారు. గతంలో తాలూకా పోలీస్ స్టేషన్‌గా పిలిచే ఈ స్టేషన్‌కు కూడా సుమారు రూ. 2 కోట్లు కేటాయించింది. గత అర్బన్ ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఆధ్వర్యంలో పోలీస్ హౌసింగ్ విభాగం రెండంతస్తుల భవనాన్ని నిర్మించింది.

ఆహ్లాదకర వాతావరణంలో..

నల్లపాడు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా కె.శ్రీనివాసరావు విధులు నిర్వహిస్తున్నారు. స్టేషన్‌కు వచ్చే బాధితులు, సిబ్బందికి ఆహ్లాకర వాతావరణం కల్పించాలని తద్వారా వారిలో మానసిక ప్రశాంతత, నిందితులకు మానసిక పరివర్తన కలిగేలా తీర్చి దిద్దాలని నిర్ణయించారు. ప్రహరీ చుట్టూ నీడనిచ్చే చెట్లు, పండ్ల మొక్కలు, రోడ్డు కిరువైపులా కొబ్బరి మొక్కలు, మరోవైపు ఆకు కూరలు, కూరగాయలు మొక్కలు పెంచుతున్నారు. ఇంకుడు గుంత ఏర్పాటు చేశారు. గొడుగును తలపించే గుడిసె నిర్మించారు. వాహనాల పార్కింగ్‌కు షెడ్డు, స్టేషన్ ముందు పార్కింగ్ టైల్స్, తారు రోడ్డు ఏర్పాటు చేశారు. 550 లారీల మట్టిని తోలించి మెరక పోయించారు. స్టేషన్ సిబ్బందితో పాటు రౌడీషీటర్లు శ్రమదానం చేస్తున్నారు. మొక్కల రక్షణ బాధ్యత సిబ్బంది చూడాల్సి ఉంటుంది.

ఆకట్టుకునే ఇండోర్ ..

స్టేషన్ లోపల ఆకట్టుకునే వాతావరణం కల్పించారు. కార్పొరేట్ కార్యాలయాన్ని తలపించేలా ఏర్పాటు చేశారు. ప్రత్యేక రిసెప్షన్ కౌంటర్. సీఐ, ఎస్‌ఐలకు వేర్వేరు గదులు, ఎస్‌ఐలకు ప్రత్యేక వెయిటింగ్ హాలు, సిబ్బందికి విశ్రాంతి గది నిర్మించారు. లాకప్‌లు, టాయ్‌లెట్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో కార్పొరేట్ కార్యాలయంలా ఉంటుంది.

ఇంటిని తలపించే కిచెన్, డైనింగ్

స్టేషన్‌లో కిచెన్, డైనింగ్ ఏర్పాటు చేయడమే ప్రత్యేకత. మొదటి అంతస్తులో కిచెన్ నిర్మించారు. వంట సామగ్రి, సరుకులను అందుబాటులో ఉంచారు. రోజూ స్టేషన్‌లో భోజనం తయారు చేస్తారు. సీఐతో సహా ఇంటికి వెళ్లడానికి కుదరని వారంతా ఇక్కడే డైనింగ్ హాల్లోభోజనం చేస్తారు. కాఫీ, టీలు సిద్ధం చేస్తారు.

విశ్రాంతికి అధునాతన బెడ్లు

మొదటి అంతస్తులో సిబ్బంది విశ్రాంతి తీసుకోవడానికి అనువుగా ఓ హాలు కేటాయించారు. అధునాతన బెడ్లను ఏర్పాటు చేశారు. విలువైన వస్తువులను భద్రపర్చుకోవడానికి ర్యాక్‌లు ఉన్నాయి.

విశాలమైన ఓపెన్ ఎయిర్ హాల్

మొదటి అంతస్తులో కనీసం నాలుగు, ఐదు వందల మంది వరకు సమావేశం కావడానికి అనువుగా ఓపెన్ ఎయిర్ హాలు నిర్మించారు. ఆహ్లాదకర వాతావరణంలో సమావేశాలతో పాటు సిబ్బంది రిటైర్మెంట్ ఫంక్షన్‌లు చేసుకునేందుకు వీలుగా ఉంది.

క్రమపద్ధతిలో రికార్డులు..

రికార్డులన్నింటిని ఓ క్రమ పద్ధతిలో ప్రత్యేక ర్యాకుల మధ్య పేర్చారు. 2000 నుంచి ఇప్పటి వరకు 17 ఏళ్ల రికార్డులన్నింటిని అమర్చారు. సంవత్సరాలు, కేసుల వారీగా వాటిని వర్గీకరించారు.

ఐఎస్‌వో సర్టిఫికెట్ కోసం ..

ఐఎస్‌వో 9001 సర్టిఫికెట్ కోసం తొలిసారిగా ఈ స్టేషన్ నిలిచింది. ఇప్పటికే ఆ సంస్థ ప్రతినిధులు పోలీస్‌స్టేషన్, ఇక్కడి సదుపాయాలను పరిశీలించి వెళ్లారు.

త్వరలో క్రీడా ఏర్పాటు..

సిబ్బందికి శారీరక, మానసిక ఉల్లాసం కోసం త్వరలో షటిల్ కోర్టు, జిమ్ ఏర్పాటు చేయాలని సీఐ కె. శ్రీనివాసరావు భావిస్తున్నారు.

డీఐజీ, అర్బన్ ఎస్పీల ప్రశంస

వ్యక్తిగత ప్రయోజనాలు పక్కన బెట్టి రూ. లక్షలు వెచ్చించి నల్లపాడు పోలీస్ స్టేషన్‌ను ఆకట్టుకునేలా తీర్చిదిద్దిన నల్లపాడు సీఐ శ్రీనివాసరావును డీఐజీ గోపాలరావు, అర్బన్ ఎస్పీ విజయరావు ప్రశంసించారు.

అర్బన్‌లోనే అతి పెద్ద స్టేషన్ ..

అర్బన్ జిల్లాలోని 19 పోలీస్ స్టేషన్లలో ఈ స్టేషన్ పరిధి ఎక్కువ. ఈ స్టేషన్‌లో ఒక సీఐ, నలుగురు ఎస్‌ఐలు, ఇద్దరు ఏఎస్‌ఐలు, 11 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 49 మంది కానిస్టేబుళ్లు ఉన్నారు.

బాధితులకు కనీస సదుపాయాలు..



స్టేషన్‌కు వచ్చే బాధితులు మంచి వాతావరణంలో కూర్చోవడానికి కుర్చీలు, నీడ వంటి కనీస సదుపాయాలు కల్పించాం. సిబ్బందిలో జవాబుదారీ తనం పెంపొందించడమే లక్ష్యం. హైదరాబాద్‌లో అనేక పోలీస్‌స్టేషన్లను పరిశీలించి ఈ స్టేషన్‌లో ఆయా ఏర్పాట్లు చేశాను.

- సీఐ శ్రీనివాసరావు



పోలీస్ స్టేషన్ ఏరియల్ వ్యూ

సిటీ జోన్

కార్పొరేషన్ హెల్ప్ లైన్

అదనపు కమిషనర్(రెవెన్యూ, ఎడ్యుకేషన్)	9849908386	ఎంహెచ్‌వో -2(పశ్చిమ)-	9177001865
డిప్యూటీ కమిషనర్(శానిటేషన్, ఉపాసెల్)	9849908364	బయాలజిస్ట్ -	9849908366
సూపరింటెండెంట్ ఇంజనీర్	9849908400	మేనేజర్ -	9849908374
సిటీ ప్లానర్	9959666914	ఫిర్యాదుల విభాగం -	
ఎంహెచ్‌వో-1(తూర్పు)	9849908398		0863 - 2345103

సంక్షిప్తం

నేటి నుంచి ఆర్వీఆర్‌జేసీలో యూత్‌ఫెస్ట్

గుంటూరు(విద్య), జనవరి 4: యువతలో నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా చౌడవరంలోని ఆర్వీఆర్‌అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నుంచి జాతీయ స్థాయి యూత్‌ఫెస్ట్-2కే 18 నిర్వహిస్తున్నట్లు కళాశాల అధ్యక్షకార్యదర్శులు డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య, రాయపాటి గోపాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సాంకేతిక, సాంస్కృతిక, స్పోర్ట్స్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని, పోటీల్లో గెలుపొందిన వారికి రూ.3 లక్షల వరకు నగదు బహుమతులు ఉంటాయన్నారు. సివిల్ కార్నివాల్, చెస్‌నెట, సిస్కోర్, అరిస్టోజ్, ఎలక్ట్రిక్ ట్రాంగ్, మేనేజ్‌మెంట్, మెక్‌మంత్రా తదితర పోటీలతో, సాంస్కృతిక, క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాల కోసం www.rvrjc.ac.in/youthfest2k18 అనే వెబ్‌సైట్‌లో చూడాలని వారు కోరారు.

గిరిజన విద్యార్థి సేన క్యాలెండర్ ఆవిష్కరణ

గుంటూరు(విద్య), జనవరి 4: గిరిజన విద్యార్థి సేన ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంగారబేరి సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రామావతు కృష్ణానాయక్ శుక్రవారం గుంటూరులో ఆవిష్కరించారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు పాండునాయక్, ప్రధాన కార్యదర్శి వీరానాయక్, చైతన్య నాయక్, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.



వివరాలు ప్రకటిస్తున్న ఎమ్మెల్యే మోదుగుల

18 నుంచి ఎన్టీఆర్ టెన్నిస్ కప్ పోటీలు

గుంటూరు, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్టీఆర్ స్టేడియం టెన్నిస్ కోర్టులో ఈ నెల 18 నుంచి ఎన్టీఆర్ టెన్నిస్ కప్ టోర్నీ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి తెలిపారు. స్టేడియంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో టోర్నీ వివరాలు ప్రకటించారు. నందమూరి తారకరామారావు వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించనున్న ఈ పోటీల్లో సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొనున్నట్లు తెలిపారు. అండర్ 12, 14, 16 బాలబాలికలు, పురుషుల విభాగంలో సింగిల్స్ ఈవెంట్లో అండర్ 35, పురుషుల డబుల్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల నిర్వహణకు కమిటీని ఏర్పాటు చేసినట్లు మోదుగుల తెలిపారు. ఈ సమావేశంలో వజ్జా రామకృష్ణ, కమిటీ అధ్యక్షుడు కమల్, కార్యదర్శి నల్లబోతు శ్రీనివాసరావు, కోశాధికారి సుబ్బారావు, కిరణ్‌కుమార్, ఎస్ అప్పారావు, వైవీ రమణ, ఎం. నరేంద్రకుమార్, వేణు తదితరులు పాల్గొన్నారు.

27లోగా సమస్యలు పరిష్కరించాలి

లేదంటే నిరవధిక సమ్మెలోకే..
విద్యుత్ కాంట్రాక్టు కార్మిక సంఘం డిమాండ్

గుంటూరు, జనవరి 4: అపరిష్కృత సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 27 తరువాత నిరవధిక సమ్మెకు దిగుతామని విద్యుత్ కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు తెలిపారు. పొన్నూరు రోడ్డులోని విద్యుత్ భవన్‌లో విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల సర్కిల్ ఆఫీసు కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు హరి మాట్లాడుతూ సమాన పనికి, సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నేరుగా యాజమాన్యం ద్వారా సిబ్బంది వేతనాలు చెల్లింపు వంటి అపరిష్కృత సమస్యల పరిష్కారానికి జేఏసీ నిర్ణయం మేరకు భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తామన్నారు. 27 తరువాత సమస్యల పరిష్కారం జరగకపోతే ఏపీ కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు సమ్మెకు సిద్ధంగా ఉండాలన్నారు. దశలవారీగా నిరసనలు జరుగుతాయన్నారు.



పోస్టర్లు విడుదల చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగ సంఘం నాయకులు

నూతన కార్యవర్గం

నూతన కార్యవర్గ అధ్యక్షుడుగా హరి, కార్యదర్శిగా రత్నకుమారి ఎన్నికవగా కార్యనిర్వాహక సభ్యులుగా లక్ష్మీకాంతి, రేష్మా, సరస్వతి, శైలేంద్రకుమార్, నరేష్‌లు ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, భాస్కర్, రమేష్, కిషోర్ తదితరులున్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలు ఎడ్ల పందాలు

ప్రత్తిపాడు, జనవరి 4: మన సంస్కృతి సంప్రదాయాలకు ఎడ్ల పందాలు ప్రతిబింబాలని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ప్రత్తిపాడులో మూడు రోజులుగా జరుగుతున్న గింజుపల్లి బాపయ్య మెమోరియల్ ఎడ్ల బండలాగుడు పోటీలను గురువారం మంత్రి సందర్శించి వ్యవసాయ విభాగానికి సంబంధించి బహుమతులు అందజేశారు. అలాగే సబ్ జూనియర్స్ విభాగం పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతోపాటు పశు పోషణపై మక్కువ చూడాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు, మిర్చియార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు, నాగార్జున సాగర్ కుడి కాలువ కమిటీ చైర్మన్ గుంటుపల్లి వీరభుజంగ రాయల్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయపాటి రంగారావు, జీడీసీసీబీ వైస్ ప్రెసిడెంట్ కుర్రి సుబ్బారెడ్డి, ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, జడ్పీటీసీ దక్కుమళ్ల భాగ్యారావు తదితరులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు

కృష్ణాజిల్లా ఎద్దులు ముందంజ

ఎద్దుల బండలాగుడు పోటీల్లో కృష్ణా జిల్లా ఎద్దులు ముందంజలో ఉన్నాయి. గురువారం వ్యవసాయ విభాగంలో పోటీలు ముగిసాయి. ఇందులో కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, కానూరుకు చెందిన దేవభక్తుని సుబ్బారావు ఎద్దులు 4684 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. కృష్ణాజిల్లా ఘంటసాలపాలెంకి చెందిన మేకా కృష్ణమోహన్ ఎద్దులు 4346 అడుగులు లాగి ద్వితీయ స్థానంలో నిలిచాయి. ప్రకాశం జిల్లా మార్టూరుకు చెందిన పోపూరి శ్రీనివాసరావు ఎద్దులు 3526.4 అడుగులు లాగి నాల్గో స్థానంలో, వైఎస్ఆర్ జిల్లా కలసపాడు మం డలం, తెల్లపాడు గ్రామానికి చెందిన వద్దెపోగు జయన్న ఎద్దులు 3565.4 అడుగులు లాగి ఐదో స్థానంలో నిలిచాయి.

పాలేకరత్.. జవహర్



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట బైబిల్ మిషన్ గ్రౌండ్‌లో జరుగుతున్న శిక్షణ తరగతుల్లో సుభాష్‌పాలేకర్‌తో చర్చిస్తున్న వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరీష్ జవహర్‌లాల్.

నగరంలో నేడు

- ఉదయం 9.30 గంటలకు కృష్ణనగర్ మూడో లైనులో ఆధునీకరించిన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ ప్రారంభం.
- ఉదయం 10 గంటలకు రింగ్ రోడ్డులోని బొమ్మిడాల కల్యాణ మండపంలో చేనేత వస్త్ర ప్రదర్శన.
- ఉదయం 10 గంటలకు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అజో విభో కందాళం ఫౌండేషన్ వారి పాటిబండ్ల ఆనందరావు రంగస్థల కృషి సమాలోచన సదస్సు.
- సాయంత్రం 6 గంటలకు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అజో విభో కందాళం ఫౌండేషన్ వారి పోటీ నాటకాల ప్రదర్శన, పాటిబండ్ల ఆనందరావుకు సత్కారం.
- సాయంత్రం 6.30కు బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో తిరుప్పావైపై ఆధ్యాత్మిక ప్రవచనం.

ఒమెగా హాస్పిటల్స్‌లో కణిత తొలగింపు



డాక్టర్ నాగకిషోర్

గుంటూరు(మెడికల్), జనవరి 4: మహిళ ఉదరంలో ఏర్పడిన రెట్రో పెరిటోనియల్ కణితిని ఒమెగా హాస్పిటల్స్ వైద్యులు శస్త్రచికిత్స తో తొలగించినట్లు సర్జికల్ ఆంకాలజిస్ట్, ఒమెగా హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ ఎంజీ నాగకిషోర్ తెలిపారు. హాస్పిటల్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శస్త్రచికిత్స వివరాలను తెలిపారు. ప్రకాశం జిల్లా యద్దనపూడికి చెందిన 51 ఏళ్ల మహిళ కొంత కాలం గా కడుపు ఉబ్బరం, ఆయాసంతో బాధపడుతుంది. స్థానికంగా వైద్య పరీక్షల అనం తరం ఆమె ఉదరంలో కణితి ఉన్నట్లు గుర్తించారు. ఇది పేగులు, గర్భసంచి, మూత్రపిండాలు, మూత్రశయ వ్యవస్థతో అల్లుకుపోయినట్లు గమనించారు. శస్త్రచికిత్సకు గుంటూరులోని ఒమెగా హాస్పిటల్‌కు సిఫార్సు చేశారు. ఈ నెల 2న ఒమెగా సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ నాగకిషోర్, డాక్టర్ నరేష్, డాక్టర్ తేజ విజయవంతంగా శస్త్రచికిత్స చేశారు. సర్జరీలో కిడ్నీ, పెద్ద, చిన్న పేగు, స్ప్లీన్, యూరినరీ బ్లాడర్ వంటివి దెబ్బతినకుండా సంరక్షించారు. తొలగించిన కణితి 25, 25 సెంటీమీటర్లతో 4.50 కిలోల బరువు ఉన్నట్లు డాక్టర్ నాగకిషోర్ తెలిపా రు. ఆధునిక పరికరాల సాయంతో కణితి తొలగించినట్లు తెలిపారు. కణితిని పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపినట్లు డాక్టర్ నాగకిషోర్ వెల్లడించారు.



గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంపికైన స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులతో డీఈవో గంగాభవాని

గణతంత్ర వేడుకలకు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల ఎంపిక

గుంటూరు(విద్య), జనవరి 4: గణతంత్ర వేడుకల్లో పాల్గొనే స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను ఎంపిక చేసినట్లు డీఈవో గంగాభవాని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరగనున్న గణతంత్ర వేడుకల్లో జరిగే మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొనేందుకు గురువారం స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంపిక నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ స్కౌట్ వల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాల్లో పెంపొందడంతో పాటు లౌకికతత్వం అలవడుతుందన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 14న ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. వీరు 26న రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రుల సమక్షంలో గౌరవ వందనం చేస్తారన్నారు. మార్చ్‌ఫాస్ట్‌కు ఎంపికైన విద్యార్థులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో ఏఎస్‌వోసీ శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ శివనాగిరెడ్డి, జిల్లా జాయింట్ సెక్రటరి ఎన్ మల్లేశ్వరి, నరసరావుపేట గైడ్ కెప్టెన్ శాంతకుమారి, ఎంపిక కమిటీ చైర్మన్ ఎం నాగేశ్వరారావు, పేరేచర్ల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసరావు, పెదకాకాని వ్యాయామోపాధ్యాయులు ఎం బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. ఈ సెలక్షన్స్‌కు జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలకు చెందిన 200 మందికి పైగా స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా ...

లాలాపేట, జనవరి 4: ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సహరిస్తానని వాణిజ్య పన్నుల శాఖ గుంటూరు-1 జాయింట్ కమిషనర్ పి రాజాబాబు అన్నారు. సీటీఎన్‌జీవో అసోసియేషన్ సంఘం నరసరావుపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఉద్యోగులు సమస్యలు ఎదురైనప్పుడు సమష్టిగా పరిష్కరించుకోవాలన్నారు.

సంక్షిప్తం

జన్మభూమిలో సాంస్కృతిక కదంబం



గుంటూరు(సాంస్కృతికం), జనవరి 4: గార్డె న్స్ ఎన్టీఆర్ స్టేడియంలో ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో జన్మభూమి, సం క్రాంతి సంబరాల సందర్భంగా గురువారం డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ ప్రభుత్వ సంగీత నృత్యపాఠశాల ఆధ్వర్యంలో సాంస్కృతి క కార్యక్రమాలు నిర్వహించారు. వెంకటేశ్వరరావు, నాసర బాబు, సాగర్, ఎం శ్రీనివాసరావు, ఏడుకొండలు, ఆనందబాబు, కరిముల్లా, వసంతకుమారి, రత్నకుమారి, సుందరీ స్వచ్ఛభార త్, పరిసరాల శుభ్రత, కను విప్పు తదితర అం శాలపై లఘునాటికలను ప్రదర్శించారు. శ్రీక్రాంతికర్ ప్రదర్శించి న ఇంద్రజాలం ప్రేక్షకులను ఆకట్టుకున్నది. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ సుధీర్‌కుమార్ పర్యవేక్షించారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ



గుంటూరు(సాంస్కృతికం), జనవరి 4: భారత్‌పేట సేవాసదన్ కార్యాలయంలో ఇన్నర్‌వీల్ క్లబ్ సేవాసదన్ ఆధ్వర్యంలో గురువారం వెస్ట్ డీఎస్పీ సరిత పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు మిరియాల ప్రసాదరావు, మిరియాల గోపీకుమార్, అఖిలభారత పంచాయతీ పరిషత్ జాతీయ కార్యదర్శి జాస్తి వీరాంజనేయులు, క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ సరోజ, కార్యదర్శి జయశ్రీ, లయన్స్ క్లబ్ గుంటూరు మెయిన్ జోన్ చైర్మన్ కొప్పురావూరి రజని, కామర్తి శ్రీని వాసరావు, వీరబ్రహ్మాచారి, అశోకాపాల్గొన్నారు.

భట్టరాజు సంఘీయుల క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

గుంటూరు(సాంస్కృతికం), జనవరి 4: బ్రాడీపేటలోని ఓ హోటల్లో గురువారం భట్టరాజు సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంఘ క్యాలెండర్, డైరీని సంస్థ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాసుల కృష్ణరాజు ఆవిష్కరించారు. కార్ యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు గవర్రాజు నాగేశ్వరరాజు, చక్రవరం శ్రీనివాసరాజు, ప్రచార కార్యదర్శి తంగెళ్ల ఏడుకొండలరాజు, కోశాధికారి సరికొండ పరంధామరాజు, సాంబశివరాజు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే.. ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి



గుంటూరు(కార్పొరేషన్), జనవరి 4: ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పశ్చి మ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి తెలిపారు. జన్మభూమి-మా ఊరు గ్రామసభలు గురువారం 22, 24, 34 డివిజన్లలో, అంకిరెడ్డిపాలెంలో జరిగాయి. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జన్మభూమి ప్రజల కోసం పెట్టిందని, దీనిని సద్వినియో గం చేసుకోవాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేరేలా యంత్రాంగం పని చేస్తుందన్నారు. జన్మభూమిలో అందరి అర్జీలు పరిష్కరించబడతాయని తెలిపారు. రేషన్ కార్డులు, పెన్షన్ స్కీమ్‌లను నిర్విరామంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. చంద్రన్న కానుకను ప్రతి ఒక్కరికి అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమానికి ఎక్కడా లోటు లేకుండా చం ద్రబాబు ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కార్మికులందరికీ చంద్రన్న బీమా బండ్లను మంజూరు చేశారని తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ అనురాధ మాట్లాడుతూ ప్రజా సమస్యల ను పరిష్కరించేందుకు చక్కని వేదిక జన్మభూమి అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ కృష్ణ చైతన్య, పార్టీ నాయకులు చందూ సాంబశివరావు, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, ముత్తినేని రాజేష్, యార్డు డైరెక్టర్ వెంకటేశ్వరరావు, మానుకొండ శివప్రసాద్, కొర్రపాటి నాగేశ్వరరావు, పానకాల వెంకట మహాలక్ష్మి, పోతురాజు ఉమాదేవి, సత్యవాణి, గోరంట్ల శ్రీనివాస్, షేక్ జవహర్ నజీర్, ఆనంద్‌కుమార్, ఎస్ఈ మరియన్న పాల్గొన్నారు.

లూయిస్ బ్రెయిలీ స్ఫూర్తి ఆదర్శనీయం



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శివప్రసాద్ తదితరులు

గుంటూరు(విద్య), జనవరి 4: ఆంధుల కోసం ప్రత్యేకంగా లిపిని రూపొందించి కోట్లాది మందికి మనోనేత్రాలను అందించిన ఘనత లూయిబ్రెయిలీదేనిని టీజేపీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీ శివప్రసాద్ తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన లూయిబ్రెయిలీ 207వ జయంతి సభలో ఆయన మాట్లాడారు. బ్రెయిలీ సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళలర్పించారు. కళాశాలలో చదువుతున్న దివ్యాంగులు అంజిరెడ్డి తదితరులను అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ జేవీ సుధీర్, అధ్యాపకులు వీవీ రవీంద్ర, భానుమురళీ, కుమార్ రాజా, వై రంగనాయకి పాల్గొన్నారు.

అగ్రకులాలను బీసీల్లో చేర్చడం తగదు : కేసన

తెనాలి అర్బన్, జనవరి 4 : మండల్ కమిషన్ కృషితో 1993 నుంచి ఓబీసీ రిజర్వేషన్లు అమల్లోకి వచ్చాయని, అయితే విద్యా, ఉద్యోగాల్లో బీసీలు కనీసం 27 శాతం కూడా లేకపోవడం కలవరపెడుతోందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తెనాలిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండల్ కమిషన్ రిపోర్టు ఇచ్చిన 24 ఏళ్లకు కూడా 57 మంత్రిత్వ శాఖలలో గ్రూపు-ఎలో 14 శాతం, గ్రూపు-బిలో 15 శాతం మాత్రమే బీసీలు పని చేస్తున్నారనేది స.హ.చట్టం ద్వారా స్పష్టమైందన్నారు. ఎన్నో పోరా టాల ఫలితంగా సాధించిన రిజర్వేష న్లతో మండల్ మహాశయుని ఆశయం నెరవేరలేదన్నారు. 50 శాతం బీసీలు దయనీ య స్థితిలో ఉంటే అగ్రకులాలను బీసీల్లో చేర్చి బలి చేయడం సమంజసం కాదన్నారు.

పచ్చదనానికి ముప్పు రాకూడదు

- కోటప్పకొండలో అభివృద్ధి పనులు పరిశీలించిన స్పీకర్ డాక్టర్ కోడెల
- సీఎం పర్యటన నేపథ్యంలో పనులు వేగవంతం చేయాలని ఆదేశం



కోటప్పకొండ పర్యాటక కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల

నరసరావుపేట, జనవరి 4 : కోటప్పకొండ పర్యాటక కేంద్రంలో చేపట్టిన ప్రగతి పనుల నేపథ్యంలో పచ్చదనం, అటవీ సహజ లక్షణాలు కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. పర్యాటక కేంద్రంలో జరుగుతున్న ప్రగతి పనులను గురువారం ఆయన పరిశీలించారు. కోటప్పకొండలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ఈ నెలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వచ్చే అవకాశం ఉందని, ఇప్పటికే చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో మోహన్, ఈవో బైరాగి చౌదరి పాల్గొన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో దూసుకుపోతోందని స్పీకర్ కోడెల అన్నారు. పట్టణంలోని 9వ వార్డులో గురువారం జరిగిన జన్మభూమి సభలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనా దక్షతతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గుంటూరు, జనవరి 4: విద్యుత్‌లైన్‌ల మరమ్మతుల కారణంగా శుక్రవారం నల్లపాడు, చల్లావారిపాలెం ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ బలరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరారు.

రేపటి నుంచి త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

గుంటూరు(సాంస్కృతికం), జనవరి 4: స్థానిక లక్ష్మీపురం శ్రీత్యాగరాజస్వామి కళావేదికపై శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 6 నుంచి 12 వరకు శ్రీత్యాగరాజ స్వామి 171వ ఆరాధనోత్సవాలు జరుగుతాయని సంస్థ కార్యదర్శి ఎన్ విశ్వేశ్వరరావు తెలిపారు.

బీమాతో కుటుంబాలకు దీమా

గుంటూరు(పాతగుంటూరు), జనవరి 4: సమాజంలో బీమాతో కుటుంబాలు ధీమాగా ఉండగలుగుతాయని, అది ప్రజలకు ఎంతో ఉపయోగకరమని మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు. పట్టాభిపురం వద్ద శ్వేతా ఇన్సూరెన్స్, మార్కెటింగ్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థను గురువారం పశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు మల్లికార్జునరావు, నాయకులు వెన్నా సాంబశివారెడ్డి, పొదిరి వాసు, బెజవాడ రామకృష్ణారెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో ఫోన్ నెంబర్లు

ప్రాంతాలు	- ఏఈ -	కార్యాలయం
బ్రాడీపేట	9440812287	- 2221760
గుజ్జనగుండ్ల	9440812288	- 2231151
కృష్ణనగర్	9440812291	- 2256506
గోరంట్ల	9440812290	- 2331200
వికాస్‌నగర్	8330938792	- 2221151
నగరంపాలెం	9440812289	- 2235447
చుట్టుగుంట	7382623147	- 2254065
నల్లచెరువు	9440812283	- 2324708

రక్త నిధి కేంద్రాలు

ప్రభుత్వాస్పత్రి	: 98854 98345
ఇండియన్ రెడ్‌క్రాస్	: 0863 2215656
ఎన్టీఆర్ ట్రస్ట్	: 2338444, 2339444
నీడ్స్ బ్లడ్ బ్యాంక్	: 92464 48899
లయన్స్ విజన్	: 98859 09188
సెయింట్ జోసఫ్స్	: 2322700
పద్మావతి హాస్పిటల్	: 93941 10333

రైల్వే సమాచారం

- ఎంక్వైరీ : 139
  టోల్‌ఫ్రీ- (లాండ్‌లైన్ నుంచి మాత్రమే) :0863-2268959

ఫైర్ స్టేషన్

- పశ్చిమ:
  వినయ్‌కుమార్(ఎస్ఐ) - 9963731643
  తూర్పు:
  రామకృష్ణ (ఎస్ఐ) - 9963731857

ఆహ్లాదం.. మానసిక ప్రశాంతత

● రాష్ట్రంలోనే ఐఎస్‌వో 9001 సర్టిఫికెట్ జాబితాలో.. ● ఆకట్టుకుంటున్న నల్లపాడు పోలీస్‌స్టేషన్



పోలీస్ స్టేషన్‌లో క్రమపద్ధతిలో అమర్చిన రికార్డులు



పచ్చగడ్డి, పూల మొక్కలతో ఏర్పాటు చేసిన లాన్

గుంటూరు, జనవరి 4: చుట్టూ పచ్చని పూల మొక్క లు, గ్రీనరీని తలపించే పచ్చ గడ్డి, ఆకట్టుకునే కొబ్బరి, పండ్ల మొక్కలు, దుమ్ము, ధూళిని అరికడుతూ అందంగా కనిపించే కోనా కార్పస్ చెట్ల మధ్య అత్యాధునిక హంగులతో అతిథి గృహాన్ని తలపించేలా కనిపిస్తున్న ఆ భవనం పోలీస్ స్టేషన్ అంటే నమ్మడానికి తటపటాయించాల్సిందే. నగర శివారు ప్రాంతంలో అడవితక్కెళ్లపాడులో రాజీవ్ గృహకల్ప సముదాయానికి సమీపంలోని మెయిన్ రోడ్డుపై నిర్మించిన నల్లపాడు పోలీస్ స్టేషన్ పచ్చదనం, పరిశుభ్రతతో పాటు ఆహ్లాదకర వాతావరణంలో ఆకట్టుకుంటోంది. పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన, నిర్మిస్తున్న మోడల్ పోలీస్ స్టేషన్లను తలదన్నే రీతిలో ప్రస్తుతం నల్లపాడు స్టేషన్‌ను తీర్చిదిద్దారు. రాష్ట్రంలోనే ఇప్పటి వరకు ఎన్నడూ లేని విధంగా అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ (ఐఎస్‌వో 9001) సర్టిఫికెట్ పొందే జాబితాలో ఈ స్టేషన్ నిలిచిందంటే దీని ప్రత్యేకతలు అర్థం చేసుకోవచ్చు.

సుమారు రెండెకరాల్లో ..

రూ. 2 కోట్లతో

అడవితక్కెళ్లపాడు వద్ద పోలీస్ శాఖకు అర్బన్ ఎస్పీగా గోపినాథ్ జెట్టి పనిచేసిన సమయంలో అప్పటి కలెక్టర్ సుమారు రెండెకరాలు కేటాయించారు. గతంలో తాలూకా పోలీస్ స్టేషన్‌గా పిలిచే ఈ స్టేషన్‌కు కూడా సుమారు రూ. 2 కోట్లు కేటాయించింది. గత అర్బన్ ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి ఆధ్వర్యంలో పోలీస్ హౌసింగ్ విభాగం రెండంతస్తుల భవనాన్ని నిర్మించింది.

ఆహ్లాదకర వాతావరణంలో..

నల్లపాడు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా కె.శ్రీనివాసరావు విధులు నిర్వహిస్తున్నారు. స్టేషన్‌కు వచ్చే బాధితులు, సిబ్బందికి ఆహ్లాకర వాతావరణం కల్పించాలని తద్వారా వారిలో మానసిక ప్రశాంతత, నిందితులకు మానసిక పరివర్తన కలిగేలా తీర్చి దిద్దాలని నిర్ణయించారు. ప్రహరీ చుట్టూ నీడనిచ్చే చెట్లు, పండ్ల మొక్కలు, రోడ్డు కిరువైపులా కొబ్బరి మొక్కలు, మరోవైపు ఆకు కూరలు, కూరగాయలు మొక్కలు పెంచుతున్నారు. ఇంకుడు గుంత ఏర్పాటు చేశారు. గొడుగును తలపించే గుడిసె నిర్మించారు. వాహనాల పార్కింగ్‌కు షెడ్డు, స్టేషన్ ముందు పార్కింగ్ టైల్స్, తారు రోడ్డు ఏర్పాటు చేశారు. 550 లారీల మట్టిని తోలించి మెరక పోయించారు. స్టేషన్ సిబ్బందితో పాటు రౌడీషీటర్లు శ్రమదానం చేస్తున్నారు. మొక్కల రక్షణ బాధ్యత సిబ్బంది చూడాల్సి ఉంటుంది.

ఆకట్టుకునే ఇండోర్ ..

స్టేషన్ లోపల ఆకట్టుకునే వాతావరణం కల్పించారు. కార్పొరేట్ కార్యాలయాన్ని తలపించేలా ఏర్పాటు చేశారు. ప్రత్యేక రిసెప్షన్ కౌంటర్. సీఐ, ఎస్‌ఐలకు వేర్వేరు గదులు, ఎస్‌ఐలకు ప్రత్యేక వెయిటింగ్ హాలు, సిబ్బందికి విశ్రాంతి గది నిర్మించారు. లాకప్‌లు, టాయ్‌లెట్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో కార్పొరేట్ కార్యాలయంలా ఉంటుంది.

ఇంటిని తలపించే కిచెన్, డైనింగ్

స్టేషన్‌లో కిచెన్, డైనింగ్ ఏర్పాటు చేయడమే ప్రత్యేకత. మొదటి అంతస్తులో కిచెన్ నిర్మించారు. వంట సామగ్రి, సరుకులను అందుబాటులో ఉంచారు. రోజూ స్టేషన్‌లో భోజనం తయారు చేస్తారు. సీఐతో సహా ఇంటికి వెళ్లడానికి కుదరని వారంతా ఇక్కడే డైనింగ్ హాల్లోభోజనం చేస్తారు. కాఫీ, టీలు సిద్ధం చేస్తారు.

విశ్రాంతికి అధునాతన బెడ్లు

మొదటి అంతస్తులో సిబ్బంది విశ్రాంతి తీసుకోవడానికి అనువుగా ఓ హాలు కేటాయించారు. అధునాతన బెడ్లను ఏర్పాటు చేశారు. విలువైన వస్తువులను భద్రపర్చుకోవడానికి ర్యాక్‌లు ఉన్నాయి.

విశాలమైన ఓపెన్ ఎయిర్ హాల్

మొదటి అంతస్తులో కనీసం నాలుగు, ఐదు వందల మంది వరకు సమావేశం కావడానికి అనువుగా ఓపెన్ ఎయిర్ హాలు నిర్మించారు. ఆహ్లాదకర వాతావరణంలో సమావేశాలతో పాటు సిబ్బంది రిటైర్మెంట్ ఫంక్షన్‌లు చేసుకునేందుకు వీలుగా ఉంది.

క్రమపద్ధతిలో రికార్డులు..

రికార్డులన్నింటిని ఓ క్రమ పద్ధతిలో ప్రత్యేక ర్యాకుల మధ్య పేర్చారు. 2000 నుంచి ఇప్పటి వరకు 17 ఏళ్ల రికార్డులన్నింటిని అమర్చారు. సంవత్సరాలు, కేసుల వారీగా వాటిని వర్గీకరించారు.

ఐఎస్‌వో సర్టిఫికెట్ కోసం ..

ఐఎస్‌వో 9001 సర్టిఫికెట్ కోసం తొలిసారిగా ఈ స్టేషన్ నిలిచింది. ఇప్పటికే ఆ సంస్థ ప్రతినిధులు పోలీస్‌స్టేషన్, ఇక్కడి సదుపాయాలను పరిశీలించి వెళ్లారు.

త్వరలో క్రీడా ఏర్పాటు..

సిబ్బందికి శారీరక, మానసిక ఉల్లాసం కోసం త్వరలో షటిల్ కోర్టు, జిమ్ ఏర్పాటు చేయాలని సీఐ కె. శ్రీనివాసరావు భావిస్తున్నారు.

డీఐజీ, అర్బన్ ఎస్పీల ప్రశంస

వ్యక్తిగత ప్రయోజనాలు పక్కన బెట్టి రూ. లక్షలు వెచ్చించి నల్లపాడు పోలీస్ స్టేషన్‌ను ఆకట్టుకునేలా తీర్చిదిద్దిన నల్లపాడు సీఐ శ్రీనివాసరావును డీఐజీ గోపాలరావు, అర్బన్ ఎస్పీ విజయరావు ప్రశంసించారు.

అర్బన్‌లోనే అతి పెద్ద స్టేషన్ ..

అర్బన్ జిల్లాలోని 19 పోలీస్ స్టేషన్లలో ఈ స్టేషన్ పరిధి ఎక్కువ. ఈ స్టేషన్‌లో ఒక సీఐ, నలుగురు ఎస్‌ఐలు, ఇద్దరు ఏఎస్‌ఐలు, 11 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 49 మంది కానిస్టేబుళ్లు ఉన్నారు.

బాధితులకు కనీస సదుపాయాలు..



స్టేషన్‌కు వచ్చే బాధితులు మంచి వాతావరణంలో కూర్చోవడానికి కుర్చీలు, నీడ వంటి కనీస సదుపాయాలు కల్పించాం. సిబ్బందిలో జవాబుదారీ తనం పెంపొందించడమే లక్ష్యం. హైదరాబాద్‌లో అనేక పోలీస్‌స్టేషన్లను పరిశీలించి ఈ స్టేషన్‌లో ఆయా ఏర్పాట్లు చేశాను.

\- సీఐ శ్రీనివాసరావు



పోలీస్ స్టేషన్ ఏరియల్ వ్యూ

క్లిక్.. పోస్ట్ Click.. Post

మీ దృష్టికి వచ్చిన, మీ ప్రాంతంలోని సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్యకు సంబంధించి క్లుప్తంగా వివరాలు, పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. నెంబర్ : 9985411212

మలుపులో వృథా సామగ్రితో ఇబ్బందులు..



ఏటీ అగ్రహారం నాల్గవ లైను నాల్గవ అడ్డరోడ్డు మలుపులో పలు వృథా సామగ్రి అడ్డుగా ఉన్నాయి. మలుపు తిరిగే వాహనచోదకులకు ఇబ్బందిగా ఉంది. మున్సిపల్ సిబ్బంది తొలగించాలి.

\- ఓ పాఠకుడు

మడత మంచాల లాడ్జిలో వ్యక్తి మృతి



మృతుడు లక్ష్మారెడ్డి

గుంటూరు, జనవరి 4: స్థానిక కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజాగారి తోటలో గల విజయగౌరి మడత మంచాల లాడ్జిలో లక్ష్మారెడ్డి (45) అనే గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. నెల రోజులుగా లక్ష్మారెడ్డి ఈ లాడ్జిలో ఉంటూ హోటళ్ళలో టిఫిన్ మాస్టర్‌గా పని చేస్తున్నాడు. ప్రతి రోజూ ఉదయం పనికి వెళ్ళి సాయంత్రం లాడ్జికి వస్తుంటాడని లాడ్జి నిర్వాహకుడు రమేష్ తెలిపారు. నిత్యం మద్యం సేవించి వస్తుంటాడన్నారు. ఇదిలా ఉంటే గురువారం ఉదయం 10.30 గంటల సమయంలో తనకు ఆయాసంగా ఉందని చెప్పి మందుబిళ్లలు మింగి మంచంపై పడుకున్నాడన్నారు. కొద్ది సేపటికి ఒళ్ళంతా చెమటలు పట్టి చల్లగా ఉండడంతో తన తాత జక్కల ప్రకాశరావు విషయం తనకు చెప్పడంతో వెళ్ళి పరిశీలించగా మృతి చెందినట్లు గుర్తించారని రమేష్ తెలిపారు. ఆయన ఫిర్యాదు మేరకు కొత్తపేట పోలీసులు కేసు దర్యాప్తు చస్తున్నారు. మృతుడి పూర్తి వివరాలు తెలియరాలేదన్నారు. సమాచారం తెలిసిన వారు కొత్తపేట సీఐ వంశీధర్‌కు 9440796261లో గాని హెడ్ కానిస్టేబుల్ రాంబాబుకు 9553832299లో గాని తెలియజేయాలని పోలీసులు కోరారు.

యువకుడిపై కేసు నమోదు

గుంటూరు, జనవరి 4: బీటెక్ విద్యార్థినిని ప్రేమించమని వెంటపడి వేధిస్తున్న యువకుడిపై పట్టాభిపురం స్టేషన్‌లో కేసు నమోదైంది. స్తంభాల గరువులోని రెడ్డి హాస్టల్లో ఉంటూ బీటెక్ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థినికి స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసు వద్ద కృష్ణా జిల్లా గుడివాడ మండలం ఏకనూరుకు చెందిన వి.నవీన్‌కుమార్ పరిచయం అయ్యాడు. కొంత కాలంగా తనను ప్రేమించమని విద్యార్థినిని వేధిస్తున్నాడు. పట్టాభిపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాజాసుందరబాబుకు డాక్టరేట్

గుంటూరు(విద్య): ఐడియల్ దళిత ఎంప్లాయిస్ అసోసియేషన్(ఐడియా) వ్యవస్థాపకుడు గోళ్ళమూడి రాజాసుందరబాబుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. గురువారం వర్శిటీలో రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్ నుంచి ఆయన డాక్టరేట్ అందుకున్నారు. ఎ స్టడీ ఆన్ ఉమెన్ ఎంపౌర్‌మెంట్ ఎమాంగ్ దళిత్స్ అనే అంశంపై ఆయన పరిశోధన చేశారు. ఆచార్యుడు డాక్టర్ వై.అశోక్‌కుమార్ పర్యవేక్షించారు.